ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 127, పేజీలు : 12 వెల : 6.50

సచిన్ పైలట్ కొత్తపార్టీకి సిద్ధం? 9లో

ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ స్థావరాలపై ఎన్ఐఎ దాడులు


సురినామ్ అధ్యక్షుడు చంద్రికా పెర్సాద్ నుంచి అవార్డు అందుకుంటున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## రాష్ట్రపతి ముర్ముకు సురినామ్ పురస్కారం

### అత్యున్నత 'గ్రాండ్ ఆర్డర్ ఆఫ్ ది చైన్ ఆఫ్‌ది ఎల్లోస్టార్'ను ప్రదానం చేసిన ఆ దేశ అధ్యక్షుడు చంద్రికా పెర్సాద్

**పరామరిబో,జూన్ 6:** మూడురోజులపర్యటనకుగాను సూరినేమ్ దేశంలో ఉన్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆదేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించారు. ఆదేశ అత్యుతన్న పురస్కారం 'గ్రాండ్ ఆర్డర్ ఆఫ్‌ది చెయిన్ ఆఫ్‌ది ఎల్లో స్టార్' పురస్కారం ప్రకటించారు. రాష్ట్రపతి ముర్ము ఈ అవార్డు తనకు లభించడం తనకు లభించిన గొప్ప గౌరవమని, సురినామ్ ప్రజలకు తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం కేవలం నాకు మాత్రమే కాదని భారత్‌లోని 140 కోట్ల ప్రజలకు లభించిన గౌరవమని ఆమె అన్నారు. భారతీయ సునినామీలకు ఈ అవార్డును అంకితంచేస్తున్నట్లు తెలిపారు. రెండుదేశాలమధ్య ఉన్నతస్థాయి సంబంధాలు నెలకొల్పేందుకు ఈ వర్గం పౌరులు విశేష కృషి ≫2

# డిసెంబర్‌లోగా 'డయాఫ్రం వాల్'

### పోలవరం సత్వరపూర్తికి చర్యలు
### ప్రాజెక్టు తొలిదశ నిధుల విడుదలకు కేంద్రం అంగీకారం
### 48 గేట్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు
### నిర్వాసితుల తరలింపునకు చర్యలు
### ప్రాజెక్టును సందర్శించిన సిఎం జగన్


మంగళవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సిఎం జగన్. చిత్రంలో మంత్రులు అంబటి,వేణుగోపాలకృష్ణ తదితరులు

**పోలవరం, జూన్ 6 ప్రభాతవార్త:** దెబ్బతిన్న డయాఫ్రం వాల్ త్వరతగతిన పూర్తిచేయడం వలన మెయిన్ డ్యాం పనులు చురుగ్గా కొనసాగించడానికి అవకాశం ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పోలవరం భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి ఉదయం 10.30గంటలకు హెలికాప్టర్‌లో చేరుకున్నారు. అక్కడ నుండి స్పిల్ వే, స్పిల్ ఛానల్,ఎగువ, దిగువ కాపర్ డ్యాం, ధయాఫ్రమ్ వాల్‌కు చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు కార్యలయంలో ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి తిలకించారు. అనంతరం ప్రాజెక్టు కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రం నుంచి రావాల్సిన నిధుల్ని పూర్తిస్థాయిలో రాబట్టుకోవడంతో పాటు వేగంగా పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను కోరారు. ఈ సీజన్లో డయాఫ్రమ్ వాల్ పనులు డిసెంబర్ నాటికి పూర్తి చెయ్యడానికి కార్యాచరణతో ముందుకు వెళ్లామని ముఖ్యమంత్రికి చెప్పారు. పోలవరం తొలిదశను పూర్తిచేయడానికి అవసరమైన నిధులను ఇచ్చేందుకు కేంద్రం అంగీకారం తెలిపిందని అధికారులు అయనకు తెలిపారు. 12,911.15 కోట్లు ఇచ్చేందుకు ఆమోదం తెలుపుతూ కేంద్ర ఆర్థిక శాఖమెమోరాండం కేంద్రజలవనురులశాఖ వెల్లడించిందని చెప్పారు. ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరాయంగా సంప్రదింపులు చర్చలు జరపడంవలన ఇది సాధ్యమైందన్నారు. గైడ్‌వాల్‌లో చిన్న సమస్యను విపత్తుమాదిరిగా చూపిస్తున్నారని, ప్రాజెక్టులో ఇలాంటివి సహజంగా వస్తాయన్నారు. వాటిని గమనించుకుంటూ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకుంటూ ముందుకు సాగుతాం అన్నారు. ప్రాజెక్టులో ఇలాంటి ఒక చిన్న సమస్యను విపత్తుగా చూపించే దౌర్భాగ్యమైన మీడియా మన రాష్ట్రంలో ఉందన్నారు. ఎర్త్‌కమ్ రాక్ ఫిల్ డ్యామ్ నిర్మాణానికి కీలకమైన దయాఫ్రంవాల్ దారుణంగా దెబ్బతింది. దీని వల్ల ప్రాజెక్టు ఆలస్యంకావడమే కాదా, దీని వల్ల 2000 వేల కోట్లు ఖర్చు అవ్వడంలేదా ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టులో స్పిల్‌వే కాంక్రీట్ పూర్తి, 48 గేట్లు పూర్తి స్థాయిలో పెట్టారు. రివర్ సూయిజ్ గేట్లు ఎగువ, దిగువ కాపర్ డ్యాం, పవర్ హౌస్‌లో సొరంగాలు తవ్వకం, అప్రోచ్ ఛానల్ దాదాపు పూర్తి, ఈసీ ఆర్ఎఫ్ డ్యాంలో దెబ్బతిన్న గ్యాప్ 1 ప్రాంతంలో ఇసుక నింపు కార్యక్రమం పూర్తి, ఆప్రాంతంలో వైబ్రో కాంపాక్షన్, ఈసీ ఆర్ ఎఫ్ గ్యాప్ 2 ప్రాంతంలో ఇసుక రవణా పూర్తిగా జరిగాయని తెలిపారు. నిర్వాసిత కుటుంబాల్లో 1258 కుటుంబాలను ఇప్పటికే తరలించామని అధికారులు సీఎంకు తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ నిర్వాసిత కుటుంబాలకు ఏర్పాటు చేసిన పునరావాస కాలనీల్లో సామాజిక సౌకర్యాల ≫2

# సంక్షేమం అందరి సొంతం

### ఆయా పథకాల అమలుపై కలెక్టర్లు, ఆర్డీఓల పర్యవేక్షణ ఉండాలి: సిఎం జగన్

**విజయవాడ,జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్, గ్రామ సచివాలయ సిబ్బంది కచ్చితంగా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పథకాలు లబ్దిదారులకు అందుతున్నది, లేదనే అంశంపై ఎప్పటికప్పుడు తనకు నివేదికలు ఉండాలంటున్నారు. పథకాలు ప్రయోజనం ఎంత వరకు లబ్దిదారులకు లభిస్తోందనే దానిపై సమాచారం అందివ్వాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా లభించిన వివరాలను అనుసరించి సంక్షేమ పథకాల అమలు విషయంలో అధికారులతో సీఎం జగన్మోహనరెడ్డి సమీక్షలు నిర్వహిస్తున్నారు. అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు. కేంద్రం నుంచి వచ్చిన డబ్బుకన్నా రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచి అధికంగా ఖర్చు చేసామన్నారు. నిధులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపైన కుడా దృష్టి పెడుతున్నామన్నారు. కలెక్టర్లు ఈ పనులపై దృష్టి పెట్టాలన్నారు. రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు. సూచనలు ఇస్తునే ఆర్డీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు. విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలుచేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు. నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు. గ్రామ సచివాలయాలు రైతుభరోసా కేంద్రాలు, విలేజీ క్లి నిక్కులు, బీఎంసీయూలు, డిజిటల్ లైబ్రరీలు పనులు చురుగ్గా సాగాలన్నారు. ఈ నిరా ్మణ పనులు ఉపాధి హామీ పరిధిలో జరగాలన్నారు. గత ప్రభుత్వం ఉపాధి పథకం పరిధిలో బిల్లులు బకాయిలు పెట్టిందన్నారు. వాటిని మన ప్రభుత్వం ఇవాల్సివస్తోందన్నారు. అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత ్తనంగాని, ఎరువుగాని, పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి, గ్యారంటీ ఇచ్చిన ఈ. క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి, వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర ్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు, రాష్ట్రంలో అన్ని బోధనాస్పత్రు(టీచింగ్ హాస్పిటల్స్)లో పిల్లల వైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. పిల్ల లకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జాతీయ ప్రమాణాలను అనుసరించి పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక, సామాజిక, ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్న చోట పిల్లలకు చికిత్సను అందించాలన్నారు. థర్డ్‌వేవ్ వచ్చినా రాకున్నా వస్తుందనుకునే మందులను ముందే తెచ్చుకోవాలన్నారు. అప్పటికప్పుడు మందులు కావాలంటే దొరకవన్నారు. ముందుగానే కావాల్సిన నాణ్యమైన మందులను తెచ్చుకోవాలన్నారు. డాక్టర్లును గుర్తించాలన్నారు, అవసరమైతే వారిని రిక్రూట్ చేయించాలన్నారు. జిల్లా కలెక్ టర్లు, సంబంధిత జాయింట్ కలెక్ టర్లు పూర్తి స్థాయిలో పర్యవేక్షణను కలిగివుండాలన్నారు. ఇవన్ని సక్రమంగా చేసుకుని ముందుకు వెళే ్త, మనం ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కో గలమన్నారు. అందుకు సన్నద్ధంగా ఉంటామనే దీమా, ఆత్మవిశ్వాసంతో ఉండాలనా ్నరు. పిల్ల లకు వైద్యం అందించాల్సిన ఆస్పత్రులను ముందుగానే ఎంపానల్ కోసం గుర్తించాల న్నారు. ప్రైవేటు టీచింగ్ ఆస్పత్రులకు కుడా థర్డ్‌వేవ్‌పై సమాచారం ఇచ్చి సన ్నద్ధం చేయా లన్నారు. ఆస్పత్రుల వారిగా ఏర్పాటు చేయ దలిచిన ఆక్సీజన జనరేషన్ ప్లాంట్లుపై కుడా దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. వీటికి సంబంధించి జరుగుతున్న పనులపై తనకు ఎప్పటికప్పుడు నివేదించాలన్నారు. ప్రతి నెల చివరి శుక్ర, శనివారాలు ≫2


నుజ్జు నుజ్జు అయిన తుఫాన్ వ్యాను

## కర్ణాటకలో ఘోర ప్రమాదం

### ఐదుగురు నంద్యాల వాసుల దుర్మరణం

**వెలుగోడు,జూన్ 6,ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలోని యాదగిరి జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా వాసులు అయిదుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో 13 మందికి తీవ్రగాయాలు కాగా అందులో ఇద్దరి పరిస్థితి విష మంగా ఉంది. నంద్యాల జిల్లా వెలుగోడు, బండిఆత్మకూరు మండలాలకు చెందిన రెండు కుటుంబాల వారు కర్ణాటక రాష్ట్రంలోని కలుబుగిరి దర్గాలో జరిగే ఉరుసుకు సోమవారం సాయంత్రం తుఫాన్‌జీపులో బయలుదేరారు. మంగళవారం తెల్లవారుజామున నిలబడి ఉన్న లారీని ఢీకొనడడంతో జీపులో ఉన్న మునీం (40), న్యాయమతున్(40), రమిజాబీ ≫2

# ఒడిశా ఘటనపై రంగంలోకి సిబిఐ

### రైలు ప్రమాదం వెనుక కుట్ర కోణంపై దర్యాప్తు


ఒడిశాలోని బాలాసోర్ ప్రాంతంలో జరిగిన ప్రమాద ఘటన దృశ్యం(ఫైల్)

**భువనేశ్వర్, జూన్ 6:** యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన ఒడిశా రైలు దుర్ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ మొదలుపెట్టింది. మంగళవారం ఉదయం 10 మంది సిబిఐ అధికారుల బృందం బాలాసోర్‌లోని ప్రమాదస్థలికి చేరుకుంది. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి ఘటనకు గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించింది. రాష్ట్ర పోలీసులు సేకరించిన సాక్ష్యాలు, వాంగ్మూలాలను సిబిఐ పరిశీలించింది. రైలు దుర్ఘటనపై ఒడిశా పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవ్వడం వంటి అభియోగాలతో ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కాగా ఈ ఘటనలో కుట్ర కోణం ఉందన్న ఆరోపణలు వ్యక్తమైన విషయం విదితమే. రైళ్లు సురక్షితంగా నడవడంలో అత్యంత కీలకమైన 'ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ'లో మార్పులు చేయడం వల్లే ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు రైల్వే శాఖ ప్రాథమిక నివేదికలో వెల్లడించింది. అయితే ఇది ఉద్దేశపూర్వకమేనా? ప్రమాదం వెనుక కుట్ర ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తాయి. విధ్వంసక చర్యకు పాల్పడేందుకే కొందరు వ్యక్తులు ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో మార్పు చేసి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఎవరో వ్యవస్థలో జోక్యం చేసుకోనిదే మెయిన్‌లైన్‌కు ఖాయం ≫2

# పవన్ వారాహి యాత్ర 14 నుంచి ప్రారంభం

### వచ్చే ఎన్నికల్లో జగన్‌ను గద్దె దించుతాం: నాదెండ్ల



**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ పార్టీ కనుమరుగు కావడం తథ్యమని జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు. తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వారాహిపై యాత్ర ప్రారంభిస్తున్నారంటేనే వైకాంగ్రెస్ నేతల్లో కలవరం ప్రారంభమైందన్నారు. డబ్బుల కోసం పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగి ్గంచారని ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లా ్లడుతూ పవన్ కల్యాణ్ వారాహి యాత్రను జూన్14వ తేదిన కత్తిపూడి జంక్షన్ నుంచి ప్రారంభిస్తా ్తరని స్పష్టం చేసారు. అన్నవరం సత్యదేవుని సన్నిదిలో పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పత్తిపాడు నుంచి పర్యటన మొదలుపెడతామని చెప్పారు. ఇప్పటికే తాము కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పత్రాలను ఆవిష్కరించామన్నారు. ఒక్కో నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ వారాహి యాత్ర రెండు రోజుల పాటు జరుగుతుందన్నారు. ఈ యాత్రలో పవన్ కల్యాణ్ అన్ని వర్గాల ప్రజలను కలిసేలా ప్రణాళిక రచించినట్లు వెల్లడించారు. ఒక్కో నియోజకవర్గంలో రెండు రోజుల పాటు పవన్ వారాహి యాత్ర కొనసాగనుందన్నారు. ప్రతి రోజు ఉదయం బస చేసిన ప్రాంతంలో స్థానిక సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తార న్నారు .వీటి పరిష్కారానికి అక్కడి నుంచే ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేస్తారన్నారు. ప్రతి నియోజకవర్గంలోను జనవాణి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. గతంలో రెండు వేలు అర్జీలను తాము అధికా రులకు పంపామ న్నారు. మేధావి వర్గంతో సమా వేశాలు ఉంటాయ న్నారు. ఈ యాత్రలో భాగంగా పవన్ కల్యాణ్, వైసీపీ పాలనలో జరుగుతున్న అరాచకాలను, ప్రజలకు జరిగిన నష్టాలను తెలియచేస్తారని నాదెండ్ల మనోహర్ తెలిపారు. పోలవరం ప్రాజెక్టు జగనన్న పాపం పథకంగా మారిందని ఆరోపించారు. కేంద్రం రూ.17,140 కోట్లు నిధులను ఎత్తుతగ్గింపు ప్రతిపాదికన మాత్రమే విడుదల చేసిందని తెలిపారు. సీఎం జగన్ ఇప్పుడే హడావిడిగా పోలవరం పర్యటనకు ఎందుకు వెళ్తున్నారో చెప్పాలనే డిమాండ్ చేసారు. 14 వేల మంది నిర్వాసితులకు ఏ విధంగా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. రిటైనింగ్ వాల్ డ్యామేజీకి కారణం ఏమిటని అన్నారు. అవినీతా, నాణ్యతాలోపమా? అని నాదెం ≫2

## నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వేధింపులు

### బెజవాడలో ఆందోళన చేపట్టిన విద్యార్థినులు

### కేసు నమోదు చేసిన టు టౌన్ పోలీసులు

**విజయవాడ క్రైం,జూన్ 6,ప్రభాతవార్త:** కళాశాల ప్రిన్సిపాల్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడంటూ నర్సింగ్ విద్యార్థినులు తమకువ న్యాయం చేయాలని డిమాండుతో రోడ్డుపై బైఠాయించారు. నిందితునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. దీంతో టు టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వారి నుండి వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ పారా మెడికల్ అండ్ అలైడ్ హెల్త్ సైన్సెన్ ≫2

# 'నైరుతి' మరింత జాప్యం

### 15 తర్వాతే రుతు పవనాల రాక

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** దేశంలోకి నైరుతి రుతుపవనాల రాక మరింత జాప్యం కానుంది. వాతావరణ మార్పుల కారణంగా జూన్ మొదటి వారం అయినా రుతుపవనాలు ఇంత వరకూ కేరళను తాక లేదు. అండమాన్ సమీపంలోనే సముద్రంపై నిలకడగా నిలిచిపోయాయి. అండమాన్ నికోబార్ దీవులను దాటి ప్రస్తుతం బంగాళాఖాతంలో కొంత మేర ముందుకు వచ్చిన నైరుతి రుతుపవాలు అక్కడే ఆగిపోయాయి. అరేబియా సముద్రంలో లక్షల దీవులను తాకిన అవి ముందుకు జరగడం లేదు. గత సంవత్సరం జూన్ 1వ తేదీన కేరళను తాకి వర్షాలు మొదలైనా ఈ ఏడాది ఆ తేదీకి కనీసం శ్రీలంకను కూడా దాటలేదని చెబుతుననఖనరు. ఎల్‌నినో ప్రభావం కారణంగా నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం అవుతోందని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. మరో మూడు రోజుల తర్వాతే కేరళ తీరాన్ని నైరుతి రుతు పవనాలు తాకే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో తెలంగాణలోకి ఈ నెల 15వ తేదీ తర్వాతే నైరుతి పలుకరించనుందని, అప్పటి వరకూ వర్షాలు పడే అవకాశాలు కన్పించడం లేదని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా రుతుపవనాల ఆలస్యంతో దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ సంవత్సరం వానాకాలంలో వర్షపాతం 5 శాతం వరకూ తగ్గే అవవకాశాలు కన్పిస్తున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాల మదగమనానికి ఎల్‌నినో ప్రభావం ఉండొచ్చని అంచనా వేస్తోంది. పసిఫిక్ మహా సముద్రంలోని పెరు, ఈక్వెడార్‌ల సముద్ర జలాలు సాధారనం కన్నా 7 డిగ్రీలు అదనంగా వేడెక్కి వీచే గాలుల్లో ఒత్తిడి అత్యధికమైందని తెలిపింది. దీని ప్రభావం భారత్ సమీపసముద్రజలాలపైనా పడుతోందని ≫2

రాష్ట్ర ప్రభుత్వానికి మరో

## రూ.3 వేల కోట్ల అప్పు

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మరో సారి అప్పును తీసుకుని వచ్చింది. తాజాగా రూ.3వేల కోట్లు రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ఈ మొత్తాన్ని వచ్చే 20 యేళ్ళ పాటు వివిధ వడ్డీ శాతాలతో చెల్లించనుంది. ఎఫ్‌బిఆర్‌బీఎం పరిమితిలో కేవలం 65 రోజుల వ్యవధిలోనే రూ.18,500కోట్లునే ఏపీ ప్రభుత్వం అప్పుగా తీసుకోవడం గమనించదగిన అంశంగా గుర్తించాలి. ప్రభుత్వం తాజాగా తీసుకుని వచ్చిన రూ.3వేల కోట్లతో రూ.1000 కోట్లను 14 సంవత్సరాలకు 7.36శాతం వడ్డీతో, మరో రూ.500కోట్లను 19 సంవత్సరాలకు 7.33 శాతం వడ్డీతో చెల్లించనున్నది. మరో వైపు రాష్ట్రంలో నేటికి ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు పూర్తి స్థాయిలో పడని పరిస్థితి. ఈ రూ.3వేల కోట్లు ఖజనాలో జమ అయితే పూర్తి స్థాయిలో వేతనాలు, పెన్షన్లు చెల్లించే అవకాశం ఉందని తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇటీవల రెవెన్యూలోటు బకాయిలను రూ.10వేల కోట్లు కేటాయించింది. ఈ విషయంలో సిఎం జగన్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర మంత్రి అమిత్‌షాలను కలుసుకుని, నిధుల విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## 'ఆదిపురుష్' ప్రిరిలీజ్‌లో గందరగోళం 3లో



మంగళవారం పోలవరం ప్రాజెక్టు వద్ద ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న సిఎం జగన్

# డిసెంబర్‌లోగా 'డయాఫ్రం వాల్'

>> న్నీ కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం నిర్వాసితులను తరలించాలని తగిన చర్యలు తీసుకోవాలని అదికారులకు ఆదేశాలిచ్చారు. పోలవరం మంచి టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. పోలవరంలో మంచి బ్రిడ్జిని నిర్మించాలన్నారు. పర్యాటకులు ఉండేందుకు మంచి సదుపాయాలతో ఇక్కడ హోటళ్లను ఏర్పాటు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, జలవనురులశాఖ మంత్రి అంబటి రాంబాబు, కార్మూరి నాగేశ్వరరావు, తెల్లం బాలరాజు, ఆళ్లనాని, తలారి వెంకట్రావు, రాకడా ఎలిజా, నాగులపల్లి ధనలక్ష్మి, వాసుదేవరావు, కోటగిరి శ్రీధర్, మర్గాని భరత్, ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషన్ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉన్నారు.

# రాష్ట్రపతి ముర్ముకు సురినామ్ పురస్కారం

>> చేసారన్నారు. సురినామ్ దేశానికి భారత్ ఓవర్సీస్ సిటిజెన్‌షిప్ ఆఫ్ ఇండియా అర్హత నిబంధనలను సడలించిందని, ఒసిఐ కార్డును నాల్గవతరం నుంచి ఆరో తరం వరకూ కార్డును పొందేవిధంగా పొడిగించిందని రాష్ట్రపతి అన్నారు. సురినామ్ అధ్యక్షుడు చంద్రికా పెర్సాద్ సంతోఖిని కలిసి చర్చలు జరిపారు. రెండువైపులా ప్రతినిధిబృందం చర్చలు కూడా నడిచాయి. భారత్ సురినేమ్ దేశాలమధ్య భావసారూప్యత ఎక్కువ ఉందని, ఈదేశ పర్యటన తాను స్వస్థలంలో ఉన్నట్లుగా ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈసందర్భంగా సురినామ్ ప్రధాని చంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత సంస్కృతి సాంప్రదాయాలేఉన్న సురినామ్‌లో రాష్ట్రపతి పర్యటనను వేడుకగా నిర్వహించుకుంటున్నామన్నారు. రెండుదేశాలమధ్య ఒకే తరహా సంస్కృతి సాంప్రదాయాలుండటమే ఇందుకు కారణమని సంతోఖి చెప్పారు.

# ఒడిశాఘటనపై రంగంలోకి సిబిఐ

>> చేసిన రూటును లాప్ లైనుకు మార్చడం సాధ్యంకాదని రైల్వే అధికారి ఒకరు తేల్చి చెప్పారు. అం దుకే సిబిఐ దర్యాప్తునకు సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు. సిబిఐ దర్యాప్తు తర్వాతే అసలు వాస్తవాలు బయటకు రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య 278కి పెరిగినట్లు ఒడిశా ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో సగానికి పైగా మృతదేహాలను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించగా, ఇంకా 101 మృతదేహాలు ఎవరివనేది తెలియరాలేదు. ఈ మృతదేహాలను గుర్తించేందుకు వారి బంధువులెవరూ రావట్లేదు. దీంతో మృతదేహాలను భద్రపరచడం అధికారులకు, ఆసుపత్రి వర్గాలకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో మృతదేహాలను గుర్తించేందుకు ఒడిశా ప్రభుత్వంతో కలిసి భారతీయ రైల్వే ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మృతుల ఫొటోలను ప్రత్యేక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఆ వెబ్‌సైట్‌ల ద్వారా తమ వారి ఆచూకీ గుర్తించవచ్చని భారతీయ రైల్వే ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# సంక్షేమం అందరి సొంతం

>> సిటిజన్ అవుట్‌రీచ్ కార్యక్రమం జరుగుతుందన్నారు, అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన విషయంలో కచ్చితంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు పేదల ఇళ్ళ నిరా ్మణ పురోగతితో సహా ఆయా పథకాలకు సంబంధించి గత నివేదికలతో ఆయన తాజా నివేదికలను బేరీజు వేస్తున్నారు. పనులు వేగవంతంగా జరగాలని ఆదేశిస్తున్నారు, ఇళ్ళకోసం, నివేశన స్థలాల కోసం దాఖలయ్యే ప్రతి అర్జీని పరిష్కరించేందుకు అధికారులు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించే క్రమంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. గ్రామసచివాలయ వ్యవస్థ మరింత మెరుగ్గా పనిచేయాలన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయి పరిస్థితులపై అవగాహన కలిగిఉండాలన్నారు. ఇళ్ళ నిర్మాణం వేగవంగా జరిపించాలన్నారు. ఇప్పటికి బిలో బేస్‌మెంట్ లెవల్ ఇళ్ళను ఆ పై స్థాయికి తీసుకుని వచ్చే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు వారానికి ఒక పర్యాయం ఇళ్ళ నిర్మాణంపై సమీక్ష చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తే_నే అక్కడ సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయన్నారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అయినప్పటికి ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. తరువాత నెలల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి, మూడు నెలల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు. అప్పటితో ఆ స్కీం సంపూర్ణంగా ముగిసినట్లు అవుతుందన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లో ఇంటి పట్టా అందాలన్నారు. నిర్ణీత సమయంలోగా ఇంటిపట్టా అందించాల్సి న బాధ్యత అధికారులదేనన్నారు., దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందించాలన్నారు. ఇది ప్రభుత్వ కృతనిశ్చయంగా వెల్లడించారు. ఈ విషయంలో అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతో_ వ్యవహరించాలన్నారు. పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళు ్ళ కేటాయిస్తామన్నారు. ఇందుకోసం పట్టణాలు నగరాల్లో 100 నుంచి 150 ఎకరాల స్థలం సేకరించాలన్నారు. ఒకే కుటుంబానికి ఒక ప్లాటు వంతున ఎంఐజీ -1లో 150 గజాలు. ఎంఐజీ-2లో 200గజాలు, ఎంఐజీ-3లో 240 గజాలు కేటాయించడం జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయాలు, కాల్ సెంటర్లు, వెడ్ అప్లికేషన్, మొబైల్ యాప్, ప్రజా దర్బార్లు ద్వారాగాని వినతులు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వెబ్‌లింకు ద్వారా 1902 కాల్‌చేసి లేని పక్షంలో గ్రామ సచివాలయాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. నవరత్నాల్లో ప్రతి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అయినప్పటికి ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. తరువాత నెలల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి, మూడు నెలల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు. ఇళ్ళ స్థలాల కేటాయింపు, ఇళ్ళ నిర్మాణం ఒక నిరంతర ప్రక్రియగా జరగాలన్నారు. నాడు, నేడు పనులకు సంబందించి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ లోగాని, ఇతరత్రా ఏ విషయంలోనైనా సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అప్పటికప్పుడు వాటిని పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుందామన్నారు..

# 'నైరుతి' మరింత జాప్యం

>> పేర్కొంది. గత మూడు సంవత్సరాలుగా భారత దేశంలోకి రుతుపవనాలు నిర్ణీత తేదీల్లో జూన్ తొలి వారంలోనే దేశంలోకి ప్రవేశిస్తున్నాయి. సాధారణంగా జూన్ మొదటి వారంలో రుతుపవనాలు విస్తరణతో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతుంటాయి. అయితే ఈ ఏడాది రెండు రాష్ట్రాల్లో ఎండలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ వర్షాల పరిస్థితి ఈ ఏడాది సమస్యాత్మకం అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

తెలంగాణలో జూన్ మొదటి వారంలో ఇలా వడగాలులు వీయడం అత్యంత అరుదని వాతావరణ విభాగం అధికారులు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వానాకాలం ఒకింత జాప్యం అయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని అంచనా వేసింది.



మంగళవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన జర్మన్ మంత్రి బోరిస్ పిస్టోరియస్

# నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వేధింపులు

>> ఉంది. సదరు కళాశాలకు వైఎస్ఆర్ జిల్లా బద్వేలుకు చెందిన బసిరెడ్డి రవీంద్రరెడ్డి ప్రిన్సిపాల్-చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇందులో భద్రాచలం, తిరువూరు, విస్సన్నపేట, నూజివీడుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన 80కి పైగా విద్యార్థినులు నర్సింగ్ కోర్సు చదువుకుంటున్నారు. వీరంతా అక్కడే హాస్టల్ ఉంటూ చదవుకుంటున్నారు. వీరిలో ఫస్ట్ ఇయర్ చదివే పలువురు విద్యార్థినులు ప్రిన్సిపాల్‌పై లైంగిక ఆరోపణలు చేస్తూ నిరసన తెలియచేశారు. రవీంద్రరెడ్డి తమతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. ఈ ఆందోళనకు పిఓడబ్ల్యూ, పీడీఎస్‌యూ నాయకులు మద్దతు తెలుపుతూ ఆందోళనలో పాల్గొనడంతో వాతావరణం వేడెక్కింది. నిందితునిపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాత్రి 11 గంటల సమయంలో క్లాసులు ఉన్నాయని ప్రిన్సిపాల్ తమను పిల్చి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, తమను అసభ్యకరంగా మాట్లాడటమే కాక, తమ శరీర అవయాలను తాకుతున్నాడని ఆరోపించారు. తాము అనారోగ్యానికి గురైనా తమ కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైనా కూడా వారితో మాట్లాడే అవకాశం ఇచ్చేవాడు కాదని వాపోయారు. ఫిర్యాదు తీసుకున్న టు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# చంద్రబాబు ఇంటి జప్తు కేసు 16కు వాయిదా

**విజయవాడ, జూన్6, ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ నేత చంద్రబాబు నివాసముంటున్న వ్యాపారవేత్త లింగమనేని రమేష్ ఇంటి జప్తు అంశంలో ఏపీసీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల 16వ తేదీకి ఏసీబీ వాయిదా వేసింది. ఈ కేసులో జప్తుకు అనుమతినిస్తూ ఈ దశలో నిర్ణయం తీసుకోలేమని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. అటాచ్‌మెంట్‌కు అనుమతించాలంటే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయా, లేదా అనే విషయాన్ని అందుకోసం అభ్యర్థించిన అధికారిని విచారించాల్సి న అవసరం ఉందని న్యాయమూర్తి స్పష్టం చేసారు. మే18న నోటీసు జారీ చేసినం దున లింగమనేని రమేష్‌కు కేసు దస్త్రాలు ఇవ్వాలని సీఐడీని ఏసీబీ కోర్టు ఆదేశించింది. కేసు తదపరి విచారణ ఈ నెల 16కి వాయిదా పడింది, అటాచ్‌మెంట్ వ్యవహారంలో విచారణ జరిపే అధికారి ఏసీబీ కోర్టుకు ఉందని న్యాయమూర్తి స్పష్టం చేసారు. నిజానికి ఈ కేసులో కోర్టు తన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని భావించారు. కేసులో వాద, ప్రతివాదనల అనంతరం కోర్టు ఇందుకు సంబంధించ జప్తు కోసం పిటిషన్ చేసిన అధికారిని తాము విచారించాల్సి న అవసరముందని స్పష్టతను ఇచ్చారు.

# పవన్ వారాహి యాత్ర 14 నుంచి ప్రారంభం

>> ద్ద అడిగారు. ఎట్టిపరిస్థితుల్లో తమ పార్టీ విపక్షాల నడుమ ఐక్య తను కుదుర్చి, వచ్చే ఎన్నికల్లో పొత్తులతో కలసి పోటీకి సిద్ధం చేస్తుందన్నారు. జగన్‌ను సీఎంను గద్దె నుంచి దించుతామన్నారు.

# కర్ణాటకలో ఘోర ప్రమాదం

>> (50), ముద్దత్‌షీర్(12), సుమ్మియా (13) అక్కడికక్కడే మృతి చెందారు. సోహెల్, అనాస్, అనీఫాల పరిస్థితి విషమంగా ఉన్నట్లుగా వైద్యులు తెలిపారు. మరో 15మందికి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు నిర్వహిసున్నారు. వెలుగోడు, బండి ఆత్మకూరు గ్రామాలలో మృతుల కుటుంబాలు భాధలు వర్ణనాతీతం. సంఘటన ప్రాంతంలో సైదాపూర్ పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు,

## వారం - వర్జ్యం

**7-6-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి రోహిణి
చవితి రా.01-18; ఉత్తరాషాఢ రా.12-30
వర్జ్యం ఉ.09-31 ల 11-00
తిరిగి వర్జ్యం తె.04-13 ల
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

**వృషభం:** రుణాలు తీరుస్తారు. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**కన్య:** అనుకున్న పనులు పూర్తి చేస్తారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**తుల:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది. ఉద్యోగులకు బాగుంటుంది.

**ధనస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి. ధన యోగం.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. ధార్మిక చింతన అలవడుతుంది.

**మీనం:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



మంగళవారం న్యూఢిల్లీలో ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్ సర్వీసెస్ ట్రైనీ అధికారులతో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# త్వరలో తెలంగాణకు ప్రధాని
## 15న అమిత్ షా, 25న నడ్డా రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్6:** తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి అగ్రనేతలు వరుస పర్యటనలు చేయనున్నారు. ప్రధాని మోడీ పాలనకు 9 ఏళ్ల పూర్తియిన నేపథ్యంలో చేపట్టిన మహాజన సంపర్క్ అభియాన్ ద్వారా తెలంగాణలో విస్తృతంగా ప్రజల చెంతకు పార్టీని చేర్చేందుకు రాష్ట్ర బిజెపి నాయకత్వం ప్రణాళికను ఖరారు చేసింది. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రానికి వస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నిర్వహించే సభలో పాల్గొని తొమ్మిది సంవత్సరాల మోడి నేతృత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించనున్నారు. ఇక ఈనెల 25వ తేదిన నాగర్ కర్నూల్‌లో నిర్వహించే సభలో బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా రానున్నారు. ఇద్దరు నేతల్లో ఒకరు ఉత్తర తెలంగాణ, మరొకరు దక్షిణ తెలంగాణలో పాల్గొననున్నారు. కాగా, త్వరలోనే ప్రధాని మోడీ కూడా తెలంగాణలో పర్యటించనున్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఈనెలలో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో నిర్వహించే రోడ్ షోలో మోడీ పాల్గొననున్నారు. కర్ణాటక తరహాలో హైదరాబాద్‌లోనూ ప్రధాని రోడ్ షో ఉంటుందని బిజెపి వర్గాలు తెలిపాయి. మల్కాజిగిరి పరిధిలో నిర్వహించే రోడ్‌షోతో పాటు సికింద్రాబాద్ లలేదా హైదరాబాద్ ఎంపీ నియోజకవర్గం పరిధిలో నిర్వహించే భారీ బహిరంగ సభలోనూ ప్రధాని పాల్గొంటారని బిజెపి వర్గాలు చెబుతున్నాయి.




మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ టిడిపి నేతల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

## మాజీమంత్రి వివేకా హత్య కేసు..
# భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు.. 9న తీర్పు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి సిబిఐ కోర్టులో మంగ ళవారం నాడు వాదనలు ముగిశాయి. భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై సోమవారం నాడు వాదనలు మొదలవడం తెలిసిందే. సిబిఐ తరపున వాదనలు వినిపించిన ఆ విభాగం న్యాయవాది బెయిల్‌ను వ్యతిరేకించగా భాస్కర్ రెడ్డి తరపున వాదించిన డిఫెన్స్ లాయర్ దీనిని తోసిపుచ్చారు. ఇదే సమయంలో ఇదే కేసులో వివేకానంద రెడ్డి తనయ డాక్టర్ సునీతా రెడ్డి దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్‌ను కూడా సిబిఐ కోర్టు అనుమతించింది. అయితే దీనిపై లిఃత పూర్వకమైన వాదనలు సమర్పించాలని సిబిఐ కోర్టు సునితారెడ్డి తరపు న్యాయ వాదిని ఆదేశించింది. అనంతరం భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ఈ నెల తొమ్మిదవ తేదిన తీర్పును వెలువరిస్తామని, అదే రోజు దీనిపై తదుపరి విచారణ వుంటుందని కోర్టు పేర్కొంది.

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:06/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 259195
2nd Prize Rs.7000/- 17117
3rd Prize Rs.3500/-
06058 18144 26338 29540 43625
46306 54259 59867 77106 97288
4th Prize Rs.200/-
0016 0194 1547 2564 5195 5927 6496
6626 7695 7949
5th Prize Rs.100/-
1392 1826 2778 5881 6030 6429 6843
7400 8786 9201
6th Prize Rs.50/-
0029 1876 2772 4414 6367 7738 9001
0064 1883 3033 4461 6406 7853 9072
0115 1917 3148 4822 6460 7974 9273
0272 1935 3266 5090 6467 7994 9364
0434 2055 3283 5166 6516 8108 9718
0483 2078 3311 5308 6654 8171 9791
0671 2214 3435 5580 6709 8252 9833
1215 2222 3599 5607 7019 8267 9836
1277 2245 3642 5671 7034 8288 9848
1432 2287 3648 5752 7056 8320 9937
1473 2318 3749 5754 7186 8388
1523 2341 3772 5936 7334 8489
1636 2533 3942 6128 7382 8703
1744 2622 3953 6174 7562 8743
1782 2651 4256 6213 7609 8773

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 279567
2nd Prize Rs.7000/- 12507
3rd Prize Rs.3500/-
03095 05348 13649 25004 30224
50005 57724 61465 86484 98198
4th Prize Rs.200/-
0188 0191 0939 1739 2113 3712 4966
6212 6524 9031
5th Prize Rs.100/-
0134 1143 2359 2450 2988 4378 4474
5080 6019 6070
6th Prize Rs.50/-
0048 2000 3562 4817 6386 7523 9174
0182 2342 3673 4831 6478 7737 9209
0226 2437 3742 4852 6553 7828 9249
0233 2441 3977 5109 6608 7922 9259
0462 2456 4108 5210 6698 7992 9264
0745 2527 4124 5312 7011 8047 9563
0762 2722 4192 5365 7013 8086 9600
1118 2763 4210 5440 7018 8173 9690
1198 2791 4256 5560 7069 8347 9800
1359 2792 4278 5610 7097 8455 9912
1381 3175 4375 5671 7102 8584
1464 3224 4449 5775 7143 8745
1530 3251 4484 5811 7224 8817
1752 3469 4498 6020 7245 8898
1999 3540 4549 6044 7471 8982

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:06/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 697548
2nd Prize Rs.7000/- 30752
3rd Prize Rs.3500/-
03070 07368 22302 31747 32836
60447 62246 70653 73354 92568
4th Prize Rs.200/-
0478 3338 5130 5336 5393 5731 8021
8270 8291 9289
5th Prize Rs.100/-
0629 3501 3571 4142 4806 6186 6613
7722 8332 8560
6th Prize Rs.50/-
0094 1603 3063 4123 5266 7225 8948
0152 1718 3077 4131 5637 7306 8961
0188 1752 3225 4229 5968 7577 9336
0215 2274 3254 4246 5969 7623 9442
0262 2276 3259 4300 6045 7893 9570
0319 2330 3282 4340 6222 7896 9600
0387 2413 3469 4567 6238 7929 9635
0621 2453 3814 4596 6618 7947 9651
0788 2622 3825 4710 6622 7999 9809
0846 2708 3845 4847 6828 8541 9980
1046 2758 3897 5031 6860 8634
1103 2811 3923 5061 6956 8799
1354 2987 3993 5092 7196 8818
1361 3018 3994 5170 7203 8841
1375 3021 4018 5181 7214 8919

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 788411
2nd Prize Rs.7000/- 02153
3rd Prize Rs.3500/-
20664 26836 34285 43414 57809
62727 70734 72245 86133 92746
4th Prize Rs.200/-
2123 2175 2773 3033 4161 4988 7340
7520 7810 7875
5th Prize Rs.100/-
0982 2428 2616 2766 4606 6402 7501
7571 7913 8564
6th Prize Rs.50/-
0030 1408 2539 3890 6021 7841 9636
0210 1452 2585 4003 6025 7898 9642
0245 1699 2593 4147 6107 8296 9706
0344 1755 2803 4248 6248 8360 9717
0570 1801 2874 4280 6349 8409 9778
0598 1869 2876 4413 6573 8559 9930
0603 1911 2898 4466 6613 8569 9962
0689 2107 2927 4471 6651 8585 9979
0752 2190 3125 4670 6668 8633 9994
0785 2191 3324 4919 7061 8683 9996
0804 2257 3404 5010 7165 8990
0870 2374 3524 5093 7223 9109
0970 2500 3653 5227 7506 9386
1093 2503 3690 5359 7662 9511
1191 2521 3884 5759 7791 9607

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:06/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 359182
2nd Prize Rs.7000/- 90456
3rd Prize Rs.3500/-
11159 13631 30931 33521 56060
75698 77774 77835 92508 93357
4th Prize Rs.200/-
0266 1048 2768 3305 6796 7759 7830
7983 9248 9943
5th Prize Rs.100/-
0798 3289 4159 4920 5773 6216 6218
6419 8903 9114
6th Prize Rs.50/-
0178 1497 2805 4246 5691 7065 8892
0215 1519 2885 4422 5693 7129 9075
0277 1597 2970 4443 5708 7202 9103
0286 1673 3002 4738 5761 7308 9265
0322 1952 3010 4757 6285 7442 9626
0335 1990 3251 4832 6387 7445 9654
0487 1999 3257 5051 6440 7453 9735
0714 2119 3312 5252 6470 7527 9852
0849 2149 3391 5301 6563 7741 9907
0964 2187 3490 5392 6590 8273 9995
0979 2198 3786 5397 6832 8576
1019 2213 3866 5399 6849 8589
1110 2224 4040 5485 6887 8690
1214 2647 4190 5581 6951 8709
1349 2665 4193 5587 6974 8746

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 175826
2nd Prize Rs.7000/- 39741
3rd Prize Rs.3500/-
04000 12332 28463 33538 40420
48146 54393 55729 95719 96830
4th Prize Rs.200/-
0350 1042 1938 4508 4753 5076 6181
6561 7269 9200
5th Prize Rs.100/-
2781 3045 4455 4607 5179 5364 6674
6973 7730 7742
6th Prize Rs.50/-
0094 1937 2946 5079 6149 7088 8919
0106 1939 3294 5143 6154 7259 8934
0189 2000 3403 5189 6169 7328 8946
0304 2084 3521 5393 6217 7359 9090
0400 2113 3671 5470 6242 7539 9181
0447 2175 3794 5493 6322 7626 9241
0768 2321 3854 5695 6386 7709 9602
0898 2385 3996 5709 6469 7934 9679
0983 2406 4061 5748 6474 7981 9737
1443 2468 4509 5841 6642 8003 9838
1579 2607 4544 5846 6800 8234
1594 2619 4557 5924 6805 8298
1743 2623 4576 5931 6999 8472
1889 2719 4651 5993 7043 8674
1933 2735 4939 6111 7047 8682

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:06/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 431411
2nd Prize Rs.7000/- 91370
3rd Prize Rs.3500/-
03045 04303 18518 27948 28150
56984 61156 64723 74927 92976
4th Prize Rs.200/-
0713 2087 2560 2802 4203 4952 6575
7947 8227 9611
5th Prize Rs.100/-
0069 1249 4973 5159 5668 6145 7361
7667 7687 8038
6th Prize Rs.50/-
0071 1018 2426 3689 6429 7491 8979
0120 1051 2444 3731 6466 7496 9069
0123 1306 2731 3866 6470 7810 9138
0175 1330 2762 4181 6567 7878 9341
0239 1386 2808 4349 6594 7907 9356
0242 1450 2834 4387 6597 7945 9363
0244 1522 2874 4407 6701 8011 9448
0266 1598 2974 4448 6745 8059 9569
0283 1636 3069 4985 6779 8157 9698
0485 1671 3100 5422 6944 8221 9744
0603 1775 3322 5528 7091 8328
0664 1794 3364 5733 7156 8395
0791 1915 3410 5750 7175 8567
0949 2229 3416 5816 7437 8623
1017 2376 3466 6077 7444 8942

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 985137
2nd Prize Rs.7000/- 72222
3rd Prize Rs.3500/-
09580 43941 67185 68124 73146
75414 83068 87843 91599 98521
4th Prize Rs.200/-
1946 2647 3491 4465 4874 6259 7533
7832 8427 9803
5th Prize Rs.100/-
2115 3152 3159 4314 5106 6304 6921
6962 7254 9497
6th Prize Rs.50/-
0024 1738 3568 4830 6629 7932 8907
0098 1940 3610 5186 6658 7967 8909
0117 1993 3728 5212 6751 7996 9056
0204 2028 3933 5415 6836 8083 9283
0205 2053 3946 5435 6953 8186 9312
0254 2195 3954 5624 7016 8202 9376
0296 2284 4160 5627 7122 8242 9475
0538 2308 4217 5813 7285 8248 9566
0541 2481 4254 6035 7409 8292 9660
0753 2773 4419 6240 7473 8296 9784
0954 2791 4515 6287 7585 8604
0999 3154 4564 6337 7606 8667
1232 3256 4604 6370 7758 8730
1243 3262 4794 6460 7810 8785
1575 3333 4827 6504 7824 8819

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:06/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 873373
2nd Prize Rs.7000/- 65168
3rd Prize Rs.3500/-
00800 17364 41946 44992 47050
51305 52502 53759 53781 89740
4th Prize Rs.200/-
1196 1269 1717 2258 3280 5005 5723
6862 8884 8933
5th Prize Rs.100/-
1072 3223 4424 4501 5738 6251 6347
6462 9135 9250
6th Prize Rs.50/-
0013 1318 2645 4802 6377 7692 9007
0331 1471 2903 4994 6521 7737 9009
0351 1491 3014 5079 6806 7948 9206
0407 1492 3072 5117 6979 7964 9288
0412 1703 3264 5286 7089 8077 9444
0586 1819 3267 5455 7215 8184 9526
0597 1942 3306 5513 7222 8186 9625
0670 2006 3353 5558 7249 8240 9643
0775 2045 3470 5651 7272 8448 9733
0874 2088 3697 5741 7290 8527 9983
0963 2094 3844 5826 7340 8543
0990 2102 4215 5996 7402 8663
1056 2143 4230 6032 7470 8664
1189 2364 4414 6206 7595 8823
1254 2589 4709 6255 7597 8958

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 737212
2nd Prize Rs.7000/- 35440
3rd Prize Rs.3500/-
03208 09147 18012 33260 40440
44070 46160 49933 59948 60806
4th Prize Rs.200/-
0091 0687 1251 1710 1898 3158 4138
4149 4605 5820
5th Prize Rs.100/-
0338 0513 1603 2079 2253 4193 5144
6468 8939 9259
6th Prize Rs.50/-
0211 2002 3261 4089 5656 8041 9532
0314 2044 3270 4168 5789 8083 9541
0444 2060 3272 4441 6210 8129 9573
0542 2145 3377 4675 6296 8147 9658
0593 2195 3425 4709 6442 8177 9742
0646 2433 3429 4790 6937 8206 9751
0919 2828 3492 4874 6962 8291 9801
0968 2833 3503 4954 6988 8689 9824
1436 2850 3632 5312 7348 8779 9915
1437 3014 3717 5531 7427 8971 9961
1474 3193 3720 5551 7664 9025
1609 3198 3848 5569 7741 9319
1745 3228 3885 5572 7813 9415
1786 3233 3954 5577 7898 9455
1967 3258 3966 5617 8040 9514

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:06/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 258818
2nd Prize Rs.7000/- 71135
3rd Prize Rs.3500/-
14104 25214 36303 47636 58402
69502 69739 71981 82822 93602
4th Prize Rs.200/-
1469 1775 2032 3502 3732 4633 5031
5191 6563 8942
5th Prize Rs.100/-
1022 1370 1708 2242 3293 3853 7796
7918 9485 9844
6th Prize Rs.50/-
0170 1108 1984 3906 5779 7655 8985
0249 1148 2047 4040 6408 7720 8993
0264 1152 2060 4128 6530 7877 9346
0274 1156 2141 4508 6533 8121 9549
0451 1305 2609 4618 6554 8150 9564
0524 1324 3265 4902 6610 8301 9587
0559 1351 3304 5043 6692 8314 9693
0676 1467 3323 5276 6700 8414 9734
0689 1495 3549 5379 6737 8597 9763
0743 1539 3597 5381 7334 8603 9983
0783 1653 3669 5385 7356 8687
0891 1666 3671 5426 7571 8697
0970 1758 3679 5478 7630 8736
1059 1808 3720 5536 7631 8763
1099 1820 3886 5766 7637 8968

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 357154
2nd Prize Rs.7000/- 92472
3rd Prize Rs.3500/-
13347 13970 24676 24879 35604
46206 57531 68490 79796 81769
4th Prize Rs.200/-
0111 1048 2498 2623 2855 2862 3928
4829 6472 6904
5th Prize Rs.100/-
0058 0376 2378 2630 5852 6128 6345
6388 6462 9889
6th Prize Rs.50/-
0102 1853 3095 4252 5966 8259 9652
0187 1972 3156 4254 5973 8362 9657
0259 2054 3227 4271 6387 8387 9667
0267 2191 3252 4390 6629 8456 9688
0319 2312 3375 4645 6658 8522 9739
0388 2365 3425 4735 6814 8571 9808
0549 2411 3503 5073 6958 8725 9818
1239 2432 3516 5075 7394 8754 9824
1254 2693 3536 5143 7604 8894 9920
1349 2892 3680 5196 7744 8949 9964
1367 2896 3878 5415 7807 8976
1377 2902 3906 5456 7955 9280
1436 2905 3966 5617 7980 9295
1608 2930 4018 5762 8025 9405
1720 3073 4221 5763 8164 9549

# 'ఆదిపురుష్' ప్రీరిలీజ్‌లో గందరగోళం

## అభిమానులను కట్టడిచేయలేక పోలీసులు ప్రేక్షకపాత్ర , పాసులిచ్చినా చొచ్చుకురావడంతో మహిళల అవస్థలు

**తిరుపతి,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు ప్రభాస్ నటించిన ఆదిపురుష్ చిత్రం ప్రీరిలీజ్ వేడుకలు మంగళవారం రాత్రి తిరుపతిలోని ఎస్వీయూ తారకరామాస్టేడియంలో కిక్కిరిసిన అభిమానుల రాకతో గందరగోళంగామారింది. అభిమానులు తెలుగురాష్ట్రాల నుంచేగాక తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలనుంచి పెద్దసంఖ్యలో తరలిరావడంతో వారిని కట్టడిచేయలేక ఓ దశలో తిరుపతి జిల్లా పోలీసులు చేతులెత్తేశారు. తొలినుంచి ఆదిపురుష్ చిత్రం ప్రీరిలీజ్ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని చిత్రం బృందం ,సినీ ప్రముఖులు కూడా వివిపిల పేరుతో అయోధ్యగ్యాలరీ(గేట్ 1),పంచవటి గ్యాలరీ(గేట్ 2),గేట్ కిష్కింధ గ్యాలరీ(గేట్3),సాధారణ అభిమానులకు గేట్4 అనే విధానంలో పాసులు జారీచేశారు.


చిత్రం నిర్మాతలకు ఈ పాసులను మీడియా దరికి కూడా అందజేయలేదు. వీటిని కూడా అధికారపార్టీ ప్రజాప్రతినిధులకు, రాజకీయనేతలకు, పోలీసు అధికారులకు అప్పగించేయడంతో సామాన్యజనం వేడుకలకు హాజరైనా గ్యాలరీలు పూర్తిగా జనాలతో నిండి పోయాయి. ఓ దశలో అభిమానులు బారికేడ్లు దాటుకుని వచ్చేయడంతో వివిపి పాసులున్న వాళ్ళు భయభ్రాంతులకు గురయ్యారు. వేడుకలు ప్రారంభమయ్యే సమయానికి ఈ గ్యాలరీలలోకి అభిమానులు గోడలు దూకి జొరబడ్డారు. గ్యాలరీల్లోని వారితో కలసిపోవడంతో కిక్కిరిసిపోయి పూర్తిగా పరిస్థితి అదుపుతప్పింది. అయోధ్యగ్యాలరీ పాసులు ఉన్న వారిని కూడా లోపలకు పంపడంలో పోలీసులు చేతులెత్తేశారు.

రాత్రివేళ జరిగిన ప్రీరిలీజ్ వేడుకలు పూర్తిగా అస్తవ్యస్తంగా తయారవగా మహిళలు అవస్థలు పడ్డారని ఆవేదన చెందారు. సినిమాచరిత్రలోనే తిరుపతిలో ఈ చిత్రం గుర్తుండిపోయే రీతిలో జరిపేందుకు చిత్రం నిర్మాతలు తొలినుంచి ఊహించిన విధంగానే తిరుపతి జిల్లా ఎస్పీ ,ఇతర అధికారులు కూడా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లుచేసినా వివిధ దశలలో ఎవరికి వారే అన్నట్లు ఉండిపోవడంతో వేడుకలు గందరగోళంగా మారాయి. అభిమానులను కట్టడిచేయడంలో ఓ దశలో పోలీసులు లాఠీలకు పని చెప్పారనే విమర్శలు లేకపోలేదు.

గతంలో తిరుపతిలో పలు చిత్రాల విజయోత్సవాలు, ప్రీరిలీజ్ వేడుకలు ఇదే మైదానంలో జరిపినా ఇంత దారుణంగా ఏర్పాట్లు లేవనేది తిరుపతి జనంలోని చర్చనీయాంశంగా మారింది. చిత్రం ప్రీరిలీజ్ తొలినుంచి ఇబ్బందులుగానే తయారయ్యాయనేది సమాచారం.







జమ్మూలోని వెంకన్న ఆలయంలో మహాసంప్రోక్షణకు ఏర్పాట్లు

## శాస్త్రోక్తంగా బింబస్థాపన

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మంచుకొండ జమ్మూకాశ్మీర్‌ప్రాంతంలో మజీన్ గ్రామంలో నిర్మాణంపూర్తిచేసుకుని, మహాసంప్రోక్షణ కార్యక్రమాలకు సిద్ధమైన ఆలయంలో శాస్త్రోక్తంగా మంగళవారం వైదిక కార్యక్రమాలు జరిపించారు. మంగళవారం ఉదయం ఆలయంలోని యాగశాలలో కార్యక్రమాలు, జలాధివాసం, రత్నన్యాసం, ధాతున్యాసం, విమానకలశస్థాపన, బింబస్థాపన(విగ్రహప్రతిష్ట) వేదోక్తంగా జరిపించారు. అనంతరం సాయంత్రం మహాశాంతి తిరుమంజనం, రాత్రి శయనాధివాసం నిర్వహించారు. మహాసంప్రోక్షణ ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగో పాలదీక్షితులు, కంకణభట్టార్ రామకృష్ణదీక్షితులు, డిప్యూటీ ఇఒలు గుణ భూషణ్‌రెడ్డి, శివప్రసాద్, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఇ రఘువర్మ, ఇఇ ఎలక్ట్రికల్ చెంగల్రాయలు, ఎఇఒ కృష్ణారావు, ఎఇ సీతారామరాజు, సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, ఆలయ ఇన్‌స్పెక్టర్ సాయికృష్ణ అర్చకులు పాల్గొన్నారు. కాగా రేపు 8వతేదీ గురువారం ఉదయం 7.30గంటల నుండి 8.15గంటల వరకు మిథున లగ్నంలో మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు. ఉదయం 9.30గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంభమవుతుంది .అదేరోజు సాయంత్రం 5గంటలకు దేవదేవుని కళ్యాణోత్సవం వేడుకగా నిర్వహిస్తారు.

## రాష్ట్రంలో తిరిగే పలు వేసవి రైళ్ల గడువు పెంపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 6 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌ముగింపు దశ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు గడువును పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-తిరుపతి-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :** ప్రతి గురువారం కాచిగూడ నుంచి బయల్దేరే నెంబర్07061 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 8 వరకు, ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్07062 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 09 తేది వరకు పొడిగించారు. ఈ రైళ్లు మార్గ మధ్యంలో షాద్‌నగర్,మహబూబ్‌నగర్,వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్),గుత్తి, తాడిపత్రి, కడప, రాజంపేట, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**కాచిగూడ-కాకినాడ-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :** ప్రతి శనివారం కాచిగూడ నుంచి కాకినాడ టౌన్‌కు బయల్దేరే నెంబర్ 07417 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 10 వరకు పొడిగించగా, ప్రతి ఆదివారం కాకినాడ టౌన్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్07418 వీక్లీప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 11 వరకు పొడిగించారు. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, ఖమ్మం, రాయనపాడు, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. వీటితోపాటు కాచిగూడ నుంచి నర్సాపూర్‌కు వెళ్లే నెంబర్ 07653 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 8 నుంచి 29 వరకు ప్రతి గురువారం కాచిగూడ నుంచి బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07654 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9 నుంచి 30 వరకు ప్రతి శుక్రవారం నర్సాపూర్ నుంచి బయల్దేరుతుంది. మార్గ మధ్యంలో మల్కాజ్‌గిరి, నల్గొండ, మిరియాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గూడూరు, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, పాలకొల్లు రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# జలజీవన్ మిషన్ కింద రూ.49.25 కోట్లు

## కేంద్ర మంత్రి భారతీ ప్రవీణ్ పవార్

**ఎ కొండూరు, జూన్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలానికి కిడ్నీ ప్రభావిత21 గ్రామ పంచాయతీలకు కృష్ణాజలాల సరఫరాకు జలజీవన్ మిషన్ కింద రూ.49.25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు దానికి రాష్ట్ర ప్రభుత్వం 20శాతం వాటాను వెంటనే విడుదల చేయాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ కోరారు. ఎ కొండూరు మండలం చైతన్యసాగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణ వద్ద కిడ్నీ బాధితులను కేంద్ర మంత్రి మంగళవారం పరామర్శించి వారిలో ముఖాముఃః చర్చించి ప్రభుత్వపరంగా అందుతున్న వైద్య సేవలు, ఇంకా ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కిడ్నీ డయాలసిస్ పేషెంట్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ప్రస్తుతం తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న కృష్ణావాటర్ ప్రతి రోజు సరఫరా చేయడంలేదని గిరిజన బాధితులు మంత్రి దృష్టికి తీసుకొనివెళ్లగా ఆమె ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన ఎ కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఇటీవల ఏర్పాటు చేస్తున్న డయాలసిస్ కేంద్రాన్ని కేంద్ర మంత్రి భారతీప్రవీణ్ సందర్శించి నిర్వాహణ తీరు అందుతున్న సేవలను పరిశీలించి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పెన్షన్ సౌకర్యం, వైద్య సౌకర్యం తదితర అసౌకర్యాలకు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాధి నిరోధ టీకాల నోడల్ అధికారి డాక్టర్ దేవి,



కిడ్నీ బాధితులను పరామర్శిస్తున్న కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవార్

ఎన్‌టిఆర్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌వో ఎం సుహాసిని, ఎన్‌సిడి, సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, మండల పిహెచ్‌సి డాక్టర్ ఆర్ దివిజ, డాక్టర్ స్వాతి పర్యవేక్షకులు ఎం బాలమురళీకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పిఎ ఎన్‌ఎమ్‌లు ఆశావర్కర్లు, బిజెపి నాయకులు బబ్బూరి శ్రీరామ్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బి.గోపిరాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖలకు చెందిన తిరువూరు ఆర్‌డివో ప్రసన్నలక్ష్మి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతినెలా ఒకే తేదీల్లో గోవిందుని దర్శన కోటా క్యాలెండర్ విడుదల

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుంచి తిరుమలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం 90రోజులకు ముందుగానే విడుదల చేస్తున్న ఆర్జితసేవల టిక్కెట్లు, ప్రతినెలా ప్రత్యేక ప్రవేశ దర్శనం 300 రూపాయలు టిక్కెట్లు, వృద్ధులు,దివ్యాంగులు, ప్రత్యేక దర్శనాల టోకెన్లు,అంగప్రదక్షిణ టోకెన్లు,శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు విడుదల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఇకనుంచి భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రతినెలా నిర్ణీతేదీల్లో ఆన్‌లైన్‌లో విడుదల చేసేవిధంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చర్యలు తీసుకున్నారు. తదనుగుణంగా టిటిడి ఐటి విభాగం సిబ్బందికి సూచనలు చేశారు. ఇందులో భాగంగా ప్రతినెలా 18వతేదీ నుంచి 20వ తేదీ వరకు ఆనందనిలయుడికి జరిపించే ఆర్జితసేవలు సుప్రభాతం, తోమాలసేవ,అర్చన, అష్టదళపాదప ద్మారాధన వంటి సేవలకు సంబంధించి ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో నమోదవుతుంది. ప్రతినెలా 21వతేదీ ఆలయంలో ప్రత్యక్షంగా పాల్గొనే సేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలం కారసేవలను 500 రూపాయలు ఆన్‌లైన్‌లో పాల్గొనే సేవకు కనెక్ట్‌చేయబడిన ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు జారీ అవుతాయి. ప్రతినెలా 23వతేదీ శ్రీవాణి ట్రస్ట్ దాతలకు సంబంధించిన బ్రేక్ దర్శనం టిక్కెట్లు, గోవిందుని అంగప్రదక్షిణం, వయో వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులుతో బాధపడే ప్రత్యేక భక్తులకు టోకెన్లు, ప్రతినెలా 24వతేదీ 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు, ఇక 25వతేదీ వసతికి సంబంధించి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ వివరాలు, తేదీలను గుర్తు చుకుని భక్తులు తమకు అనుకూలమైన దర్శన టిక్కెట్లు, గదులను బుక్‌చేసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.

## ఆన్‌లైన్ గేమ్‌కి యువకుడు బలి

### డబ్బులు కోల్పోవడంతో ఆత్మహత్య



**కొత్తపేట, జూన్ 6,ప్రభాతవార్త:** ఆన్‌లైన్ గేమ్ ఆడి డబ్బులు పొగొట్టుకున్న ఒక యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం గంటిపల్లిపాలెంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు,స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చికురుమెల్లి సాధ్విక్ (19) ఆన్‌లైన్ గేమ్ ఆడి సుమారు రూ.78వేలు పొగొట్టుకున్నాడు. తాతకు ఆపరేషన్ చేసేందుకు దుబాయ్ నుంచి మేనత్త పంపిన ఈ డబ్బుతో అతను ఆన్ లైన్ గేమ్ ఆడాడు. అయితే డబ్బు మొత్తం కోల్పోవడంతో మనస్థాపానికి గుర య్యాడు. ఇంట్లో తెలిస్తే మందలిస్తారని భయపడి మంగళవారం ఇంట్లో ఉరివేసు కుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అందరితో స్నేహ పూర్వకంగా మెలిగే సాధ్విక్ ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద చాయలు అలము కున్నాయి. ఈ సంఘటనపై కొత్తపేట ఎస్సై మణికుమార్ కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కర్ణాటకలో త్వరలోనే ఎమర్జెన్సీ: బొమ్మై షాకింగ్ కామెంట్స్

**బెంగళూరు, జూన్6:** ఇటీవల జరిగిన కర్ణాకట ఎన్నికల్లో విజయం సాధించి, అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నేత బస్మరాజ్ బొమ్మైదాడి తీవ్రతరం చేశారు. త్వరలోనే రాష్ట్ర ప్రజలు ఎమర్జెన్సీ పరిస్థితులను ఎదుర్కొంటారని ఆయన విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయంపై జిల్లా స్థాయిలో బిజెపి నాయకులు, ఎమ్మెల్యేలతో జరిగిన అంతర్మథన సమావేశం అనంతరం బొమ్మై మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే గోహత్య నిరోధక చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పాఠ్యపుస్తకాలను సవరించాలని, హిందూకార్యకర్తలనుజైలు పంపాలని కాంగ్రెస్‌వారు మాట్లాడటం మొదలుపెట్టారు. వారిని వ్యతిరేకించే ప్రతి గొంతును అణచివేసేందుకు ప్రయత్నిస్తూ వాక్ స్వేచ్ఛపై దాడి చేస్తున్నారు. నేను చెబుతున్నాను ప్రజలు త్వరలో ఎమర్జెన్సీ వంటి పరిస్థితిని చూస్తారు అని బొమ్మై జోస్యం చెప్పారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆరోపించారు.

# రైతే అసలైన శాస్త్రవేత్త: మంత్రి కాకాణి

## టీడీపీ కామెంట్లను పట్టించుకోనవసరం లేదు

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్త ప్రతినిధి:** రైతే అసలైన శాస్త్రవేత్త అని ఏపీ వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి వా ఖ్యానించారు.ఎటువంటి ప్రయోగాలు చేయడానికి రైతే అర్హుడన్నారు.వ వ్యవసాయం, ఉద్యానం, ఆహారశుద్ధి,ఉత్పత్తుల ఎగుమతులలో ఏపీకి అవకాశాలు కల్పించడంపై విజయవాడలో వర్క్‌షాప్ నిర్వహించారు. వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడం ద్వారా రైతుకు లాభం చేకూర్చడానికి ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ వర్క్ షాప్‌ని ప్రారంభించారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెటు ్టబడితో ఎక్కువ ఆదాయం రైతుకు ఎలా తీసుకుని రావాలనే లక్ష్యంతోనే ఈ వర్క్‌షాప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయం రైతుకు లాభసాటిగా మార్చాలని సీఎం జగన్ నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు.భగవంతుడికి ప్రసాదం పెటా ్టలన్నా, రైతు పండించే పెట్టాలన్నారు. రైతులకు మరింత వెసులుబాటు కలిగించేలా కార్యక్రమాలను చేయాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు. బహుళ ప్రయోజనాల గిడ్డంగులు వస్తున్నాయని చెప్పారు.సహకార సంఘాలు, మార్కెట్ యార్డులు రాజకీయ పునరావాసాలుగా మారిపోకుండా డిజిటల్ విధానం తీసుకొచ్చామన్నారు.వంద దేశాలకు పైగా మన వ్యవసాయ ఉత్పత్తులు



ఎగుమతి చేసే అవకాశం ఉం దన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన యూనివర్సల్‌గా మారడానికి కారణం మన ఆంధ్ర రాష్ట్రమేనని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి అను సరణగా మీడియాతో కాకాణి పొలిటికల్ కామెంట్లు కుడా చేసారన్నారు.ఆనం వెంకట రమణారెడ్డిపై ఎవరు దాడి చేసారనేది పోలీసులు తెలుస్తారన్నారు.ఈ లోపే టీడీపీ వాళ్ళే తనతో పాటు సజ్జల పేర్లు,,ఇంకా ఎవరికి తోచిన వాళ్ళు రకరకాల పేర్లు చెప్తున్నారని మండి పడ్డారు.టీడీపీ కామెంట్లును అస్సలు పట్టించుకోవాల్సిన పట్టించుకోవాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారు. కోర్టులో దస్త్రాల చోరీ అంశంలో సీబీఐ విచారణను స్వాగతిస్తున్నామని అన్నారు. కోర్టు చోరీ విషయంలో ఏం జరిగిందో త్వరలో తేలుతుందన్నారు,అప్పుడే తాను కోర్టులో చోరీ అంశంపై వ్యాఖ్యానిస్తానన్నారు.





## రూ. వందకోట్లతో గోవిందుని ఆలయం నేడు నవీముంబైలో భూమిపూజకు సిద్ధం

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మహారాష్ట్రలోని నవీముంబై ప్రాంత భక్తులకు చేరువగా తీసుకెళ్ళడంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి భూమిపూజ జరగనుంది. సుమారు 600కోట్ల రూపాయలు విలువైన 10 ఎకరాల భూమిని మహారాష్ట్ర ప్రభుత్వం టిటిడికి అప్పగించింది. ఈ స్థలంలో దాదాపు ఆరునెలలక్రిందటే టిటిడి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల నవీముంబైలోని ఉల్వే ప్రాంతంలో కేటాయించిన స్థలానికి అనుమతులు రాలేదు. దీంతో ఎట్టకేలకు నవీముంబైలోని ఉల్వేప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ నిర్మాణానికి బుధవారం(నేడు) ముహూర్తం నిర్ణయించారు. నేటి ఉదయం 6.30గంటల నుండి 7.30గంటల మధ్య జరిగే భూమిపూజకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి హాజరవుతున్నారు. వేదమంత్రోచ్చరణల మధ్య ఆలయ అర్చకులు భూమిపూజ నిర్వహించనున్నారు. సుమారు 100కోట్ల రూపాయలతో రేమాండ్స్ కంపెనీ అధినేత గౌతమ్‌సింఘానియా ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చారు. బుధవారం ఉదయం భూమిపూజ అనంతరం వీలైనంత త్వరగా మహారాష్ట్ర భక్తులకు గోవిందుని ఆలయం నిర్మించి నిత్యసేవలు, పూజలను నిర్వహించేందుకు చూడనున్నారు.



## దేవదేవుని చెంత ఆదిపురుష్

### 16న చిత్రం విడుదలై విజయవంతంకావాలని వేడుకున్నా: నటుడు ప్రభాస్

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు ప్రభాస్ తొలిసారి రాముడి పాత్రలో నటించిన ఆదిపురుష్ చిత్రం 3డి మోషన్ టెక్నాలజీతో తెరకెక్కించడంతో ఈ చిత్రం ఈనెల 16వతేదీ ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుందని దర్శకుడు ఓంరౌత్, నటుడు ప్రభాస్ తెలిపారు. తెలుగు, తమిళం,కన్నడ, హిందీ భాషల్లో చిత్రం విడుదలవుతోంది. ఈ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్ షో మంగళవారం సాయంత్రం తిరుపతిలో జరిగింది. తిరుపతిలోని తారకరామ స్టేడియంలో అంగరంగ వైభవంగా ఆదిపురుష్ ప్రీరిలీజ్‌ఈవెంట్ లో పాల్గొనేందుకు చిత్ర బృందం తొలుత తిరుమలకు చేరుకున్నారు. వేకువజామున వెంకన్న సుప్రభాతసేవలో చిత్రబృందం మొత్తం పాల్గొన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్ దర్శకుడు ప్రశాంతవర్మ, చిత్ర బృందం తిరుమలేశుని సేవలో పాల్గొన్నారు. వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. 200మంది డ్యాన్సర్స్, సింగర్‌ఈ చిత్రంలో జైశ్రీరామ్ పాటను ఫెర్ఫామ్ చేస్తారన్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన ప్రభాస్‌ను చూసేందుకు భక్తులు,అభిమానులు పెద్దసంఖ్యలో ఆలయం ముందుకు వచ్చారు. నటుడుని చుట్టుముట్టి చూసేందుకు ఎగబడ్డారు. భద్రత సిబ్బంది, పోలీసులు అభిమానులను అదుపుచేయలేకపోయారు.చివరకు భద్రత నడుమ ప్రభాస్‌ను వాహనంలో పంపారు.

## మీరు ఢిల్లీ వెళ్లి చూడండి.. భారత్ చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం: అమెరికా


**వాషింగ్టన్, జూన్ 6:** భారత్‌లోని ప్రజాస్వామ్యానికి అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం నుంచి అద్భుతమైన ప్రశంస లభించింది. భారత్ చైతన్యవంతమై ప్రజాస్వామ్య దేశమని, ఎవరైనా సరే న్యూఢిల్లీ వెళ్లి ఈ విషయాన్ని స్వయంగా తెలుసుకోవచ్చని శ్వేతసౌధం జాతీయ భద్రతా సలహామండలి సమన్వయకర్త జాన్ కెర్బీ పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన చర్చలోనే ప్రజాస్వామ్య సంస్థల బలం ఉంటుందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. కెర్బీ మాట్లాడుతూ, చూడండి..ప్రపంచంలోనే ఎవరితోనైనా సరే ఆందోళనకరమైన విషయాలు ఉంటే వెల్లడించడానికి మేము ఎప్పుడూ సిగ్గుపడం. త్వరలో జరగబోయే పర్యటన ఇరు దేశాల సంబంధాలను మరింత లోతుగా, బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఉద్దేశించింది. మీరు చూశారుగా..ఆస్టిన్ ఇప్పటికే షంగ్రిలా సదస్సులో భారత్‌తో అమెరికా అదనపు రక్షణ సహకారానికి సంబంధించిన పలు అంశాలను ప్రకటించారు. ఇరుదేశాల వాణిజ్యంలో చాలా ఇబ్బందులున్నాయి. కానీ భారత్ క్వాడ్‌లో సభ్య దేశం.ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారత్ చాలా కీలకమైన భాగస్వామి. భారత్ ఎందుకు చాలాముఖ్యమేన నేను ఇలా చాలా ఉదాహరణలు చెప్పుకొంటూ పోగలను.ఈ సంబంధాలు మా ఇరు దేశాలకు మాత్రమే ముఖ్యమైనవి కాదు, బహుముఖంగా చాలా దశల్లో కీలకమైనవి. అందుకే ప్రధాని మోడీతో ఈ అంశాలు మొత్తం చర్చించి, బంధాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధ్యక్షుడు బైడెన్ ఎదురుచూస్తున్నారు అని వివరించారు. మరోవైపు రక్షణ రంగంలో పారిశ్రామిక సహకారాన్ని మరింత పెంపొందించుకునే దిశగా భారత్, అమెరికా తాజాగా ప్రత్యేక రోడ్‌మ్యాప్‌ను రూపొందించుకున్నాయి.

ఈ ప్రణాళికలో భాగంగా పలు మిలిటరీ ప్లాట్ ఫాంలు, హార్డ్‌వేర్‌లను సంయుక్తంగా అభివృద్ధి చేసే ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నాయి.

# సుబ్రమణ్యం స్వామికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూన్ 6 ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక నిలయంగా విరాలజిల్లుతున్న శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో భక్తి భావం వెల్లి విరుస్తుంది.పట్టణంలోని పలు ప్రాంతాల్లో సుబ్రమణ్యం స్వామి ఆలయాలు వెలిసాయి.అలాగే కుమార స్వామి కొండను విజ్ఞానగిరి అని పిలుస్తారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని వల్లిదేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'శ్రీ షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు



మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.తేరువీధిలోని ఆలయంలో పూజలనుపూజారులు ప్రసాద్,మురళిలు నిర్వహిస్తున్నారు.

## సీమ జిల్లాల్లో పలురైళ్లకు స్టాపింగ్‌ల పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, జూన్ 6 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాలోని పలు రైల్వే స్టేషన్ల మీదుగా తిరిగే వివిధ ప్రత్యేక పాసింజర్ రైళ్లకు సంబధించిన స్టాపింగ్‌లను ఈ నెల 09 నుంచి పునరుద్దరిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07655 ప్రత్యేకపాసింజర్ రైలు సర్వీసుకు ప్రసన్నాయనపల్లి, చిగిచెర్ల, తాటిచెర్ల, మలకవేముల, నల్లచెరువు, మంగళంపేట రైల్వేస్టేషన్లలో స్టాంపింగ్‌లను పునరుద్దరించారు. అలాగే గుంతకల్లు నుంచి చిక్‌జాజూరు వెళ్లే నెంబర్07586 ప్రత్యేక పాసింజర్ రైలుకు శంకర గుమ్మనూరు లోను, గుంతకల్లు-రాయచూరు-గుంతకల్లుమధ్య తిరిగే నెంబర్ 07799/07800 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు నగరూరు రైల్వే స్టేషన్ లోను, రేణిగుంట-గూడూరు-రేణిగుంటల మధ్య తిరిగే నెంబర్ 07667/66 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు యల్లకారు రైల్వే స్టేషన్‌లోనూ, బిజాపూర్-రాయచూరు-బిజాపూర్‌ల మధ్య తిరిగే నెంబర్07663/64 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు లింగేరీ, యడ్లాపూర్ రైల్వే స్టేషన్లలో ఉన్న స్టాంపింగ్‌లను పునరుద్దరించారు.


**MUNICIPAL CORPORATION::TIRUAPTI**

TheCommissioner,MunicipalCorporation,TirupatiinvitesTenderon e-Procurement platform from the "eligible contractors" for the following Works,

| IFB No | Name of the work | No of Works | ECV amount in Rupees in lakhs |
| --- | --- | --- | --- |
| IFB No.IFB.No 135 to 145/GGMP/GEN/ 23-24/To, Date:-05-2023 | Replacement of Damaged CC Drain CC Road, Providing GI Line and Replacement of Existing damaged UGD Sewer Pipeline,Drilling of Bore well | 11 Works | 101.93 |
| Total | | 11 Works | 101.93 |

* For particulars please contact Municipal Engineer during office working hours(or) see e-Procurement market place : https : // tender.apeprocurement.gov.in

Sd/-
Commissioner
Municipal Corporation, Tirupati.

వార్త

మనిషి తన చిత్తంలోని ప్రవృత్తులను నియంత్రించుకొని, తన వశంలో ఉంచుకోవడమే యోగం.

-పతంజలి

# చట్టం చుట్టమైతే అరాచకమే!

కుల, మత,వర్గ,లింగ విభేదాల్లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన పెద్దలు.ఎంతో వ్యయప్రయాసాలకు ఓర్చిసుదీర్ఘ చర్చలు, అధ్యయనాల అనంతరం రూపొందించిన మన రాజ్యాంగాన్ని నిష్పక్షపాతంగా అమలుచేస్తారనిఆశించారు. కానీ దురదృష్టవశాత్తు వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేయాల్సిన కొందరు అధికారులు,రాజకీయనేతలు ఒత్తిడికి లొంగో, దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని ఆనాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది మంది కరుడుగట్టిన నేరస్తులు,ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్ కాలర్ నేరస్తులు మద్యం సేవించి పగలురాత్రి అనకుండా రోడ్లపైకి వచ్చి ఇష్టానుసారంగా వాహనాలను నడుపుతూ అమాయకులను బలి తీసుకుంటున్న కిరాతకులు ఎందరో శిక్షలనుండి తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తుజరిపి పటిష్టంగా రికార్డులు తయారుచేసి తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల్లో నేరాలను రుజువుచేయడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినతర్వాత కొంతమేరకుశిక్షల శాతం పెరిగినా ఇంకా ఆశించిన స్థాయిలో నేరస్తులకు శిక్షలు పడడంలేదు. ఎందరో కరుడుగట్టిన నేరస్తులు సైతం స్వేచ్ఛగా బయటకు రాగలుగుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావంవల్ల దర్యాప్తు సక్రమంగా నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో కొందరు అధికారులు కేసులు వీగిపోయేలా రికార్డులు తయారు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇంకొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టులముందు నేరాన్నిరుజువు చేసేందుకు సర్వం సిద్ధం చేసినప్పుడు పాలకులే ఏకంగా కేసులను ఉపసంహరిస్తున్నారు.న్యాయస్థానాల వరకుపోకుండా మోకాలొడ్డుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ప్రభుత్వ చర్యలు సమర్థవంతంగా దర్యాప్తుచేసే అధికారుల్లో నిస్పృహ పెంచుతున్నది. దీనికితోడు ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలు కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారులవాదన కూడా సమంజసమే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చట్టాలకు ఎన్నోసవరణలు చేశాం, చేసుకుంటూనే ఉన్నాం. కానీ ఐపిసి,సిఆర్‌పిసి చట్టాల విషయంలో సమగ్రంగా అధ్యయనం చేసి నేటి పరిస్థితులకు అనుగుణంగా తీర్చిదిద్దలేకపోతున్నారు. అప్పుడప్పుడు సమీక్షలు,చర్యలు జరుగుతూనే ఉన్నాయి. అయితే ఉన్న చట్టాలను, నిబంధనలను ఏ మేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక, పేద అని తేడాలేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించ గలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసుస్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆర్థిక, అంగ,రాజకీయ బలం ఉంటే ఎలాంటి నేరాల నుంచి అయినా తప్పించుకోవచ్చనే నమ్మకం రానురాను పెరిగిపోతుండడం దురదృష్టకరం.అందుకే పట్టపగలు వందలాది మంది ప్రజలు చూస్తుండగా హత్యలు చేయడానికి వెనుకాడడంలేదు. దేశవ్యాప్తంగా ఇలాంటి నేరాలకు అదుపు లేకుండాపోతున్నది.మరొకపక్క మాదకద్రవ్యాల వ్యాపారం ఊహించని విధంగా విస్తరించిపోతున్నది. ఈ మాదకద్రవ్యాల వినియోగంలో ముఖ్యంగా యువతలో నేరస్వభావం పెరిగిపోతున్నది. హత్యలకు,అత్యాచారాలకు అంతే లేకుండాపోతున్నది. అసలు ఆ మత్తులోవారు ఏంచేస్తున్నారో వారికే తెలియడం లేదు. అలాని ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. కేసులు పెడుతున్నారు.అరెస్టులు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. ఇవి ఆగడం లేదు. జైళ్లకు వెళ్లినవారు తిరిగి వచ్చి రెట్టింపు స్థాయిలో అదే వ్యాపారం చేస్తున్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ మాదకద్రవ్యాలు, గంజాయి పట్టుబడుతున్నదంటే ఏస్థాయిలో జరుగుతున్నదో అర్థంచేసుకోవచ్చు.ఇక గంజాయి సాగు యేడాదియేడాదికి విస్తరించిపోతున్నది.అసలు గంజాయి సాగుచేయకూడదనే విషయం తమకు తెలియదని,ఈ ఒక్కసారి తాముచేసిన గంజాయి పంటను ధ్వంసం చేయవద్దని ఎక్సైజ్ అధికారులపై గిరిజనులు తిరగబడుతున్న సంఘటనలు విస్మయం కలిగిస్తున్నాయి. ఆ అమాయకగిరిజనులు పాత్రధారులే. వారి వెనుక ఉన్న సూత్రధారులను బయటకు లాగలేకపోతున్నారు.చట్టంలో ఉన్న లోపాలే ఉపయోగ పడుతున్నాయనే వాదనను కొట్టివేయలేం.ఇక దేశంలో అనేక భోగస్ ఫైనాన్స్ కంపెనీలు, చిట్‌ఫండ్‌లుపెట్టి కోట్లాది రూపాయలు అమాయకుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయంచేసేవారు లేక బాధితులవేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడాఉన్నాయి. దేశవ్యాప్తంగా గతపదేళ్లలో ఎన్నివేలకోట్లరూపాయలు ఫైనాన్స్ కంపెనీలు ప్రజలను మోసంచేసి దోచుకున్నాయో లెక్కకు అందదు.ఇందులో రికవరీమాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతంమందిపై కూడా చర్యలుతీసుకున్న దాఖలాలు లేవు.ఇరవైఐదు లక్షలరూపాయల నుండి ఐదారు వందల కోట్లరూపాయలవరకు మోసంచేసిన ఫైనాన్స్ కంపెనీల యాజమాన్యాలపై చర్యలుతీసుకోవడంలో, నిందితులను పట్టుకొని న్యాయస్థానాలముందు నిలబెట్టి నేరాన్ని రుజువుచేసి బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నారు.నేరాలు పెరుగుతున్నా ఆస్థాయిలో నేరస్తులకు శిక్షలుపడడం లేదనే విషయం రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. నేరాలకు పాల్పడితే ఎంతటిపెద్దవారైనా శిక్షలనుంచి తప్పించుకోలేని పరిస్థితులను కల్పించాలి.అటు డబ్బుకానీ, ఇటు పలుకుబడికానీ, రాజకీయ అండకానీ తమను రక్షించలేవనే భయం కలిగిన నాడే నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.

వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే, పోరాడేది, మరణించేది మాత్రం యువకులే.



హెర్బర్ట్ హూవర్

అణుయుద్ధంలో విజయం సాధించాలంటే ఒక్కటే మార్గం. అసలు యుద్ధమే ఆరంభం కాకుండా చూడాలి.



బ్రాడ్లీ ఓమర్ నెల్సన్

## ప్రజావాక్కు



### ఆర్‌టిసి పరిస్థితి ఆగమేనా?

తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ మనుగడ ప్రశ్నార్థకమేనా. పదేళ్ల సొంత రాష్ట్రంలో సంస్థకి ఒరిగింది ఏమిటి? ఆర్‌టిసి కార్మికుల పాత్ర లేనిదే తెలంగాణ కల సాకారం అయ్యేదా అంటే ఉద్యమంలో పాల్గొన్న గడ్డిపోసని అడిగినా నిజం నిప్పులా చెప్తుంది. ఆర్‌టిసి కార్మికుల సమ్మెతోనే కదా ప్రజాజీవనం స్తంభించింది, కేంద్రానికి కనువిప్పు కలిగింది. ఉద్యమం తారాస్థాయికి చేరుకుంది. మరి ప్రభుత్వానికి ఎందుకు కనువిప్పు కలగడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇస్తాఅన్నమాట మర్చిపోయినట్టున్నారు అధికారులు. 2015లో ఇచ్చిన 44 శాతం ఫిట్మెంట్‌ను ఇంకెన్ని రోజులు సాకుగా చూపిస్తారు. నాలుగేళ్లకు ఒకసారి జరగాల్సిన వేతన సవరణ ఎందుకు అమల్లోకి రావట్లేదు. రెండు పిఆర్‌సిలు బాకీపడి ఉన్నాయి. వాటి కోసం కళ్ల కాయలు కాసేలా ఎదురుచూస్తున్న కార్మికులగోడుప్రభుత్వాలకు అర్థమయ్యేదెలా? యూనియన్లను నిర్వీర్యం చేసి వెల్ఫేర్ కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేసిందన్నది వాస్తవమనే చెప్పాలి.

-శ్రీకాంత్ చెర్వుగట్టు, తిరుపతి

### బిజెపితో ప్యాకేజీ అనగలరా?

ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని తెలుగుదేశం పార్టీతో పొత్తుకు సిద్ధపడుతున్న జనసేనఅధినేత చంద్రబాబుకు అమ్ముడుపోయారని, ప్యాకేజీ స్టార్ అని వైకాపా నేతలు వెకిలి వ్యాఖ్యలు చేస్తున్నారు.మరి జనసేన ఇప్పటికే బిజెపితో కలిసి ప్రయాణం చేస్తున్నవైనం అందరికీతెలుసు. ఈ వైకాపా నేతలు పవన్‌కళ్యాణ్ బిజెపికి అమ్ముడుపోయాడని వ్యాఖ్యానించగలరా? ముఖ్యమంత్రి గారు తరచూ కేంద్రహోంమంత్రిగారిని కలవడం ఎందుకో ప్రజలకు తెలియదా? విపక్షాలు ఏకమైతే తమకు ఓటమి తప్పదన్న భయంతో వైకాపా దిగజారుడు విమర్శలకు తెరతీసింది. ప్రజాబలం లేనప్పుడు సర్దుబాట్లు తప్పవు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మహా విషాదం మళ్లీ జరగరాదు

ఒడిశాలో మూడు రైళ్ల ఢీకొనడం పెను ప్రమాదంలో 275 మందిమృతి చెందడం, 900మంది గాయాలపాలవ్వడం తీవ్ర విషాదకరం. ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న పెద్ద వ్యవస్థలో ఇలాంటిఘోరం చోటు చేసుకోవడం అనూహ్యం. ఈ దశాబ్దకాలంలో జరిగిన రైలు ప్రమాదాల్లో ఇదే తీవ్రమైనది. ఈ దుర్ఘటన వెనుక మానవ తప్పిదమా, కుట్రఫలితమా అన్నది తేల్చడానికి ప్రభుత్వం ఎంక్వయిరీ వేసింది. కారణమేదైనా ఒక భద్రతా వైఫల్యం ఖరీదు 275 మంది ప్రాణాలు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### టోల్ పన్నుల పెంపు!

దేశంలో రోడ్ల నిర్మించినందుకు తిరిగి రావలసిన పెట్టుబడిని లాభంతో సహా రాబట్టుకోవడానికి టోల్ పన్నులను వసూలు చేసే విధానంలో భాగంగా వాహనాల నుండి టోల్ పన్ను వసూలు చేస్తున్నాయి. అయితే ఈ జులై నుండి దేశంలో అన్ని టోల్‌ప్లాజాలరుసుము 20శాతం పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయం అసమంజసంగా వుంది. ఇందువలన అన్ని వాహన సర్వీసుల ధరలుపెరిగి పేద,మధ్య తరగతిప్రజలపై ఆర్థికభారం పడుతుంది. వాస్తవానికి రోడ్ల, మౌలిక సదుపాయాల అభివృద్ధి సెస్ పేరుతో ప్రతిలీటర్ పెట్రోల్‌పైన రూ.5, ప్రతి లీటరు డీజిల్‌పైన రూ.2 అదనంగా వసూలు చేస్తున్నారు. మౌలిక వసతుల అభివృద్ధి సెస్ వసూలు చేసిన తర్వాత మరలా టోల్‌పన్ను వసూలు చేయడం ఏ విధంగా న్యాయమో అర్థంకావడం లేదు. ఎన్ని సంవత్సరాలు లాభంతో కూడిన పెట్టుబడిని టోల్ పన్ను ద్వారా తిరిగి వసూలు చేసుకోవాలి అన్న అంచనా వేసి టోల్ ఛార్జీలు నిర్ణయించాలి. నిర్దిష్ట కాలపరిమితి తర్వాత టోల్‌పన్ను వసూళ్లను నిలిపివేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆదేశాలతో సరి?

ఇక నుంచి ప్రతి సంవత్సరం మూడు నెలలు భూసార పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రిగారు మూడునెలల క్రితం ఆదేశించారు.అయినా రాష్ట్రంలో ఎక్కడా భూసార పరీక్షలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. ఈభూసార పరీక్షలు గత ప్రభుత్వంలో యేటా క్రమంతప్పకుండా నిర్వహించేవారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవారు. వాస్తవం చెప్పాలంటే గత నాలుగు సంవత్సరాల నుంచి నామమాత్రంగా కూడా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. సిబ్బందికొరత, ప్రయోగశాలల్లో సదుపాయాలు మృగ్యం.ఇవేమీ సమీక్షించకుండా ఊరికే ఆదేశాలు ఇస్తే ప్రయోజనం లేదు. అధికారులు ముఖ్యమంత్రి మెప్పు కోసం లెక్కలుచెప్పడంతప్పవాస్తవాలు భిన్నంగా ఉంటున్నాయి.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### ఎన్నికల హడావిడి

రాష్ట్రంలో ఎన్నికలు ఇప్పుడే అన్నట్లుగా ఎన్నికల వేడి, వాతావరణం ఊపందుకుంటున్నాయి. రాష్ట్రరాజకీయ పార్టీ అధ్యక్షులు వారి వారి పార్టీలలో అభ్యర్థుల ఎంపిక కోసం వివిధ రకాలైన సర్వేలునిర్వహించడం జరుగుతుంది. రాబోయే ఎన్నికల కోసం పార్టీ తరపున అభ్యర్థి నిలబెట్టడం కోసం ప్రజల అభిప్రాయం కార్యకర్తల సూచనలు, సలహాలు, అభ్యర్థి సెలక్షన్ కోసం పార్టీ ముఖ్య నాయకులు అధిష్టానం ఆశీర్వాదం కోసం పేర్లుపంపడం జరుగుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పోషకాహారలోపం వ్యాధులకు మూలం!

**పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడీ ఆహారభద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజా స్వామ్యవ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవడంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలోవాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకుపోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి,మాటల్లోకాకుండా ఆచరణతో కూడిన ఆహారభద్రత పరిష్కారానికి పూనుకోవాలి. ఆదే జాతీయ ప్రయోజనాలకు, జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.**



రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని మొట్టమొదటి సారిగా 2019లో ఘనంగా జరుపుకున్నారు. 'ది ఫ్యూచర్ ఆఫ్ ఫుడ్ సెఫ్టీ' అనే నినాదంతో జెనీవాలో అడిస్ అబాబా కాన్ఫరెన్స్‌లో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలంటూ పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆహార భద్రతపై మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ యేడాది కూడా ఈ దినోత్సవాన్ని సరికొత్త థీమ్‌తో ఘనంగా నిర్వహించనున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. ఆహార భద్రత అనేది ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారులు మధ్య భాగస్వామ్య బాధ్యత. అంతేకాదు మనం తీసుకునే ఆహారం సురక్షితమైనదేనా అని నిర్ధారించడంలో రైతు నుంచి కూలివరకు ప్రతిఒక్కరి పాత్ర ఉంది. ఆహార భద్రత కోసం తగు చర్యలు తీసుకునేలా ప్రపంచ దేశాలను ప్రోత్సహించడం, ఆహార కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చూడడం, ప్రజలు రకరకాల వ్యాధులను ఎదుర్కొనేలా వారికి పౌష్టికరమైన ఆహారం అందుబాటులో ఉండేలా చేయడం వంటివి తమ ప్రధాన ఎజెండాగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొంది. ఈ రోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషంచాలు. కానీ ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృధా చేస్తారు. దీనికి సంబంధించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం జరుపుకుంటారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బుసంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఎసి గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా కడుపు నింపుకోవడానికి కోటి విద్యలు కూటి కొరకే అని మనపెద్దలు ఎప్పుడో చెప్పారు.ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటిస్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకంటే ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగుతామనో, లావు అయిపోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండిలేక అవస్తలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. అలాగే వ్యాధులబారిన పడకుండా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ఆహారం కలుషితమయ్యేందుకు, తద్వారా అనారోగ్యం కలిగేందుకు బ్యాక్టీరియా, వైరస్, పరాన్నజీవులు కారణం. అధిక మోతాదులో వాడే రసాయనిక ఎరువులు, నిల్వ చేసేందుకు, రుచి కల్పించేందుకు ఉపయోగించే రసాయనాలు కూడా చేటు చేసేవే.



ఎలాంటి జబ్బుల బారినపడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి.పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదంపప్పు, వాల్‌నట్స్ వంటివి ప్రతిరోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400 గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది.రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు,చెక్కర, ఉప్పు, వాడకాన్ని చాలా తక్కువ వాడటం ఉత్తమం. 50 శాతం కేలరీలు అందిస్తున్న పంటలు ఎనిమిది రకాలు ఉన్నాయి.బార్లీ,బీన్స్, వేరుశనగ, మొక్కజొన్న, వరి, జొన్న ,గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగంగా చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బాపాలను అలవాటు చేస్తే అప్పటి నుంచే వారిలో పోషకాహారం లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతోపాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడం. ఇలా ఎన్నోకారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటులోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాల వల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 70 శాతం దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోనే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది.భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంటభూములలో పప్పుధాన్యాలు, తదితర ఆహారధాన్యాలతో విలసిల్లింది.ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, ఎన్నో పంచవర్షప్రణాళికలు ప్రవేశపెట్టినా ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనర్లు కావడానికి ఉపయోగపడ్డాయి తప్ప సగటు మనిషి ఆకలి తీర్చడంలో విఫలమయ్యాయి. దేశస్థూల జాతీయాదాయం చూపించంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతోపాటు జాతులకు ఆహార భద్రత కల్పించడంలోవిఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడీ ఆహారభద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజా స్వామ్యవ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవడంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలోవాణిజ్య పంటలను ప్రోత్సహించింది.ప్రపంచవేదికల్లో గొప్పలకుపోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి,మాటల్లోకాకుండా ఆచరణతో కూడిన ఆహారభద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు, జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.●

# రైల్వేలో టెక్నాలజీ సరే.. భద్రత కూడా ముఖ్యమే

డి.రాంబాబు

రోడ్డు, రైలు, ఆకాశమార్గం ఈ మూడింటిలో ఏది సేఫ్ జర్నీ అంటే అందరూ రైలు ప్రయాణమే సురక్షితమని చెబుతారు. బొగ్గుతో నడిచే స్థాయి నుంచి బుల్లెట్ వేగంతో దూసుకుపోయే వేగంతో మన దేశ రైల్వేరంగం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంది. టెక్నాలజీలో ఇతర దేశాలతోపాటు సమానంగా ఎదిగినా, ఇదే సమయంలో ప్రయాణికుల భద్రత (సేఫ్టీ)కి ఉన్న ప్రాధాన్యతపై ఇప్పుడు సర్వత్రా సందేహాలు, అనుమానాలు, ఆందోళనలు మొదలవుతున్నాయి. ఎందుకంటే జూన్ 2 శుక్రవారం సాయంత్రం ఒడిశాలో (బాలాసోర్)లో జరిగిన రైలు ప్రమాదం మనదేశ చరిత్రలోనే అత్యంత ప్రమాదకరమని, తీవ్ర విషాద సంఘటనని తెలుస్తోంది. చిన్న ప్రమాదం జరిగితేనే దాని వెనుక ఉన్న కోణాల గురించి ఆలోచనలు, అభిప్రాయాలు రేకెత్తుతాయి.కానీ ఒడిశా రైలు దుర్ఘటనలో మృతుల సంఖ్య 300పైనే ఉండటం కలవరపాటుకు గురిచేస్తోంది.సంఘటనపై రైల్వేశాఖ సమగ్ర దర్యాప్తుజరిపి నివేదికలు తప్పక అందచేస్తోంది. కానీ ఎవరూ తీర్చలేని, పూడ్చలేని భారీ ప్రమాదమనే చెప్పాలి. ఏదేమైనా ఒక చిన్న తప్పిదంవల్లే భారీ ప్రమాదం జరిగిందని చెప్పాలి. టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందిన తరుణంలో ఇటువంటి భారీ నష్టం సంభవించడం ఎవరికీ మింగుడుపడడం లేదు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ మెయిన్ లైన్‌లో సిగ్నల్ ఉండగా, లూప్‌లైన్‌లోకి దూసుకుపోయి ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఆ సమయంలో గూడ్స్ రైలు అక్కడ ఎందుకు ఉంది? గతంలో రైల్వేశాఖ చేసిన ప్రకటనకు ఈ ప్రమాదానికి పొంతనలేదనే చెప్పాలి. ఎందుకంటే ఒకే లైన్‌లో కొంత పరిధిలో పొరపాటును రెండు రైళ్లువస్తే వాటికవే ఆగిపోతాయని గతంలో రైల్వేశాఖా మంత్రి కూడా ప్రకటించారు. కానీ గూడ్స్



ట్రైన్ ఆగివున్న లూప్ లైన్‌లోకి అతివేగంగా వెళ్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఎందుకు వెళ్లింది? ఈ ప్రమాదంలో పక్క ట్రాక్‌పై కోరమండల్ రైలు భోగీలు పడినప్పుడు ఆ ట్రాక్‌పై వస్తున్న బెంగళూరు, హౌరా ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురికావడం వల్ల మరింత నష్టం చేకూరింది. కనీసం హౌరా ఎక్స్‌ప్రెస్ ట్రైన్ రాకుండా నిరోధించడంలో కూడా వ్యవస్థ విఫలమైందా? అనే సందేహాలు వినబడుతున్నాయి. రూ.వందల కోట్ల వ్యయంతో టెక్నాలజీని అభివృద్ధి చేస్తే ఈ ప్రమాదంలో కూడా మృతులు, గాయపడిన వారి సంఖ్య వందల్లోనే ఉండడం విచారకరం. ఏదేమైనా టెక్నాలజీకి ప్రాధాన్యత ఇచ్చినప్పుడు ప్రయాణీకుల భద్రతకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పాలి. రైలు ప్రయాణీకుల్లో మరింత ఆత్మస్థైర్యం పెరిగేలా, భవిష్యత్‌లో ఇటువంటి దురదృష్టకమైన సంఘటనలు జరగకుండా టెక్నాలజీని వినియోగించుకోవాలని విజ్ఞులు సూచిస్తున్నారు. ఒడిశా ప్రమాదం మానవ తప్పిదమా? కాదా అనేది విచారణలో తేలుతుంది. ఘటన జరిగిన 24 గంటల్లో ప్రధాని మోడీ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించడం వల్ల క్షతగాత్రులకు మరింత మేలైన వైద్యసేవలు జరుగుతాయనే చెప్పాలి. ఇందులో ప్రభుత్వాలు ఎంత పరిహారం బాధిత కుటుంబాలకు ఇచ్చినా పోయిన ప్రాణాలను వెలకట్ట లేం. కాకపోతే రైలు ప్రయాణం సురక్షితమే అనే నమ్మకాన్ని తీసుకువచ్చే టెక్నాలజీ వినియోగంలో ఉండాలన్నది ప్రయాణికుడి అభిప్రాయం. భారతదేశాన్నే కాదు యావత్ ప్రపంచాన్ని కూడా కదిలించిన ఈ సంఘటనలో గాయపడిన బాధితులను ఆదుకోవాలి. ఈ ప్రమాదానికి రాష్ట్ర ప్రభుత్వాలే కాదు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి చనిపోయిన వారందరికీ నష్టపరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలి. అదే విధంగా ప్రమాదంలో గాయపడిన వారందరికి వైద్యఖర్చులను ప్రభుత్వమే భరించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆయా రాష్ట్రాల మృతుల బాధితుల కుటుంబాలను ఆదుకోవాలి. ●

# రాజకీయాల్లో చేనేతవర్గాలకు చోటులేదా?



శిరందాసు నాగార్జున రావు

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత వర్గాల ఐక్యతకు తోడు రాజకీయ మార్పుల నేపథ్యంలో ఆ వర్గాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం మూడు లక్షల మంది ప్రత్యక్షంగా, 8 లక్షల మంది పరోక్షంగా చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్రంలో పద్మశాలీయులతోపాటు 19 చేనేత కులాలకు చెందిన వారు 75 లక్షలకుపైగా ఉన్నారు. వ్యవసాయం తరువాత అతి ఎక్కువ మందికి ఉపాధి కల్పించేది చేనేత రంగం. అయినా వారికి చట్టసభలలో తగిన స్థానం కరువైంది. జనాభా ప్రాతిపదికన వారికి కనీసం 20 శాసన సభస్థానాలు దక్కాలి. రాష్ట్రంలోని 175 మంది శాసన సభ్యుల్లో చేనేత కులాల నుంచి ఒక్కరు కూడా లేరు. రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన కులాలవారే పోటీపడడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. శతాబ్దాలుగా చేనేతకు, చేనేత కులాలకు ప్రసిద్ధి చెందిన మంగళగిరి శాసనసభా స్థానం నుంచి కూడా గత ఎన్నికల్లో ఆ రెండు కులాలవారే పోటీపడ్డారు. కర్నూలు నుంచి డాక్టర్ శింగరి సంజీవ్‌కుమార్ ఒక్కరే లోక్‌సభ సభ్యులుగా ఎన్నికయ్యారు. అంటే చేనేత వర్గాలకు ఎంత అన్యాయం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. దానికి ప్రధాన కారణం చేనేత కులాల మధ్య ఐక్యత లేకపోవడం, నాయకత్వం లోపం. ఈ కులాల నుంచి ముఖ్యంగా చేనేత వృత్తికి చెందినవారు ఎమ్మెల్యేలుగా లేకపోవడంతో చేనేతపై అవగాహనలేని ఇతర కులాల వారు చేనేతశాఖా మంత్రులు అవుతున్నారు. అందువల్ల చేనేత రంగం అభివృద్ధి కుంటుపడుతోంది. చేనేత కులాల వారు, చేనేత కార్మికులు ఆర్థికంగా, వృత్తిపరంగా అభివృద్ధి చెందడానికి అవకాశం లేకుండాపోయింది. చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టేవారులేరు. వారి సమస్యలను ఇతర కులాలు, వృత్తులకు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల ద్వారా పరిష్కరించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వీరి సమస్యల పరిష్కారం పట్ల వారు ఆసక్తి చూపించే అవకాశాలు చాలా తక్కువ. చేనేత వృత్తికి సంబంధించిన నూలు, సిల్క్ రంగులు, రసాయనాలు ముడిసరుకులు వంటి వాటి ధరలు, చేనేత ఉత్పత్తులు, అమ్మకాలు ఎగుమతులు, పన్నులు సబ్సిడీలు, సౌకర్యాలు, వంటి సమస్యలు తెలుసుకోవడానికి వారికి సమయం ఉండదు. ఈకారణంగా కూడా చేనేత సమస్యలు రోజురోజుకు పేరుకుపోతున్నాయి. ఈ రంగం నుంచి రాజకీయంగా నాయకత్వం లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. అతి కొద్దిమంది మాత్రమే ఈ రంగం నుంచి రాజకీయంగా ఎదిగారు. రాజకీయ, అధికార భాగస్వామ్యం కోసం చేనేత వర్గాల బలం ఇంకా పెరగవలసి ఉంది. ఆ విషయాన్ని చేనేత కులాలు గుర్తించాయి. అందరినీ ఏకం చేసి ఒక్కతాటిపైకి తీసుకురావడానికి చేనేత సంఘాలు ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్రంలో పద్మశాలి, దేవాంగ, జాంధ్ర, పట్టుశాలి, సాలి, స్వకులశాలి, కురిమిసెట్టిశాలి, సేనాపతులు, కైకాల, కర్ణభక్తులు, తొగలశలీలు,



తొగుల వీరక్షత్రియ, కరికాల భక్తులు, సాధనాసూరులు, అచ్చుకట్లవాళ్లు, దూదేకుల , కైనాల, కుర్ని, ఖత్రి, నీలి, నీలకంఠి, కోష్ఠి, నక్కల, పట్కార్, కైకోలన్, సెంగుండం, సెంగుంతర్, సాలివన్, నెస్సి మొదలైన దాదాపు 19కులాల వారు ఉన్నారు. ఈ కులాల్లో అధిక కులాలు అత్యంత వెనుకబడిన కులాల జాబితాలో ఉన్నాయి. కొన్నికులాల వారి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. రాజకీయ నాయకులు పెద్దగా వారిపట్ల దయచూపరు. కొంత మంది ఉన్నతాధికారులు వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంటారు. చేనేత నేతలు ప్రగడ కోటయ్య, దామర్ల రమాకాంతరావు, కొండాలక్ష్మణ్ బాపూజీ, పుచ్చల సత్యనారాయణ, గోలి వీరాంజనేయులు వంట వారి తర్వాత ఈ రంగం కోసం పోరాడే నేతలు తగ్గిపోయారు. ఎపిలో ప్రస్తుతం ఉన్న నేతలలో కొందరికి చేనేత రంగంతో నేరుగా సంబంధం లేదు. ముఖ్యంగా చేనేత వృత్తి, కార్మికుల సమస్యల పట్ల అవగాహన కలిగిన, పోరాట సామర్థ్యం కలిగినవారు తక్కువ మంది ఉన్నారు. చేనేత వర్గాల తరపున బలంగా పోరాడే వారిసంఖ్య ఇంకా పెరగవలసి అవసరం ఉంది. చేనేత వర్గాల నుంచి ఒక్కరు కూడా ప్రజాప్రతినిధిగా గెలవకపోతే ఏ ప్రభుత్వంలో కూడా మంత్రి పదవి ఇచ్చే అవకాశం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా చేయగలిగింది ఏమీలేదు. చేనేత కులాల వారికి పరిస్థితి పూర్తిగా అర్థమైంది. తమ కులాల నుంచి శాసనసభ్యులను గెలిపించుకోకపోతే పరిస్థితి ఇంకా దిగజారుతుందని వారు గ్రహించారు. ఈ నేపథ్యంలో చేనేత కుల సంఘాలు పునరేకీకరణ అవసరాన్ని గుర్తించాయి. గతంలో క్రియాశీలకంగా ఉన్న వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్‌తోపాటు ఇతర చేనేత కుల సంఘాలను బలోపేతం చేయడం ద్వారా రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రాజకీయాలకు అతీతంగా కలసి పనిచేయాలని తీర్మానించారు. అన్నిచేనేత కులాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి రాజకీయ అధికారంలో భాగం చేజిక్కించుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. రాష్ట్రంలోని దాదాపు 35 చేనేత సంఘాలను కలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికి తోడు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయపార్టీలు వైసీపీ, టిడిపి కూడా చేనేత వర్గాలను, వారి ఓట్ల శాతాన్ని గుర్తించాయి. దాంతో గత ఎన్నికల్లో వైసిపి టికెట్ కేటాయించడంతో డాక్టర్ శింగరి సంజీవ్ కుమార్ కర్నూలు నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. మురుగుడు హనుమంతరావు, పోతుల సునీతలను వైసీపీ శాసనమండలి సభ్యులుగా చేసింది. అలాగే చిల్లపల్లి మోహనరావుని, ఆ తర్వాత గంజి చిరంజీవిని ఆప్కో ఛైర్మన్లుగా చేసింది.మరోపక్క పంచుమర్తి అనురాధను శాసనమండలి సభ్యురాలిగా టిడిపి గెలిపించుకుంది. రాష్ట్రంలో 45 శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపు, ఓటములు నిర్ణయించగల స్థితిలో చేనేత కులాల వారు ఉన్నారు. ఈ పరిస్థితులను గమనించి 2024 ఎన్నికల్లో ఇరుపార్టీలు పోటీపడి మరీ చేనేత వర్గాలకు టికెట్లు ఇచ్చే అవకాశంఉంది. ఎవరికి వారు చేనేత వర్గాలను తమవైపునకు తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా ఎదగాలన్న ప్రయత్నంలో చేనేత కులాలవారు ఉన్నారు. కాగా 15 శాసనసభ, 5 లోక్‌సభ స్థానాలను కేటాయించాలని వారు రాజకీయపార్టీలను డిమాండ్ చేయాలని నిర్ణయించుకుంటున్నట్లు తెలుస్తోంది. చేనేత వర్గాలు, కులాలు, సంఘాల ఐక్యతను కొనసాగిస్తూ, ఎన్నికలలో పోటీ చేసే చేనేత కులాల వారికి పార్టీలతో సంబంధం లేకుండా సంపూర్ణ మద్దతు పలకడానికి, ఆర్థికసహాయం అందించడానికి కూడా ఆయా సంఘాలు సిద్ధంగా ఉన్నాయి. ●

గుంటూరు వార్త

# సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**క్రోసూరు, జూన్ 6 ప్రభాతవార్త :** ఈ నెల 12న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పెదకూరపాడు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. జగనన్న విద్యాకానుక కిట్లను విడుదల చేయనున్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో రూ.217 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేయనున్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పర్యటన దృష్ట్యా స్థల పరిశీలన, ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావులు పరిశీలించారు. ముఖ్యమంత్రి సందర్శించనున్న మోడల్‌స్కూల్‌లో తరగతి గదులు పరిశీలించారు. బహిరంగ సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అక్కడ చేయవలసిన ఏర్పాట్ల గురించి వివిధశాఖల అధికారులతో చర్చించారు. ఆర్అండ్‌బి, పంచాయితీరాజ్, సమగ్ర శిక్షణ, ఎడ్యుకేషన్, సాంఘిక సంక్షేమశాఖ అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

# 9న సిఎంచే 'క్లీన్ ఆంధ్రప్రదేశ్' ఆటోలకు పచ్చజెండా

**-తాడేపల్లిలో ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి సురేష్**

**గుంటూరు, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'క్లీన్ ఆంధ్రప్రదేశ్' (క్లాప్) కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి జూన్ 8న 26జిల్లాలకు సంబంధించి 516 ఆటోలకు జెండా ఊపి ప్రారంభించనున్నందున అక్కడి ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, గుంటూరు మేయర్ కావటి మనోహరనాయుడు,తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలిసి పరిశీలించారు. సిఎం కార్యక్రమానికి సంబంధించి సభాస్థలి ఏర్పాట్లు, బారికేడ్లు, వాహనాల పార్కింగ్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లపై అధికారులతో మంత్రి సురేష్ చర్చించి తగిన సూచనలు జారీ చేశారు. డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డిపిఓ కేశవరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించి మంత్రి ఆదిమూలపు సురేష్

# రేపటి నుండి నగరంలో చెత్త సేకరణకు ఈ-ఆటోలు

**విజయవాడ కార్పొరేషన్, జూన్ 6, ప్రభాతవార్త** క్లీన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఇంటింటి చెత్త సేకరణ కోసం ఈ-ఆటోలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గురువారం ప్రారంభించనున్నారని రాష్ట్ర పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటి చెత్తను తడిపొడిగా,వేరుగా సేకరణ చేయడానికి 516 ఈ-ఆటోలను ప్రభుత్వం అందించిందని,ఈ-ఆటోలను ముఖ్యమంత్రి గురువారం ఉదయం 9 గంటలకు తమ క్యాంప్ కార్యాలయం వద్ద ప్రారంభిస్తారని ఆమె తెలిపారు.శుక్రవారం నుండి ఆయా నగరపాలక సంస్థలు,మున్సిపాలిటీల వార్డ్ సచివాలయాల వారీగా ఈ-ఆటోలు అందుబాటులోకి వస్తాయని, తద్వారా మెరుగైన ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం చేయడానికి అవకాశం కల్గుతుందన్నారు. ఇప్పటికే ప్రజారోగ్య కార్మికులకు దశల వారీగా ఆటోల డ్రైవింగ్‌కు శిక్షణనిచ్చామన్నారు. ఈ-ఆటోల ప్రారంభోత్సవ కార్యక్రమ నిర్వహణకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి,సిడిఎంఏ జిల్లా కలెక్టర్,విజయవాడ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, మంగళగిరి-తాడేపల్లి కమీషన్లకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

# పల్నాట పులి భయం

**గురజాలలో చిరుతపులి సంచారం**

**గతంలో రెండు పులులు గుర్తింపు**

**అప్రమత్తంగా ఉండాలంటూ అధికారుల ఆదేశాలు**

**గురజాల, జూన్ 6 ప్రభాతవార్త:** పల్నాటి ప్రజలను పులి భయం వేధిస్తోంది.. అటవీ ప్రాంతంలో నుంచి పులులు జనావాసాల్లోకి వస్తున్నాయి.. ఫారెస్ట్ సమీప ప్రాంతాల వాసులు ప్రాణాలను గుప్పిట పెట్టుకొని జీవిస్తున్నారు.. నెల రోజుల క్రితం దుర్గి, కారంపూడి మండలాల పరిధిలో రెండు పులుల సంచారం మరువక మునుపే తాజాగా గురజాల పట్టణంలో చిరుతపులి సంచారం కలకలం రేపింది.. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నప్పటికీ ప్రజలను మాత్రం భయం వీడడం లేదు.. రాత్రయిందంటే ఇంటి నుంచి కాలు బయటపెట్టేందుకు జంకుతున్నారు.. అటవీ శాఖాధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..

**కలవరపెడుతున్న చిరుతపులి సంచారం**

గురజాల పట్టణంలోని మాదుగుల రోడ్డు వద్ద జియో (మొబైల్) కంపెనీ సెల్ టవర్ ఉంది. ఇక్కడ ఆ కంపెనీ అధికారులు సీసీ టీవీని ఏర్పాటు చేశారు. ఈ సీసీ టీవీ పుటేజీలో చిరుతపులి సంచారం నమోదు కావడంతో జీవీ కంపెనీ ప్రతినిధులు ఈ సమాచారాన్ని పట్టణ పోలీసులకు చేరవేశారు. సోమవారం రాత్రి పట్టణ పోలీసులు, అటవీ శాఖాధికారులు ఆ ప్రదేశానికి చేరుకొని పరిశీలించారు. అక్కడ లభ్యమైన పాదముద్రలను బట్టి నాలుగేళ్ల చిరుతపులిగా నిర్ధారించారు. కాగా సీసీటీవీ పుటేజీలో లభ్యమైన చిరుతపులితోపాటు మరో చిరుతపులి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. కాగా ఇదే ప్రదేశంలో పంది గాయాలతో చనిపోయి ఉండడాన్ని గుర్తించి చిరుతపులి చంపి ఉంటుందని బావిస్తున్నారు. చిరుతపులి ఆనవాళ్లను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు అటవీశాఖాధికారి వెంకటేశ్వరరావు చెప్పారు. ఈ ప్రదేశంలో ఆరు సీసీ కెమెరాలను అమర్చనున్నట్లు తెలిపారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



చిరుతపులి

**గతంలోనూ..**

సుమారు నెల రోజుల కిందట దుర్గి మండలంలో రెండు పులుల సంచారం పల్నాట కలకలం రేపింది. ఇవి అటవీ ప్రాంతం గుండా సమీప గ్రామమైన కాకిరాలకు చేరుకున్నారు. అక్కడ ఓ ఆవును కూడా చంపాయి. ఇదే మండలంలో నాలుగైదు రోజులపాటు సంచరించిన పులులు అటు పిమ్మట కారంపూడి మండలానికి చేరుకున్నాయి. ఆ తరువాత కొద్ది రోజులకు అటవీ ప్రాంతంలోకి చేరుకొని ఉంటాయని అధికారులు తెలపడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం గురజాలలో చిరుతపులి సంచారం జరగడంతో మరలా ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రాత్రి వేళ బయటకు రావాలంటే భయకంపితులవుతున్నారు. ఇప్పటి వరకు ఇవి ప్రజలపై దాడి చేయకపోవడం అదృష్టమనే చెప్పాలి. పరిస్థితి విషమించక మునుపే అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



సీసీ టీవీ పుటేజీలో నమోదైన పులి సంచారం

**అప్రమత్తంగా ఉండాలి**

పులులు సంచరిస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. రాత్రి వేళ ఒంటరిగా అటవీ ప్రాంతాలవైపు వెళ్లవద్దన్నారు. జీవాలు, పశువుల కాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని, మేత కొరకు అటవీ ప్రాంతానికి వెళ్లవద్దని ఆదేశిస్తున్నారు. గ్రామాల్లో ఆరుబయట నిద్రించడం కూడా ప్రమాదమని చెబుతున్నారు. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలుపుతున్నారు.

# తడిసిన ధాన్యాన్ని మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**చిలకలూరిపేట, జూన్6, ప్రభాతవార్త:** తడిసిన ధాన్యాన్ని మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. మంగళవారం టిడిపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేతికి అందివచ్చిన పంట నీటిపాలవడంతో రైతులు కుదేలవుతున్నారన్నారు. ప్రభుత్వ చర్యలవలనే రైతు పంట నీట మునిగిందని, ప్రభుత్వానికి ముందు చూపులేకపోవడం వలనే రైతులకు అపార నష్టం కలిగిందన్నారు. ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని, రబీలో ఉభయగోదావరి జిల్లాలలో 35లక్షల టన్నుల ధాన్యం పండితే ఇప్పటికవరకు కేవలం 14లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని చెప్పారు. ఇంకా చాలావరకు రైతుల వద్దే ధాన్యం ఉందని, కొనుగోలు చేసిన ధాన్యానికి హమాలీ చార్జిలు, గోనే సంచుల ఖర్చులు కూడా చెల్లించలేదని ప్రత్తిపాటి తెలిపారు. పండించిన పంటను అమ్ముకోవడానికి కూడా నానా అవస్ధలు పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుత పరిస్దితులు రాష్ట్రంలో రైతుల దీనస్థితిని తెలియచేస్తున్నాయని అన్నారు. పంట మునిగిన రైతులకు పరిహారం ఇవ్వాలని టిడిపి డిమాండ్ చేస్తుందన్నారు. రైతుల పట్ల ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. నాలుగేళ్ల నుంచి యంత్ర పరికరాలు రైతులకు అందించకుండా ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. కేంద్రం విడుదల చేసిన నిధులను కూడా ప్రక్కదారి పట్టించారాన్నరు. గోదావరి జిల్లాలో చంద్రబాబు నాయుడు పర్యటనతో ప్రభుత్వంలో కొంచెం చలనం వచ్చిందని ఇంకా రైతులకు పూర్తిస్ధాయిలో న్యాయం చేయలేదన్నారు. రైసుమిల్లుల వద్ద వసూలు చేసిన డబ్బులు కూడా వారికి తిరిగి ఇవ్వాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం అని పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులకు పంట నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. వరి,మొక్కజొన్నకు రూ 25వేలు, వాణిజ్య పంటకు రూ50వేలు చెల్లిస్తామని, ఇప్పటికే చంద్రబాబు తెలిపారన్నారు. నాలుగేళ్ల కాలంలో కేంద్రం నుంచి వచ్చిన వేలకోట్ల రూపాయిలు ఎవరి జేబులలో పోయాయని ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్‌లోఉన్న జగన్ ఖాతాలోకి వెళ్లాయన్నారు. రైతులు పూర్తిగా నష్టపోయారని, ఇప్పటికైన కేంద్రం విడుదల చేసిన ధాన్యం సేకరణ డబ్బులు, యంత్ర పరికరాల నిధులు, హమాలీ చార్జిలు రవాణా చార్జిలు చెల్లించాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

# అభివృద్ధిలో అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం

**గుంటూరు విద్య, జూన్ 6, ప్రభాతవార్త :** భారతీయ జనతపార్టీ అన్ని రాష్ట్రాలను ఒకే దృష్టితో చూస్తుందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమం శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్ స్పష్టంచేశారు.స్థానిక జిల్లా బిజెపి కార్యాలయంలో పార్టీ సీనియర్ కార్యకర్తలు,బూత్ కమిటీల ఇన్‌చార్జీలు,సోషల్ మీడియా బృందాలతో సమావేశమైన అనంతరం మంత్రి మీడియాతో ముచ్చటించారు.గడిచిన 70సంవత్సరాల్లో దేశంలో లేనిఅభివృద్ధిని 9సంవత్సరాల్లోన బిజెపి చేసి చూపించిందని,బిజెపికి అన్ని రాష్ట్రాలు ఒకటేననటానికి ప్రధాని ఒరిస్సా పర్యటనే నిదర్శనమన్నారు.ఏపి అభివృద్ధికి ఇప్పటికే 10వేల కోట్లు అందజేశామన్న మంత్రి,కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుతెన్నులు పరిశీలించడానికి ఇకపై తరచుగా రాష్ట్రానికి వస్తామని తెలిపారు.వ్యాపారవేత్తలతో నిర్వహించిన సమావేశంలో కేంద్రప్రభుత్వం అందిస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ వాతావరణం తమకెంతో ఉపయోగకరంగా ఉందని హర్షం వ్యక్తంచేశారు.కేంద్రమంత్రి రిటైర్మెంట్ తర్వాత సీనియర్ సిటిజన్లు తమ శేషజీవితం ఆహ్లాదకరంగా గడపడానికి కేంద్రం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు.ప్రధాన మంత్ర గరీబ్ కళ్యాణ్‌యోజన కింద 80కోట్లమందికి రేషన్ అందుతుండగా, పిఎం అవాస్ యోజన కింద 3కోట్లమందికి పైగా గృహాలు అందాయని,జల్ జీవన్ మిషన్ 11కోట్ల కుళాయి కనెక్షన్లు ఇచ్చామని మంత్రి వివరించారు.ఆయుష్మాన్ భారత్ ద్వారా 5లక్షల వరకు ఉచిత వైద్యసాయం అందిస్తారు.నడ్డా బూత్ లెవల్‌లో కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయమన్నారు.జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రవాస్ యోజన రాష్ట్ర కన్వీనర్,కో-కన్వీనర్ పాకా సత్యనారాయణ,మాగంటి సుధాకర యాదవ్,పశ్చిమ అసెంబ్లీ కన్వీనర్ తోట రామకృష్ణ,పాతూరి నాగభూషణం,నీలకంత,తులసీ రామచంద్రప్రభు,భీమినేని చంద్రశేఖర్,పాలపాటి రవికుమార్,మకుటం శివ,టివిరావు,రాజేష్,కుమార్ గౌడ్, భాస్కర్ రంగా,నరేంద్ర,కొక్కెర శ్రీనివాస్, మండల నాయకులు ఇన్‌చార్జీలు బిజెపి జిల్లా నాయకులు రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు.



# 8న మునిసిపల్ కార్మికుల సామూహిక సెలవు

**--డిప్యూటీ కమీషనర్‌కు వినతిపత్రం ద్వారా తెలియజేసిన కార్మిక సంఘ నేతలు**

**గుంటూరు నగరపాలక సంస్థ, జూన్ 6, ప్రభాతవార్త :** ఈనెల 8న మున్సిపల్ కార్మికులు సామూహిక సెలవుకు వెళుతున్నారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు మంగళవారం నగరపాలక సంస్థ డిసీ-2ని కలసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్మోహనరెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఔట్‌సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేస్తానని అప్పటివరకు సమాన పనికి సమానవేతనం ఇస్తానని ఇచ్చిన హామీని అధికారం చేపట్టాక ఆ హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు.ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు నిరసనగా 8న ఏపి జేఏసి అమరావతి ఆధ్వర్యంలో గుంటూరు రెవెన్యూ కళ్యాణ మండపంలో జరగబోయే ప్రాంతీయ సదస్సులో కార్మికులందరూ పాల్గొని తమ నిరసన తెలపాలని నిర్ణయించుకోవడం జరిగిందని పేర్కొన్నారు.ఏపి జేఏసి అమరావతి ఉద్యోగుల కొరకు,పెన్షనర్ల కొరకు,కాంట్రాక్ట్ కార్మికుల కొరకు,ఔట్‌సోర్సింగ్ కార్మికుల కొరకు గత కొంతకాలంగా ఉద్యమం చేస్తుందని ఆ ఉద్యమంలో మా యూనియన్ కూడా భాగస్వామ్యమై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేరేవరకు పోరాడుతామని తెలిపారు.కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ రాయపూడి కోటి బాబు,కోటి,చిన్నబాబు, వెంకటేశ్వర్లు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



జిఎంసీ డిప్యూటీ కమీషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘ నేతలు ఈదులమూడి మధుబాబు,తదితరులు

# 9నుంచి అందుబాటులోనికి రానున్న ఈ-ఆటోలు

**గుంటూరు నగరపాలకసంస్థ, జూన్ 6, ప్రభాతవార్త :** క్లీన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఇంటింటా చెత్త సేకరణ ఈ-ఆటోలను రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం ఉదయం ప్రారంభించనున్నారని రాష్ట్ర పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ క్లీన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా రాష్ట్రంలో ఇంటింటా చెత్తను తడి పొడి వేరుగా సేకరణ చేయడానికి 516ఈ-ఆటోలను ప్రభుత్వం అందించిందని, ఈ-ఆటోలను ముఖ్యమంత్రి గురువారం ఉదయం 9గంటలకు తమ క్యాంప్ కార్యాలయం వద్ద ప్రారంభిస్తారని తెలిపారు.శుక్రవారం నుండి ఆయా నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలు వార్డు సచివాలయాల వారీగా ఈ-ఆటోలు అందుబాటులోనికి వస్తాయని,తద్వారా మెరుగైన ఇంటింటి చెత్త సేకరణ నూరుశాతం చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఇప్పటికే ప్రజారోగ్య కార్మికులకు దశల వారీగా ఆటోల డ్రైవింగ్ శిక్షణ ఇచ్చామన్నారు.ఈ-ఆటోల ప్రారంభోత్సవ కార్యక్రమ నిర్వహణకు స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఎండి,సిడిఎంఏ,జిల్లా కలెక్టర్,విజయవాడ, మంగళగిరి- తాడేపల్లి కమిషనర్లకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.



# 28వ ర్యాంకు సాధించిన కెఎల్ యూనివర్సిటీ

**తాడేపల్లి, జూన్ 6, ప్రభాతవార్త :** దేశంలోని అత్యుత్తమ ప్రమాణాలు పాటించే విద్యాసంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో అద్భుత విజయం సాధించడం పట్ల కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ పార్ధసారధి వర్మ సంతృప్తి వ్యక్తంచేశారు.నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్స్ ఫ్రేమ్‌వర్క్ ర్యాంకింగ్స్ 2023లో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకుగాను ఆ ర్యాంకును కేంద్రం ప్రకటించిందని ఆయన తెలిపారు.కెఎల్ విశ్వవిద్యాలయం దేశంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల్లో అద్భుతమైన 28వ ర్యాంక్‌ను సాధించిందన్నారు.భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు,అకడమిక్ ఎక్సలెన్స్ మరియు ఇన్నోవేషన్ పట్ల తన నిబద్దతను పునరుద్ఘాటించాయన్నారు.అయితే భారతదేశంలోని అన్ని ఇంజనీరింగ్ కళాశాలల్లో 44వ ర్యాంక్‌ను,దేశంలోని అన్ని మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లలో ప్రశంసనీయమైన 52వ ర్యాంక్‌ను సాధించడంతో పాటు ఓవరాల్ ర్యాంకింగ్స్‌లో టాప్ 100లో 50వర్యాంక్ వంటి నిర్ధిష్ట డొమైన్‌లలో కూడా కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ గణనీయమైన గుర్తింపును సాధించిందన్నారు.ఈ విజయాలు కెఎల్ విశ్వవిద్యాలయం యొక్క సమగ్ర విద్యా విధానాన్ని నొక్కి చెబుతున్నాయన్నారు.ఇక్కడ ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్,విద్యార్థుల యొక్క చక్కటి అభివృద్ధి చాలా ముఖ్యమైనవన్నారు.భారతదేశంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో 28వ ర్యాంక్ సాధించినందుకు తాము ఎంతగానో గర్విస్తున్నామన్నారు.ఈ గుర్తింపు విద్యాపరమైన నైపుణ్యం,పరిశోధన మరియు ఆవిష్కరణ పట్ల తమ అచంచలమైన నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనమన్నారు.ఇది తమ విద్యాసంస్థల్లోని అంకితభావం కలిగిన అధ్యాపకుల సమిష్టి కృషి,ప్రతిభావంతులైన విద్యార్థులు మరియు సహాయక సిబ్బంది కలసి తమ విద్యాసంస్థను ఇంతటి గొప్ప స్థానానికి నడిపించారన్నారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న పోటీ ప్రపంచంలో రాణించడానికి విద్యార్థులను సిద్ధం చేసే పరివర్తన విద్యా అనుభవాన్ని అందించడానికి కెఎల్ విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధత గురించి ఆయన వివరించారు.కార్యక్రమంలో ప్రొ.వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.






# కరెంటు బిల్లులతో బెంబేలెత్తుతున్న వినియోగదారులు

**గుంటూరు కల్చరల్, జూన్ 6, ప్రభాతవార్త :** కరెంటే కాదు,బిల్లులు కూడా పట్టుకుంటే షాక్‌కొట్టే పరిస్థితి నేడుందని నెలనెలా పెరుగుతున్న కరెంటు బిల్లులతో వినియోగదార్లు బెంబేలెత్తుతున్నారని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.10వ తేది దాటితే ఈసారి కరెంటు బిల్లు ఎంతవస్తుందోనని ఇంటిల్లిపాది భయపడే పరిస్థితి ఉందని,సామాన్యులకు 40నుంచి 50శాతం అదనంగా కరెంటు బిల్లులు వస్తున్నాయని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.సాధారణంగా బిల్లుల్లో వినియోగించిన చార్జీతో పాటు,ఫిక్సడ్ చార్జీ,కస్టమర్ చార్జీలు,ఎలక్ట్రిసిటీ డ్యూటీ,సర్‌చార్జీ,ట్రూఅప్ చార్జీలు ఉంటున్నాయని ఇప్పుడు అదనంగా ఎప్పిపిసిఎ చార్జీ పేరుతో అదనంగా చేర్చారని వినియోగదార్లు అప్రమత్తంగా ఉండాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# ట్రాక్టర్ బోల్తా బాధిత దళిత మహిళలకు మెరుగైన వైద్యం అందించాలి

గుంటూరు విద్య, జూన్ 6, ప్రభాతవార్త : ప్రత్తిపాడు మండలం కొండేపాడుకు చెందిన 40మంది దళిత మహిళలు సోమవారం పొన్నూరు మండలం జూపూడి బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళుతున్న మహిళలు ట్రాక్టర్ బోల్తాపడి ఏడుగురు మృతిచెందగా కొంతమంది మహిళలు తీవ్ర గాయాలతో బాధపడుతున్నారు.ప్రభుత్వం చనిపోయిన కుటుంబాలకు రూ.25లక్షలు ప్రకటించాలని తీవ్ర గాయాలతో బాధపడుతున్న కుటుంబాలకు రూ.10లక్షలు,మెరుగైన వైద్యం అందించాలని అదేవిధంగా చిన్న చిన్న గాయాలతో బాధపడుతున్న కుటుంబాలకు రూ.5లక్షల నష్టపరిహారం తక్షణమే ప్రకటించాలని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కొన్ని సంఘటనలు చూసినప్పుడు నెల్లూరు జిల్లాకు చెందిన వ్యవసాయ కూలీలు ట్రాక్టర్ బోల్తాపడి చనిపోతే రూ.25లక్షల ప్రకటించిందని అదేవిధంగా విశాఖపట్నంలో గ్యాస్ లీకేజి వర్కర్లు చనిపోతే ఇదే ప్రభుత్వం కోటి రూపాయలు ప్రకటించిందని ప్రత్తిపాడు మండలం కొండేపాడు గ్రామ దళితులు కాబట్టే చిన్నచూపుతో తూతూ మంత్రంగా రూ.5లక్షలు ప్రకటించి చేతులు దులుపుకున్నారని పాగళ్ళ ప్రకాష్ విమర్శించాడు.గాయపడిన దళిత మహిళలకు మెరుగైన వైద్యం అందించాలని లేనిపక్షంలో దళిత బహుజన ప్రజాసంఘాలతో ఉద్యమ కార్యపాలన రూపొందించి ఉద్యమాన్ని తీవ్రస్థాయి చేస్తామని పాగళ్ళ ప్రకాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘ రాష్ట్ర నాయకులు జూపూడి శ్రీనివాస్,జెల్దిమోహన్,జిజిహెచ్‌లో గాయాల పాలైన మహిళలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.



# లలిత కళల ద్వారా మేధో వికాసం

**గుంటూరు కల్చరల్, జూన్ 6, ప్రభాతవార్త :** భారతీయ సాంస్కృతిక జీవన విద్యావిధానంలో లలిత కళల ద్వారా అధ్భుతమైన అంతర్గత నైపుణ్యాలు వెలికితీయడం ద్వారా వారు సంపూర్ణ విద్యార్థులుగా, వ్యక్తులుగా రాణిస్తారని ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.స్థానిక కృష్ణనగర్ లోటస్ పబ్లిక్‌లో బాలానంద కేంద్రం వారు నెలరోజుల పాటు నిర్వహించిన లహరి వేసవి శిక్షణా శిబిరం ముగింపు సభ నిర్వహించి విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చక్కటి అందమైన చేతిరాత,నాట్యం,వివిధ రకాల వాయిద్యాలు నేర్చుకోవడం వల్ల పిల్లల్లో మానసిక వికాసంతోపాటు చదువుల్లో అద్భుతంగా రాణిస్తారని తెలియజేశారు.బాలానగర్ కేంద్రం అధ్యక్షులు డాక్టర్ మన్నవ రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ 6దశాబ్ధాలుగా నగరంలో బాలానంద కేంద్రాలు నైతిక విలువలతో కూడిన విద్యాబోధనతోపాటు విద్యార్థుల సమగ్ర వికాసానికి లలిత కళల్లో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.వివరాలకు 91826 85890నంబర్‌లో సంప్రదించాలని డాక్టర్ రాధాకృష్ణమూర్తి తెలియజేశారు.కార్యక్రమంలో బాలానంద కేంద్రం కార్యదర్శి నడింపల్లి గురుదత్ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు లోటస్ పబ్లిక్ స్కూల్ అధినేత పరుచూరి వేంకటశ్వరరావు,శిక్షణ శిబిరం సమన్వయకర్త మాచిరాజు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం మాటున ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేస్తున్న సిఎం

**మాజీ మంత్రి ఆలపాటి**

**తెనాలి,జూన్ 6, ప్రభాత వార్త :** సంక్షేమ వరాలు కురిపిస్తున్నామంటూ గొప్పలు చెప్పుకునే పాలకులు మిగిలిన ప్రతి అంశంలోను ప్రజలకు అగచాట్లు మిగిస్తున్నారని ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేసిన ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. నియోజకవర్గంలోని కొలకలూరు గ్రామంలో జనజాగృతి యాత్రలో భాగంగా ఇంటింటికి మన తెలుగుదేశం కార్యక్రమాన్ని 2వరోజు అయిన మంగళవారం గ్రామంలో కొనసాగించారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం ద్వారా వనగూరుతున్న ఏమిటి ఎదురవుతున్న ఇబ్బందులు ఏమిటి, ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు ఇలా ప్రతి అంశంలోను మధ్య తరగతి కుటుంబాలు నడ్డి విరిస్తున్న తీరును ప్రజలకు వివరించారు. గతంలో తెలుగుదేశం పార్టీ పరిపాలనలో కొలకలూరు గ్రామంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం అభివృద్ధి ఆనవాళ్ళు లేని విధానం ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో జగన్ పాలనతో విసిగిపోయిన జనం ఈ ప్రభుత్వాన్ని సాగనంపుతారని రానున్నది చంద్రన్న ప్రభుత్వమేనని చెబుతూ మహిళా శక్తికి అధికారంలోకి వచ్చాక అందించే ప్రయోజనాలను వివరించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి, అంశాలతో కూడిన కరపత్రాలను ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. సంక్షేమ పథకాల మాటున ప్రజలను సంక్షోభంలోకి నెడుతున్న తీరును విపులీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, గ్రామ పార్టీ నాయకులు, పార్టీలోని వివిధ స్దాయి నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం వీరాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజల కోసం పని చేస్తున్నాం వారి ఆశీస్సులు మాకే ఉంటాయి

**ఎమ్మెల్యే శివకుమార్**

**తెనాలి,జూన్ 6, ప్రభాత వార్త :** ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన పేదవారందరికి సంక్షేమ ఫలాలను పక్కాగా వారి ఖాతాల్లోకి జమ చేస్తూ ప్రజాభిమానం చూరగొంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని ప్రజల కోసం తమ ప్రభుత్వం పని చేస్తుందని మరలా వారి ఆశీస్సులు మాకే ఉంటాయని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అన్నారు. మండలంలోని సంగంజాగర్లమూడి మెయిన్ రోడ్డులోని గణపతి ఆలయం వద్ద నుండి మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శివకుమార్ ప్రారంభించారు. ఆయన వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, వైఎస్ఆర్సిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, గ్రామ కార్యకర్తలు వెంట రాగా ప్రతి ఇంటికి వెళ్ళి కార్యక్రమ ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరిస్తూ ఆ కుటుంబాల్లో సంక్షేమం ద్వారా లబ్ధిపొందుతున్న వారి వివరాలను తెలుసుకుంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హత గలిగిన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమం ఫలాలు అందించే విషయంలో చూపుతున్న చొరవను వివరించారు. అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వైఎస్ఆర్ చేదోడు, వైఎస్ఆర్ పెన్షన్ కానుక, సున్నా వడ్డీ రుణాలు, రైతు భరోసా పథకాలు, అర్హులైన పేదలందరికి పక్కా గృహాలు కల్పించే విషయంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని ఆ దిశగా తెనాలి నియోజకవర్గంలో గృహనిర్మాణ పథకానికి ఇచ్చిన ప్రాధాన్యతను వివరించారు. కరోనా మహమ్మారి నుండి ప్రజలకు మెరుగైన వైద్యసేలు అందించడంలో తీసుకున్న చర్యలు, ప్రకృతి వైఫల్యాలను తట్టుకుని ప్రజలకు మేలు చేస్తున్న జగన్మోహనరెడ్డి నాయకత్వానికి ప్రజలు బాసటగా నిలవాల్సిన అవసరాన్ని విపులీకరకించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దిన చర్యలో నడక ద్వారా అనేక శారీరక ప్రయోజనాలు

**డాక్టర్‌బాబు ఆర్ వడ్లమూడి**

**తెనాలి,జూన్ 6, ప్రభాత వార్త :** ప్రతిరోజు దిన చర్యలో భాగంగా నడకను అలవర్చుకోవడం శారీరకంగా అనేక ప్రయోజనాలకు దోహదపడుతుందని ప్రవాస భారతీయుడు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి అన్నారు. స్థానిక కవిరాజా పార్కులోని వడ్లమూడి గోపాలకృష్ణయ్య స్మారక సీనియర్ సిటిజన్స్ భవనంలో మంగళవారం ఉదయం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి ముఖ్య అతిధిగా పాల్గొని మన ఆరోగ్యం కాపాడుకోవడం ఎలా అనే అంశంపై సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. సభకు వాకర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి అధ్యక్షత వహించారు. డాక్టర్‌బాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ క్యారెట్, క్యాబేజీ, కీర, వంటి పచ్చికూరగాయలు తింటూ ఆహార నియమాలు పాటిస్తూ ప్రతిరోజు నడవడం అలవర్చుకోవడం వల్ల గుండె, ఊపిరి తిత్తులు, ఆరోగ్యంగా ఉండటంతో పాటు జీర్ణ వ్యవస్థ బలంగా ఉంటుందన్నారు. నడక మానసిక ఒత్తిడిని తగ్గించి ఆయుషును పెంచుతుందని, కండరాలు పటిష్టం అవ్వడంతో పాటు ఎముకలు బలపడతాయన్నారు. ప్రతి అనారోగ్య సమస్యకు మందులపై ఆధార పడకుండా ఆహార నియమాలను పాటించడం దిన్యచర్యలో నడకను ఒక బాగంగా చేసుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు. సభకు వాకర్స్ క్లబ్ కార్యదర్శి కడియాల రవిబాబు స్వాగతం పలికారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడిని దుశ్శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాలడుగు ఆనందయ్య, టి.రత్తయ్య, సి.హెచ్.అశోక్‌కుమార్, మొవ్వా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## కాళీమాత ఆలయం చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

**తెనాలి,జూన్ 6, ప్రభాత వార్త :** స్థానిక శివాజీచౌక్‌లో వేంచేసియున్న శ్రీకాళీమాత ఆలయం వద్ద ఆలయ సేవా సమితి ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రోహిణి కార్తె ప్రవేశించాక ఎండ తీవ్రత రోజు రోజుకు ప్రజలను భయబ్రాంతులను చేస్తున్న ప్రస్తుత తరుణంలో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేయడం పాదచారులకు కొంత ఊరటను కలిగించిందనే చెప్పాలి. నక్కా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ గుమ్మడి రమేష్ పర్యవేక్షణలో చల్లని మజ్జిగ పంపిణీ, బాటసారుల దాహార్తిని తీర్చింది. కార్యక్రమంలో కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు నిరంజన్, మెడికల్ సుబ్బారావు, పి.రామకృష్ణ, చందు వెంకట్రావు, అర్జునరావు, కందేపు సీతారామయ్య, సుంకర రాజబాబు, అడుసుమల్లి సుధాకర్, అడపాల నాగేశ్వరరావు, ఎన్.గోపాలరావు పాల్గొన్నారు.



## జయహో బీసీ సదస్సులు జయప్రదం చేయాలి

**భట్టిప్రోలు,జూన్ 6, ప్రభాత వార్త :** రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు ఆదేశానుసారం త్వరలో నియోజకవర్గ స్థాయిలో ప్రతి ప్రాంతంలో జయహో బీసీ సదస్సులు నిర్వహించనున్నామని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పులిమి డోలా శివకుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగిన బీసీ సదస్సులో తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల పరిధిలో జయహో బీసీ సదస్సులు నిర్వహించి చైతన్య పరచాలని తెలిపారు. రాష్ట్ర పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బీసీలకు ఇచ్చిన భరోసా వివరాలను తెలియపరిచే విధంగా రూపకల్పన చేయాలన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో బీసీలకు అందించిన పథకాల వివరాలను కూడా తెలియపరచి చైతన్య పరచాలని తెలిపారని డోలా శివకుమార్ తెలిపారు. సదస్సులో వీరంకి గురవయ్య, కౌతవరపు జనార్ధన్, వామనపల్లి కోటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త

● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## నాలుగో ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయండి

**- తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్**

**పొన్నూరు,జూన్ 6,ప్రభాతవార్త:** ఎపిజెఎసి నాలుగో ప్రాంతీయ సదస్సును విజయవంతం చేసేందుకు ఉద్యోగులంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్ కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఈ నెల 8వ తేదీన గుంటూరులో జరిగే ప్రాంతీయ సదస్సుకు ఉద్యోగులంతా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తొలుత ఉదయం కలెక్టర్ కార్యాలయం నుంచి పెద్ద ర్యాలీ బయలు దేరుతుందన్నారు. ఉద్యోగులంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతోపాటు సదస్సులు పలు అంశాలపై చర్చించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్, కార్యాలయ సూపరింటెండెంట్ నేలబొట్ల వాసు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.రామ కృష్ణ, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, ఏఎస్ఓ నల్లూరి ప్రసాద్, విఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు,



## అర్హులందరికీ కౌలు రైతు కార్డులు ఇవ్వాలి

**- తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్**

**పొన్నూరు,జూన్ 6,ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన కౌలు రైతులను గురి ంచి వారికి కౌలు రైతు కార్డులు ఇచ్చే విధంగా విఆర్వోలు, విఆర్యేలు కృషి చేయాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌలు రైతు కార్డులు మంజూరు చేయడంతోపాటు, రైతులు చెల్లించాల్సిన నీటి తీరువాను వసూలు చేయాలని ఆదేశించారు. ప్రతి రైతును చైతన్యం చేసి, చెల్లించాల్సిన భూమి శిస్తు చెల్లించే విధంగా చూడాలన్నారు. మండలంలో పెద్ద ఎత్తున బకాయిలు ఉన్నాయన్నారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ నేలబొట్ల వాసు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు తదితరులున్నారు.



## 14న విజ్ఞాన్స్ వర్సిటీలో అంతర్జాతీయ వర్క్‌షాప్

**పొన్నూరు,జూన్ 6,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఈ నెల 14వ తేదీ అంతర్జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా అందుకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. వర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలోని ఈసీఈ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో వైర్‌లెస్ కమ్యూనికేషన్స్ అండ్ యాంటినా టెక్నాలజీస్ ఫర్ స్పేస్, ఏయిర్ అండ్ గ్రౌండ్ అప్లికేషన్స్ అనే అంశంపై అంతర్జాతీయ స్థాయి వర్క్‌షాపును నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూఎస్ఏలోని రావూస్ కన్సల్టెంట్స్ ప్రెసిడెంట్, సీఈవో, ఐఈఈఈ లైఫ్ ఫెల్లో డాక్టర్ సుధాకరరావు, యూఎస్ఏలోని నాసా,జేపీఎల్ సీనియర్ ఇంజనీర్ డాక్టర్ నాసెర్ చహత్, బెంగళూరులోని క్వాడ్‌జెన్ వైర్‌లెస్ ప్రెసిడెంట్, సీఈవో సీఎస్ రావ్, తైవాన్‌లోని ఫెంగ్ చియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చోయెన్ డెస్‌మోండ్,ఇస్తాంబుల్ అట్లాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్‌సెవ్గి, యూఎస్ఏలోని నాసా, జేపిఎల్ యాంటీనా ఇంజనీర్ డాక్టర్ గౌరాంగి గుప్త, పులివెందుల జెఎన్‌టియూఏలోని ఈసీఈ హెడ్ ప్రొఫెసర్ రమణారెడ్డి హాజరవుతారని తెలిపారు. గోడపత్రికల విడుదల కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.



## సమన్వయంతో పనిచేసి ఫలితాలు సాధించాలి

**- డిపో మేనేజర్ తుమ్మపూడి అజితకుమారి**

**పొన్నూరు,జూన్ 6,ప్రభాతవార్త:** ఆర్టీసి ఉద్యోగులంతా ఐకమత్యంతో పనిచేసి డిపోను లాభాల బాట పట్టించాలని ఆర్టీసి డిపో మేనేజర్ తుమ్మపూడి అజితకుమారి సూచించారు. స్థానిక ఆర్టీసి డిపో కార్యాలయంలో మంగళవారం జరిగిన ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడారు. సంస్థను లాభాలబాట పట్టించినప్పుడే మనకు మనుగడ ఉంటుందన్నారు. ఉద్యోగులంతా బాధ్యతగా మెలగాలన్నారు. అప్పుడే లక్ష్యాలను చేరుకోవడంతోపాటు సంస్థను లాభాల బాట పట్టించవచ్చన్నారు. సిబ్బంది సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ ముందుంటానన్నారు. సంస్థ నాకు ఏం చేసింది అనే దానికన్నా సంస్థకు నేనే ఏం చేశాననే భావన ప్రతి ఉద్యోగిలో కలగాలన్నారు. సర్వీసుల పెంపుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా డిపోమేనేజర్ అజితకుమారిని పలువురు ఉద్యోగులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎఎ బేగ్, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, వీరయ్య, ఖుద్దూస్, జ్యోతిర్మయి, కరీముల్లా, రాంబాబు, ఎఎస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులతో పనులు చేయిస్తే చట్టరీత్యా నేరం

**పొన్నూరు,జూన్ 6,ప్రభాతవార్త:** కార్మాగారాలు, ఫ్యాక్టరీలు, టీ షాపులు, దుకాణాలలో చిన్నపిల్లలచే పని చేయించడం నేరమని, ఆ విధంగా చిన్నారులచే పనిచేయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు పెనాల్టీలు కూడా వసూలు చేయడం జరుగుతుందని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్(ఏహెచ్‌టియు) ఏఎస్సై కె.లక్ష్మి హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఈ నెల రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా పిల్లలను పనుల్లో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు సుప్రీంకోర్టు ప్రత్యేక చట్టాన్ని చేసిందన్నారు. చట్టాన్ని ఎవరు ధిక్కరించినా అందుకు తగ్గ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. పట్టణంలోని ఒక మెకానికల్ షాపులో ఓ పిల్లాడిని, బిస్కెట్ కార్ఖానాలో ఓ పిల్లాడిని,బట్టల షాపులో ఇద్దరిని, ఇస్త్రీళ్ళ తయారీ షాపులో ఓ పిల్లాడిని గుర్తించి అదుపులోకి తీసుకొన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మికశాఖాధికారి సాయి జ్యోతి, టీము సభ్యులు బాజమ్మ, గాయత్రి, సోషల్ వర్కర్ డి.అక్కయ్య, రమేష్ పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ

**పొన్నూరు,జూన్ 6,ప్రభాతవార్త:** సిసిఎల్ఏ అడిషనల్ సెక్రటరీ ఇంతియాజ్ కుమార్తె ఇహెచ్ పర్వీనా వివాహానికి అనంతపురం ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, వైకాపా ఓసి యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందరెడ్డి హాజరైన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్ళు పిల్లా, పాపలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఇంతియాజ్ మంచి సేవ గుణం కలవారని, సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపే వ్యక్తి అని కొనియాడారు. ఇంతియాజ్ కూడా మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.



## గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలి

**భట్టిప్రోలు,జూన్ 6, ప్రభాత వార్త :** మండల పరిధిలో పని చేస్తున్న యానిమేటర్లకు క్రమం తప్పకుండా గ్రామాలలో గ్రామ సంఘాలు మరియు చిన్న సంఘాలు సమావేశాలు నిర్వహించాలని ఏపీఎం శ్రీమన్నారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయితీలో 40మంది యానిమేటర్లకు మరియు జగనన్న కాలనీలో గృహ నిర్మాణ లబ్ధిదారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ గ్రామ సమావేశాలలో ఆర్థిక లావాదేవీలు అన్ని మహిళా సంఘాలు సభ్యులకు తెలియజేయాలన్నారు. అదే విధంగా శ్రీనిధి, ఉన్నతి, ఎస్‌జిఎస్‌వై, విఆర్ఇ, అంతర్గత అప్పులపై వాటిలో ఎవరు కట్టిన వారికి రసీదు ఇవ్వాలన్నారు. సమావేశంలో 10మంది గృహ లబ్ధిదారులకు రూ.3లక్షలు బదిలీ నగదు అందించారు. సమావేశంలో శ్రీనిధి మేనేజర్ అశోక్, సీఇలు హోనాక్, రజిని, సాంబయ్య, శిరీష మరియు సభ్యులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి చేయాలి

**భట్టిప్రోలు,జూన్ 6, ప్రభాత వార్త :** ప్రభుత్వం అందించే ప్రతి పథకం పేదలందరికి అందేలా సిబ్బంది కృషి చేయాలని ఎంపీపీ దావూరి వెంకట లలితకుమారి అన్నారు. ఎండివో కార్యాలయ సమావేశం హాలులో జరిగిన మండల సమైఖ్య సమావేశానికి కర్ర స్వరాజ్యం అధ్యక్షత వహించారు. ఏపీఎం శ్రీమన్నారాయణ, ఎంపీపీ లలితకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలైన జగనన్న తోడు, గృహ రుణాలు, జీవనజ్యోతి, సురక్ష భీమా, బడుగు, వికాసం, ఆసరా, చేయూత పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రతి వ్యక్తి కృషి చేయాలని అన్నారు. ఏసీ రమాదేవి మాట్లాడుతూ వివిధ రకాల రుణాలు నూటికి నూరు శాతం రికవరీ ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో జడ్‌పిటిసి తిరువీధుల ఉయదభాస్కరి, ఏపీఎం శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న నృత్యాభినయం

**గుంటూరు కల్చరల్, జూన్ 6, ప్రభాతవార్త :** స్థానిక ఆర్ అగ్రహారం శివాలయ ప్రాంగణంలో రుద్ర కళాక్షేత్రం నాటా ్యచార్య మాచిరాజు రాజేష్ ఆధ్వర్యంలో గజ్జెపూజ సందర్భంగా ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. విద్యార్థులు యద్దనపూడి విద్యాసాయి అమృత,కొల్లా కమలాదేవి,పసుపులేటి జాహ్నవి,ఆలపాటి అమృతసాయి,దంపూరి కేధన,కొల్లా వీణావాసవిలు పలు కీర ్తనలకు కూచిపూడి నృతా ్యన్ని ప్రదర్శించారు.తొలుత నటరాజ స్వామి పూజ నిర్వహించారు.ఆలయ ఈవో పగడాల శివకోటేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



## ప్లాస్టిక్ కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు సమిష్టిగా కృషిచేయాలి

**గుంటూరు కల్చరల్, జూన్ 6, ప్రభాతవార్త :** ప్లాస్టి క్ కాలుష్యాన్ని కట్టడిచేయడానికి అందరం సమిష్టిగా కృషిచేయాల్సిన అవసరం ఉందని ప్రజల భాగస్వామ్యం, సహకారం లేకుండా ప్రభుత్వాలు కూడా ఏమి చేయలేవని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. పర్యావరణ ఉద్యమనేత వి.జయ మాట్లాడుతూ మానవాళితోపాటు ఇతర జీవుల మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఎంతో కీలకమని దీనికి ప్రాధాన్యతనిస్తూ ఐక్యరాజ్యసమితి తొలిసారిగా 1972లో స్టాక్‌హోమ్ లో కీలక సమావేశం నిర్వహించిందన్నారు.పా ్లస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే అనర్థాల పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలన్నది ఈ ఏడాది నినాదమన్నారు.ఈ సందర్భంగా హాజరైన సభ్యులకు చేతన ఫౌండేషన్ సహకారంతో క్లాత్‌బ్యాగులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో న్యాయవాది అవధానుల హరి,మురళీకృష్ణ తదితరులు ప్రసంగించారు.



## ప్రతిగుండెకి గుర్తుండిపోయే గానగంధర్వుడు ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం

**గుంటూరు కల్చరల్, జూన్ 6, ప్రభాతవార్త :** గగనసీమ కేగిపోయినా,ప్రతిగుండెకీ గుర్తుండిపోయిన గాన గంధర్వుడు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ ్మణ్యం భారతీయ సినీసంగీతానికి వన్నె తెచ్చారని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో పాలొ ్గన్న సంస్థ సభ్యులు నివాళులర్పించారు. అవగాహన సంస్థ కార్యాలయంలో మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు గాన గంధర్వుడు ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం జయంతిని నిర్వహించారు.కార్యక్రమంలో సంగీత విద్వాంసుడు వి.కె.డి.మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం తెలుగుసినిమా గీతాలకు దొరికిన ఒకానొక ఆణిముత్యమని పాటల్లోని మాటలను గొంతులో అభినయముద్రలుగా నిలిపి తెలుగుదనం ఒలికించిన విలక్షణ గాయకుడన్నారు.విశ్రాంత టెలికం అధికారి,గాయకుడు మొగిలి మాట్లాడుతూ అన్ని భాషల్నీ అమ్మభాషలుగా చేసుకొని ఆయా భాషలో ్లని భావాత్మని తనగొంతులో పలికించి,ఆ భాషల శ్రోతలకు స్వరసా మ్రాజ్య చక్రవర్తిగా ఎదిగిన బాలు తెలుగువాడు కావడం తెలుగువాళ్ళందరికి గర్వకారణమన్నారు.గాయనీ గాయకులు రాజశేఖర్,సాయిబాబు,భాగ్యలక్ష్మిలు బాలు గీతాలను ఆలాపించారు.




## డిఆర్‌ఎం కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**గుంటూరు టౌన్, జూన్ 6, ప్రభాతవార్త :** స్థానిక పట్టాభిపురంలోని డిఆర్ఎం కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు రైల్వేడిఆర్ఎమ్,ఆయన సతీమణి ఉమెన్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కలసి పట్టాభిపురంలోని మాతృశ్రీ అనాధాశ్రమం,నల్లపాడు జెఎంజె సోషల్ వెల్ఫేర్ సొసైటీ,ఏటుకూరు అభినందన అనాధా శ్రమంలో డిఆర్ఎం మాట్లాడుతూ పర్యావరణం ఎలా రక్షించుకోవాలి నీటిని ఎలా కాపాడుకోవాలి మిషన్ లైఫ్ కార్యక్రమం ఎలా పనిచేస్తుందని వివరించారు.కార్యక్రమంలో ఏడిఆర్ఎం శ్రీనివాస్,డిఆర్ఎం సతీమణి ఆశాలత తదితరులు పాల్గొన్నారు.



## బాటసారులకు మజ్జిగ పంపిణీ

**గుంటూరు విద్య, జూన్ 6, ప్రభాతవార్త :** పవన్ జోవిత ఫౌండేషన్ ద్వారా అరండల్‌పేట 4వ లైనులో బాటసారులకు చల్లని మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుచేయడం జరిగింది.నగరంలోని వివిధ ప్రదేశాల్లో వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని పలుచోట్ల మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పవన్ జోవిత ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ పవన్ తెలిపారు.50రోజులుగా నిత్యాన్న దానం కార్యక్రమం గుంటూరులో జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని కలిగి ఉండాలన్నారు. అన్నార్తులను ఆదుకోవడంలో చొరవ చూపాలని కోరారు.కార్యక్రమంలో సీదా పవన్,సీదా మణికంఠ,నిశాంత్ వెంకట్,కొడాలి హరిబాబు,సురేష్,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**నరసరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త :** కానిస్టేబుల్ కుటుంబసభ్యులకు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో తాళ్ళూరి సూర్యనారాయణ మృతిచెందారు. పోలీస్‌శాఖ తరపున బాధిత కుటుంబానికి కార్పస్ ఫండ్ రూ.లక్ష, విడో ఫండ్ రూ.50 వేలు, ఇన్సిడెంటల్ ఛార్జెస్ రూ.25 వేల చెక్కులను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సూర్యనారాయణ సతీమణి నెల్లూరి లతకు అందజేశారు. పోలీస్ కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా నిలుస్తామని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామచంద్రరాజు, క్రైం ఎస్పీ ఎస్.కె. చంద్రశేఖర్, ఏఏఓ రామారావు, ఆర్.ఐ. వెంకటరమణ, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



# మజ్జిగ పంపిణీ

**నరసరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త :** స్థానిక మార్కెట్ సెంటర్‌లో మంగళవారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు షేక్.ఖాదర్‌బాషా, రజక ఐక్యవేదిక నాయకులు ఉదయగిరి వెంకటస్వామి, ఎంఐఎం నాయకులు షేక్.మస్తాన్‌వలి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయ డిఈ ఆర్థిక సహకారంతో పాదాచారులకు, వర్తకులకు మజ్జిగను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని 15,17 వార్డుల ఇన్‌ఛార్జిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వర్మీ కంపోస్ట్ సహజ ఎరువు ప్యాకెట్లు

**నరసరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త :** వర్మీ కంపోస్ట్ సహజ ఎరువు ప్యాకెట్లను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశాల మేరకు సైట్ ఇంజనీర్ వెంకట్‌కు మంగళవారం అందించారు. వర్మీ కంపోస్ట్ వినియోగంపై రైతులు శ్రద్ధ చూపాలని పంచాయితీ కార్యదర్శి కె.వి.ఎస్.ప్రసాద్ కోరారు. 2, 5, 10 కేజీల ప్యాకెట్ల రూపంలో రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ రైతులకు, ఇళ్ళల్లో కాయగూరలు పండించుకునే వారికి సహజ ఎరువు ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. కిలో రూ.10ల ధరతో అందించనున్నట్లు పంచాయితీ కార్యదర్శి శివప్రసాద్ తెలియజేశారు.

# ఎన్ఇసిలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగాం

**నరసరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త:** ఎన్ఇసిలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగాంను మంగళవారం నిర్వహించారు. ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ విఎల్ఎస్ఐ కమ్యూనికేషన్స్ అండ్ ఏఐఎన్‌బిల్ట్‌ఈఓటి అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ డాక్టర్ ఏవీ నాగేశ్వరరావు పర్యవేక్షణ చేశారు. ముఖ్యఅతిథిగా పి.మధు హాజరై ఐఐటి, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అదే విధంగా ఈ రంగంలో ఉపాధి అవకాశాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వరరావు, కార్యదర్శి మిట్టపల్లి రమేష్, ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసకుమార్, వైస్ ప్రిన్సిపాల్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు ఖాళీ చేయమని బెదిరించడం శోచనీయం

**నకరికల్లు, జూన్ 6 ప్రభాతవార్త :** మండలంలోని కండ్లకుంట గ్రామంలో ఓ ప్రైవేట్ స్థలంలో నివాసముంటున్న వారిని ఖాళీ చేయమని ఆ గ్రామానికి చెందినవారు ఒత్తిడి చేయడం శోచనీయమని ఎమ్మార్పీయస్ నాయకులు చింతిరాల మీరయ్య, రమణారావు, రవిబాబు, కన్నారావు, శ్యామ్‌సన్ తదితరులు తెలిపారు. ఎస్.సి.ల పట్ల అధికారపార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌ను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన స్పందించిన నకరికల్లు తహశీల్దార్‌తో మాట్లాడారు. బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



# ఐగ్రో పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నరసరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త :** ఐగ్రో పాఠశాలలో 1987-1988 సంవత్సరంలో లూథరన్ హైస్కూల్‌లో చదువుకున్న విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ పల్లబోతుల వెంకట్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో జరిగిన అనేక తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 35 సంవత్సరాల తర్వాత ఈ కార్యక్రమం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. వివిధ దేశాలలోనూ, రాష్ట్రాలలోనూ, అనేక రంగాలలోనూ స్థిరపడి వయస్సుతో నిమిత్తం లేకుండా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. అప్పటి ఉపాధ్యాయురాలు మీనాక్షిని ఈ సందర్భంగా వారు సత్కరించారు. హాజరైన వారికి పాఠశాల ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వ ఆసుపత్రికి ఆర్థిక సహాయం

**సత్తెనపల్లి, జూన్ 6 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రికి రూ.15వేల ఖరీదు చేసే హై ప్రో క్లోరైడ్ డాక్టర్ ఆర్.శ్రీధర్ అందజేశారు. అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో టిబి యూనిట్‌కు ఫర్నీచర్ అందించారు. అదే విధంగా ఆపరేషన్ థియేటర్‌లో ఇన్‌ఫెక్షన్ రాకుండా సోడియం హైపోక్లోరైడ్‌ను మెడికల్ హోల్‌సేల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ అందజేశారు. సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆసుపత్రికి అవసరమైన మౌలిక వసతులను రామకృష్ణ ఆధ్వర్యంలో అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకట్రావు, సూపర్‌వైజర్ స్టాలిన్, హెడ్‌నర్సు రవణమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించండి

**- సిఎం జగన్ పర్యటనపై అధికారులతో సమీక్షా సమావేశం**

**క్రోసూరు, జూన్ 6 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి పెదకూరపాడు నియోజకవర్గానికి వస్తున్న సిఎం వై.ఎస్.జగన్ పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ఈ నెల 12న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పెదకూరపాడు నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో క్రోసూరులో వివిధశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ సందర్భంగా క్రోసూరులో బహిరంగ సభ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సభకు స్వచ్ఛందంగా తరలివచ్చే ప్రజల కోసం అన్నిరకాల ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాల నుంచి తరలివచ్చే కార్యకర్తలు, ప్రజల కోసం అవసరమైన సౌకర్యాటు ఏర్పాటు చేయాలని సూచించారు. సభకు తరలివచ్చే వారికి పార్కింగ్ స్థలాలు ముందుగానే నిర్ణయించాలన్నారు. వేసవికాలం కావున ప్రజలకు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలని చెప్పారు. అత్యవసర వైద్యసేవల కోసం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు.



# బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సత్కారం

**సత్తెనపల్లి, జూన్ 6 ప్రభాతవార్త :** బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇంటర్‌లో అత్యధిక మార్కులు 941 సాధించిన వల్లూరు సుచరితను, తండ్రి శ్రీనివాసరావును సత్కరించారు. అదే విధంగా 10వ తరగతిలో అత్యధిక మార్కులు 585 సాధించిన ఉన్నవ ఎల్.వి.ఎస్.పి.ఆదర్శ్, తండ్రి ఉన్నవ ప్రసాద్‌ను వారు సత్కరించారు. బ్రాహ్మణ ఐక్యవేదిక తరపున జ్ఞాపిక, సర్టిఫికెట్‌ను అందించారు. వెంకటకృష్ణ ధర్మ పత్ని నాగరాజేశ్వరి జ్ఞాపకార్థం 1116లు నగదును బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు ఫణికృష్ణ, కోనంకి మారుతీ, ఉన్నవ రాజశేఖర్, ఎం.రాజశేఖర్, కొడవటి నాగపార్వతీయశర్మ పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధే వైకాపా ప్రధాన ధ్యేయం

**: మంత్రి విడదల రజని**

**యడ్లపాడు, జూన్ 6, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి రూపుదిద్దుతున్న ప్రతిపథకంలో ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధ్యే ప్రధాన ధ్యేయంగా నిర్ణయించి దానికనుగుణంగా పథకాల రూపకల్పన చేసి అందజేస్తున్నారని రాష్ట్ర వైద్య అరోగ్య శాఖా మంత్రి విడదల రజని పేర్కొన్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం రెండవరోజు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రారంభించిన సందర్భంగా అమె గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు లబ్దిదారులకు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రభుత్వం ప్రత్యేకంగా పథకాల దగ్గరనుండి అన్ని రంగాలలో ప్రత్యేక శ్రద్ధచూపి వారికి పెద్దపీఠవేస్తుందని, ఇది దేశంలో ఏప్రభుత్వం చేయని విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని, నామినేటెడ్ పదవులలో కూడా వీరికి సమాన ప్రాతినిధ్యం అందజేస్తున్నామని, అదేవిధంగా ప్రతి అర్హులైన పేదవాడికి పథకాలు అందేవిధంగా వార్డు వాలంటీర్లు కృషిచేస్తున్నారని, సచివాలయాల ద్వారా ప్రతి లబ్దిదారులడు ఇంటి వద్దనే వారికి మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



# పోలేరమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**యడ్లపాడు, జూన్ 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలోని శ్రీపోలేరమ్మ అమ్మవారి దేవాలయంలో రాష్ట్ర వైద్య అరోగ్య శాఖా మాత్యులు విడదల రజని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా అమె దేవాలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ నిర్వాహకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# నిమ్మల రామానాయుడు అరెస్టును ఖండించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జూన్6, ప్రభాతవార్త:** పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అరెస్ట్‌ను మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామానాయుడు ఆరెస్ట్ అనైతికం అని, ఎస్సీలకు అండగా నిలిస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మట్టి మాఫియా చెలరేగిపోతుందని ప్రత్తిపాటి అన్నారు. చించివాడ, పెరుగలంక భూములలో అక్రమంగా మట్టి తవ్వకాలను ప్రశ్నిస్తే దాడులు చేయడం, అరెస్ట్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ప్రత్తిపాటి అన్నారు.



# నారా చారిటబుల్ ట్రస్ట్‌కు పార్టీకి ఎలాంటి సంబంధం లేదు

**చిలకలూరిపేట, జూన్6, ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో నారా చారిటబుల్ ట్రస్ట్ పేరిట కొంతమంది సేవా కార్యక్రమాల పేరిట ముసుగులో రాజకీయాలు చేస్తూ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఆయోమయానికి గురిచేస్తున్నారని పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, రూరల్ మండలాల నాయకులు జవ్వాజి మదన్‌మోహన్, నాదెండ్ల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, యడ్లపాడు టిడిపి అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావులు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ నాయకులు కానీ, కార్యకర్తలు కానీ ఆ ట్రస్ట్ నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనవద్దని స్పష్టం చేశారు.



# ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా పెళ్లి ఖర్చుల కొరకు ఆర్థిక సహయం

**చిలకలూరిపేట, జూన్6, ప్రభాతవార్త:**

పట్టణంలోని 6వ వార్డుకు చెందిన నాగండ్ల రాజేశ్వరి కుటుంబానికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా ఆర్ధిక సహాయాన్ని అందించారు. మంగళవారం 6వ వార్డులోని రాజేశ్వరి నివాసానికి టిడిపి నాయకులు ఆరె మల్లిఖార్జునరావు, వార్డు కార్యదర్శి నాంపల్లి సురేష్ తదితరులు వెళ్లి ఆమె కుమారు భరత్ వివాహ ఖర్చుల నిమిత్తం రూ 20వేలు ఆర్థిక సహాయాన్ని ఆమెకు అందించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి ప్రత్తిపాటి ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార యక్రమంలో పార్టీ నాయకులు ఎ నాగేశ్వరారవు, షేక్ అల్లాభక్షు, షేక్ ఇమాం, జీ వెంకటేశ్వర్లు, ఎ వెంకటేశ్వర్లు, బాజీ, జీ శ్రీను, ప్రసాదు, ఎం అశోక్, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరంగా మొబైల్ అన్న క్యాంటిన్

**చిలకలూరిపేట, జూన్6, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ అన్న కా ్యంటిన్ ద్వారా పేదలకు అన్నదానం నిర్వహించడం ఎంతో మంది పేదలకు వరంగా మారిందని టిడిపి నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని గడియారస్థంభం సెంటర్‌లో 430మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అన్న క్యాంటిన్ ద్వారా రోజు పేదలకు రుచికరమైన భోజనవసతి కల్పిస్తునా ్నరని, టిడిపి నాయకులు, కార్యకర్తల ఆర్ధిక సహాయంతో అన్న క్యాంటిన్ ద్వారా పేదలకు కడుపునింపుతున్నారని తెలిపారు.



# గణపవరంలో రామాలయ ప్రతిష్టాపన కార్యక్రమం

**నాదెండ్ల, జూన్6, ప్రభాతవార్త:**

గణపవరం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం ప్రతిష్ట కార్యక్రమం బుధవారం జరగనున్నది. కాగా దీనికి సంబందించిన ప్రాథమిక ఎర్పాట్లు, పూజా కార్యక్రమాలలో చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరావు పాల్గొని పూజలు నిర్వహించారు. ఇదేవిధంగా గ్రామంలోని పలువురు దంపతులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.



# ఈదురు గాలులతో భారీ వర్షం

**విరిగిపడిన చెట్లు**

**కారంపూడి, జూన్ 6 ప్రభాతవార్త:** మండలంలో మంగళవారం ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశం కారుమబ్బులు కమ్మడం, భారీగా ఈదురు గాలులతో వర్షం కురవడంతో రోడ్లు జలమయమయ్యాయి. ఇళ్లపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి. దీంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. కారంపూడి, ఒప్పిచర్ల గ్రామాల్లో ఈదురు గాలులకు చెట్లు ఇళ్లపై విరిగిపడ్డాయి. విద్యుత్ శాఖాధికారులు యుద్ద ప్రాతిపదికన వాటిని తొలగించారు. ఈదురు గాలులతో వర్షం పడడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.



# ఐజీ సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిసిన వైసీపీ నేతలు

**కారంపూడి, జూన్ 6 ప్రభాతవార్త:** ఐజీ జే సత్యనారాయణను వైసీపీ మండల నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సత్యనారాయణను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఐజీని కలవడం సంతోషకరంగా ఉందని వైసీపీ నేతలు అన్నారు. ఐజీని కలిసిన వారిలో వైసీపీ యువ నాయకులు చిరుమామిళ్ల శ్రీకాంత్, చోట కరీం, వాల్మికి నరేంద్ర తదితరులు ఉన్నారు.



# పూర్తికాలపు కార్యదర్శిగా కసిన్యానాయక్

**కారంపూడి, జూన్ 6 ప్రభాతవార్త:** పంచాయతీరాజ్ శాఖలో పంచాయతీ కార్యదర్శుల కొరత కారణంగా ఒక్కొక్కరికి మూడు, నాలుగు పంచాయతీలకు ఇన్‌చార్జిలుగా కొనసాగే వారు. కారంపూడి మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా కె కసిన్యానాయక్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు మిర్యాల, పేటసన్నిగండ్ల, పెదకొదమగుండ్ల, కారంపూడిలకు కార్యదర్శిగా కొనసాగారు. మేజర్ గ్రామ పంచాయతీకి గతంలో కాశీ విశ్వనాథం కార్యదర్శిగా కొనసాగారు. బదిలీలలో భాగంగా పూర్తి కాలపు కార్యదర్శిగా కసిన్యానాయక్‌ను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు అందించారు.



# 300 మందికి పులిహోర, కేసరి పంపిణీ

**కారంపూడి, జూన్ 6 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కారంపూడిలోని గాంధీబొమ్మ సెంటర్లో వాసవీ సేవాదళ్ చలివేంద్రం వద్ద మంగళవారం కాకుమాను సుబ్బరత్నం జ్ఞాపకార్థం 300 మందికి పులిహోర, రవ్వకేసరి పంపిణీ కార్యక్రమం భార్గవ్, కల్యాణ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవీ సేవాదళ్ అధ్యక్షుడు బవిరిశెట్టి రామారావు, కోట నరేష్, కరాలపాటి నరసింహారావు, లక్ష్మి, ఆదినారాయణ, విజయలక్ష్మి, పూర్ణచంద్రరావు, కృష్ణవేణి, చంద్రశేఖర్, బొంకూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**గురజాల, జూన్ 6 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీపాతపాటమ్మ ఆలయంలో మంగళవారం స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన భక్తులకు, వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ మీసాల దానియేలు చేతుల మీదుగా ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుండా కాశీ విశ్వనాథం, కల్యాణ్‌బాజి, బండి రవి, కౌన్సిలర్ చింతకాయల కల్యాణ్, వందనపు మల్లికార్జునరావు, చింతపల్లి కొండలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలను విక్రయించాలి

**మాచర్ల, జూన్ 6 ప్రభాతవార్త:** విత్తన దుకాణాల యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తలను విక్రయించాలని ఏడీఏ జగదీశ్వరరెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలోని విత్తన దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాల ధరల పట్టికను షాపులో ప్రదర్శించాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి బిల్లులు అందించాలన్నారు. పంటకాలం పూర్తయ్యే వరకు రైతులు ఆ బిల్లులను భద్రపరుచుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విత్తన దుకాణాల యజమానులను హెచ్చరించారు. ఈ తనిఖీలో ఏవో లక్ష్మారెడ్డి, ఎంపీఈవోలు ప్రతాప్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# పొగ తాగుట ఆరోగ్యానికి హానికరం

**వైద్యాధికారి ప్రసాదరావు**

**మాచవరం, జూన్ 6 ప్రభాతవార్త:** పొగాకు నుంచి తయారైన చుట్ట, బీడీ, సిగరెట్ పొగ తాగుట వలన అనారోగ్యానికి హానికరమని వైద్యాధికారి ప్రసాదరావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి ప్రసాదరావు మాట్లాడుతూ పొగ తాగుట వలన ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, పొగాకు నమలడం వలన నోటి క్యాన్సర్ వస్తాయన్నారు. ఆరోగ్య విస్తరణాధికారి పట్టాభి మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగుట చట్టరీత్యా నేరమన్నారు. పొగ తాగే వారి నుంచి గర్భిణీలు, చిన్నారులు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు చిన్నమ్మ, సురేష్, ప్రభాకరరావు, స్టాఫ్ నర్సు శాంతమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అతిసారా నిరోధానికి కృషి చేయాలి

**జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ గీతాంజలి**

**మాచవరం, జూన్ 6 ప్రభాతవార్త:** అతిసారా నిరోధానికి కృషి చేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ గీతాంజలి సిబ్బందికి సూచించారు. ప్రతినెలా జరిగే ఆశా డే



కార్యక్రమ పర్యవేక్షణలో భాగంగా మంగళవారం ఆమె మండల కేంద్రమైన మాచవరం పీహెచ్‌సీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈనెల 17వ తేదీ వరకు అతినారా నిరోధక పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఆశా కార్యకర్త ఐదేళ్లలోపు చిన్నారులున్న ప్రతి ఇంటికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించి ద్రావణం తయారు చేసే విధానం తెలపడంతోపాటు జింకు ట్యాబెట్లు అందించాలన్నారు. తీవ్రత ఎక్కువగా ఉంటే ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. ఐదేళ్లలోపు చిన్నారుల్లో డయేరియా మరణాలు లేకుండా చూడాలన్నారు. 100 శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, వైద్యాధికారి చక్రవర్తి, సూపర్‌వైజర్లు పట్టాభి, సురేష్, చెన్నమ్మ, రోజుమేరీ, సంధ్యకుమారి, స్టాఫ్ నర్సు శాంతమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభాస్ తనలోని రాముడిని బయటకు తీసుకొచ్చారు : చినజీయర్



మానవునిలందరిలో రాముడున్నాడని అయితే ఆ రాముడిని బయటికి తేవటం అవసరం అని, నటుడు ప్రభాస్ తనలోని రాముడిని బయటకి తీసుకొచ్చాడని చినజీయర్‌స్వామి అన్నారు.. ఇలాంటి మహోన్నత కార్యక్రమాలు చేస్తున్న హీరో ప్రభాస్‌కు ఏడుకొండలపైన ఉన్న వెంకటేశ్వరుని ఆశీస్సులు పరిపూర్ణంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.. పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ నటించిన తాజా చిత్రం ఆదిపురుష్ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను మంగళవారం రాత్రి తిరుపతిలో ఘనంగా నిర్వహించారు.. ఇక్కడి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మైదానంలో జరిగిన ప్రీరిలీజ్ కార్యక్రమంలో త్రిదండి రామానుజ చినజీయర్‌స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జీయర్‌స్వామి శ్రీరాముని చరిత్రపై ఎన్నో ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. యువతరం తమలోని మంచివాడైన రాముడుని బయటకు తేవాలని జీయర్ పిలుపునిచ్చారు. దర్శకుడు ఓంరౌత్ .. చరిత్రను సామాన్య మానవుడికి చూపించేందుకు ఈ దేశం ప్రపంచంలోని యువతకు చూపించేందుకు ప్రయత్నిస్తున్నందుకు భగవంతుడి ఆశీస్సులు అందుకుంటున్నారని అన్నారు. రాముడు మహాపురుషుడు అని, మానవజాతికి ఆదర్శనీయుడు అన్నారు. శ్రీరాముడుపూ చాలా సినిమాలు వచ్చాయని, కానీ ఆ తరం దాటిందని, ఇప్పటి తరానికి మళ్లీ రాముడు కావాలి అన్నారు. ఈ తరానికి సంబంధించిన టెక్నాలజీతో రాముడు కావాలన్నారు. అందుకు అనుగుణంగా విజువల్ టెక్నాలజీతో శ్రీరాముడుని చూపిస్తున్నారని అన్నారు. కేవలం దేశానికి మాత్రమే కాదు ప్రపంచానికే చూపిస్తున్నారని అన్నారు. ఆదిపురుష్ టీంకు నా ఆశీస్సులు అందజేస్తున్నానని జీయర్ స్వామి పేర్కొన్నారు. శ్రీరాముడిపై సినిమా తీశారు కాబట్టి తాను ఇలాంటి సినిమా వేదికపైకి తొలిసారిగా వచ్చానని జీయర్ స్వామి తెలిపారు. హీరో ప్రభాస్ మాట్లాడుతూ, జైశ్రీరామ్ అంటూ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అభిమానులకు ధన్యవాదాలు అన్నారు. అభిమానుల ఇచ్చిన ఎంకరేజ్‌మెంట్‌తోటీం ఒక యుద్ధం చేసిందన్నారు.. ప్రతిఒక్కరూ 20 గంటలపాటు ఈసినిమా కోసం పనిచేశారన్నారు. చిరంజీవిగారు అన్నారు .రామాయణం చేస్తున్నావారు అని అన్నారని. అందరికీ ఈ అదృష్టం దొరకదని, నీకు దొరకటం అదృష్టం అన్నారు. టీం మొత్తానికి ధన్యవాదాలు అన్నారు. తిరుపతిలోనే పెళ్లిచేసుకుంటాను ఎప్పుడైనా అన్నారు. ట్రైలర్ అందరినీ నచ్చిందన్నారు. ఈసినిమా చేయటం మా అదృష్టం అన్నారు. చినజీయర్‌స్వామిగారు ఈఈవెంట్‌కు రావటం మా అదృష్టమన్నారు. ఈ సినిమా అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. ఈచిత్రంలో జానకిగా కృతి నటించిందన్నారు. సీతా క్యారెక్టర్‌కు చాలా ఇంపార్టెంట్ అన్నారు. అందుకే ఆమెను ఎంపిక చేశారన్నారు. ఏడాదికి రెండు, మూడు సినిమాలు చేస్తానని అన్నారు. ఈవెంట్ కండక్టర్ ప్రశాంత్‌వర్మకు అభినందలు అన్నారు.

## పెళ్లా... తిరుపతిలోనే చేసుకుంటా: ప్రభాస్

కృతిసనోన్, భూషణ్‌కుమార్, రాజేష్ నాయుడు, దర్శకుడు ప్రవీణ్ సత్తారు, వివక్ కూచిభొట్ల, తలానీ, తిరుపతి ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, టిసిరీస్ తరపున శిరీష్, నీరజ్‌జీ, కల్యాణ్‌జీ, శివాంగ్, యూవీ క్రియేషన్స్ నుంచి ప్రమోద్, విక్రమ్, రాఘవ్‌దూపే, వంశీ, చౌదరి, ఆదాబ్, రాజున్, టీం సభ్యులతోపాటు మనోజ్, గుల్షన్‌కుమార్ సతీమణి,

**జోరున వర్షంలో అభిమానుల కేరింతలు**

మంగళవారం రాత్రి తిరుపతిలో జరిగిన ఈ కార్యక్రమానికి నటీనటులు, సాంకేతిక స్టిబంది ముంబై నుంచి విచ్చేవారు.. అయితే ఆ తర్వాత కుండపోతగా కురుస్తున్నభారీ వర్షం రాత్రి దాకా కొనసాగింది.. ప్రభాస్ అభిమానులు తన అభిమాన హీరోని తన పూర్తి వైభవంతో శ్రీరాముడిగా చూసి ముందు ఆయన్ని చూడాలని ఉత్సాహంగా విచ్చేశారు.

# 'ఉస్తాద్ భగత్‌సింగ్' కోసం భారీ సెట్

గబ్బర్‌సింగ్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్‌కల్యాణ్, బ్లాక్‌బస్టర్ దర్శకుడు హరీశ్‌శంకర్ రెండోసారి చేతులు కలిపారు.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై రవిశంకర్, నవీన్ యెర్నేని భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ డెడ్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఉస్తాద్ భగత్‌సింగ్ నెక్స్ట్ షూటింగ్ షెడ్యూల్ త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది.. ప్రస్తుతం ప్రొడక్షన్ డిజైనర్ ఆనంద్ సాయి పర్యవేక్షణలో ఉస్తాద్ భతగ్‌సింగ్ కీలక షెడ్యూల్ కోసం భారీ సెట్‌ను నిర్మిస్తున్నారు. ఈ కీలక షెడ్యూల్‌లో పవన్‌తోపాటు సినిమాలో ఇతర ప్రముఖ తారాగణం



పాల్గొననుంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్, మొదటి ఫస్ట్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. పవన్‌కల్యాణ్ పోలీసు ఆఫీసర్‌గా, మాస్, ఎనర్జిటిక్, డైనమిక్ క్యారెక్టర్‌లో కన్పించనున్నారు. ఈచిత్రంలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల, హీరోయిన్‌గా నటిస్తోంది.. అశుతోష్ రానా, నవాబ్‌షా, కెజిఎఫ్ ఫేమ్ అవినాష్, గౌతమి , నర్రా శ్రీను, నాగమహేష్, టెంపర్ వంశీ సపోర్టింగ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈచిత్రం కోసం అగ్రశ్రేణి సాంకేతిక బృందం పనిచేస్తోంది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు..

# శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న 'ఓహ్'

జీవిత బడుగు సమర్పణలో ఏకరీ ఫిలిమ్స్ పతాకంపై రఘురామ్ హీరోగా, కృతిశెట్టి, నైనా పాఠక్ హీరోయిన్స్‌గా ఇదివరకే పలు చిత్రాలకు దర్శకత్వం వహించిన సత్యనారాయణ ఏకరీ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం ఓహ్... కుటుమనాలి వంటి అందమైన ప్రదేశంలో మొదటి, రెండో షెడ్యూల్‌ను ఆగ్రాలో, మూడవ షడ్యూల్ హైదరాబాద్‌లో విజయవంతంగా షూటింగ్ పూర్తిచేసుకుంది. ఈనెల 10 నుంచి రెండు ఫైట్స్ వరంగల్‌లో, 17 నుంచి గోవాలో మరోపాట చిత్రీకరించనున్నారు.. చిత్ర దర్శక, నిర్మాత సత్యనారాయణ మాట్లాడుతూ, కులుమనాలి బ్యాక్‌డ్రాప్ లో వస్తున్న ప్యూర్ లవ్‌స్టోరీ అన్నారు. మన భూమికి గ్రీనరీ ఎంత అవసరమో అలాగే మనం ఒక తెలుపును చూస్తే ఎలా ప్యూరిటీగా ఫీల్ అవుతామో ఈసినిమాకు అలాంటి ఫీల్ అయ్యే నేచర్ ఎంతో అవసరం అయినందున అక్కడున్న మంచుకొండలు, సెల యేర్లు ప్రకృతి అందాలతో ప్రేక్షకులకు కొత్త అనుభూతి నివ్వాలనే ఉద్దేశ్యంతో మనాలికి వెళ్లి షూట్ చేయటం జరిగింద న్నారు. ఇప్పటివరకు కులుమనాలి, ఆగ్రా, హైదరాబాద్ వంటి ప్రదేశాల్లోషూటింగ్ జరిగిందన్నారు. ఐదు పాటలు, మూడు ఫైట్లతో ప్రేక్షకులు మెచ్చేలా ఒక కొత్త ప్రేమకథను తెరకెక్కిస్తున్నామని తెలిపారు. అన్నికార్యక్రమాలు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 29న థియేటర్లలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. హీరో రఘురామ్ మాట్లాడుతూ, మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న అందమైన లొకేషన్స్‌లో తెరకెక్కుతోందన్నారు. ప్రేక్షకులు కొత్త అనుభూతికి గురవుతారని తెలిపారు. అవకాశం కల్పించిన మేకర్స్‌కు థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ కృతిశెట్టి, నైనా పాఠక్ తదితరులు మాట్లాడారు.



# 'అన్‌స్టాపబుల్' నాన్ స్టాప్ ఫన్‌రైడర్

**డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్‌స్టాపబుల్.. బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగానటిస్తున్నారు. ఈచిత్రంలో నక్షత్ర, అక్సాఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏ2బి ఇండియా ప్రొడక్షన్‌లో రజిత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. జూన్ 9న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానున్న నేపథ్యంలో హీరో విజె సన్నీ మీడియాతో మాట్లాడారు.**

**బిగ్‌బాస్ తర్వాత ఎలాంటి అవకాశాలు వచ్చాయి?**

బిగ్‌బాస్ తర్వాత కొత్త నిర్మాణ సంస్థల నుంచి చాలా మంది సంప్రదించారు. అయితే కథలన్నీ ఎక్కువగా మాస్‌కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నవే వచ్చాయి.. నాకు కామెడీ థ్రిల్లర్, హారర్ కామెడీ కథలు చేయాలని ఉండేది.. పక్కింటి కుర్రాడిలా అన్పించే పాత్రలు చేయాలని ఉంది.. ఇలాంటి సమయంలో అన్‌స్టాపబుల్‌లాంటి అన్ లిమిటెడ్ ఫన్ కథ విన్నాను. బాగా నచ్చింది. కథ విన్నంతసేపు నవ్వుతూనే ఉన్నాను. కథనినమ్మి చేసిన చిత్రమిది..

**ఇందులో చాలా మంది సీనియర్ నటీనటులు ఉన్నారు కదా.. వాళ్లతో పనిచేయటం ఎలా అన్పించింది?**

చాలా ఫ్రెండ్లీగా చేశ్శాం. అందరూ చాలా మంది కంఫర్ట్‌జోన్ కల్పించారు. పృధ్వీగారితో మంచి స్నేహం ఏర్పడింది.. అలాగే పోసాని, రాజారవీంద్ర, రఘుగార్లు ఇలా అందరితోపనిచేయటం మంచి అనుభూతి. నన్నుఎపుడూ కత్తివాడిలా ట్రీట్ చేయలేదు. నేను నాటకరంగం నుంచి రావటం కూడ ప్లస్ అయ్యింది.



**సప్తగిరితో పనిచేయటం ఎలా అన్పించింది?**

సప్తగిరి చాలా ఎనర్జిటిక్. సీన్‌లో ఆయన ఉండే ఇన్వాల్వ్‌మెంట్ నెక్స్ట్ లెవ్ ఉంటుంది. సీన్ ఇచ్చిన వెంటనే ఆయన ఒక ప్లాన్‌లో ఉంటాడు.. ఆ ప్లాన్‌ని మనం క్యాచ్‌చేసుకోవాలి.. తనని పరిశీలించాను కాబట్టి అతనికి తగట్టు నేను వెళ్లాలని డిసైడ్ అయిపోయాను.. చాలా స్పోర్టివ్ స్పిరిట్‌తోవర్క్‌చేశాం.

**కామెడీ ఎంటర్‌టైనర్ చేయటం ఇదే తొలిసారి కదా.. సవాల్‌గా అన్పించిందా?**

లేదు.. చాలా ఎంజాయ్ చేస్తూ సినిమా చేశా. నాకు కెమెరా కొత్తకాదు. కెమెరా నటన అలవాటే కాబట్టి చాలా ఎంజాయ్ చేశా.. కెమెరా ముందుకు వెళితే తెలియని ఎనర్జీ వచ్చింది.

**అన్‌స్టాపబుల్ టైటిల్ పెట్టటానికి కారణం?**

నేను బాలకృష్ణగారికి పెద్ద అభిమానిని.. అలాగే ఆ షోకి కూడ. ఈ టైటిల్ పెట్టాక డైరెక్టర్ రత్నబాబు గారిని అడిగాను. మన టైటిల్ అన్‌స్టాపబుల్ అన్ లిమిటెడ్ ఫన్‌ని రిప్రజెంట్ చేస్తుంది..అలాగే టైటిల్ జనాల్లో ఉంది కాబట్టి అన్‌స్టాపబుల్ యాప్ట్‌గా ఉంటుందని చెప్పారు.

**ఎలాంటి సినిమాలు, పాత్రలు చేయాలని అనుకుంటున్నారు?**

ఎటిఎం చూసి దర్శకడు హరీశ్‌శంకర్‌గారు ప్రశంసించారు. ఆయన ప్రశంస నాలోఇంకా ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఏపాత్రనూనా చేయగలననే నమ్మకం ఉంది.. నేను ఏ పాత్ర చేయటానికైనా సిద్దంగా ఉన్నాను.. ఒక ఆర్టిస్టుగా ముందుకు వెళ్లాలని ఉంది. హీరోగా ఓ పెద్ద హీరో సినిమాలో చిన్న క్యారెక్టర్ చేయటానికి కూడ రెడీగా ఉన్నాను.

**కొత్త ప్రాజెక్టుల గురించి?**

రెండు సినిమాలు జరుగుతున్నాయి. ఒకటి ఫన్, మరొకటి సస్పెన్స్‌థ్రిల్లర్.



న్యూ ఈవెంట్ పిక్: భార్య నమ్రతా శిరోద్కర్, కూతురు సితారతో సూపర్‌స్టార్ మహేష్‌బాబు

# నితిన్, రష్మిక చిత్రం మ్యూజిక్ సిట్టింగ్స్

యంగ్ హీరో నితిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న, టాలెంటెడ్ మేకర్ వంశీ కుడుముల కాంబినేషన్‌లో 'విఎన్‌ఆర్ ట్రిఓ' ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం లో అత్యతం భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.. ఈచిత్రానికి జాతీయ అవార్డుగ్రహీత జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. చిత్ర బృందం చెన్నైలో మ్యూజిక్ సిట్టింగ్స్‌ను ప్రారంభించింది. ప్రముఖ లిరిక్ రైటర్ శ్యామ్ కాసర్ల కూడ ఇందులో చేరారు.. పనులు శరవేగంగా ప్రారంభ మయ్యాయి.. ఈ కాంబినేషన్ ప్రేక్షకులకు పండుగలా ఉండబో తోంది.. ఈచిత్రంలో నితిన్ స్టైలిష్ అవతార్‌లో కన్పిస్తున్నారు. రష్మిక మందన్న అల్ట్రా మోడ రన్ లుక్‌లో కన్పించ నుంది.. నితిన్, రష్మిక పుట్టినరోజుల సంద ర్భంగా మేకర్స్ విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.. నటకిరీటి రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ చిత్రంలో కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేయనున్నారు.



# ట్రాన్స్‌ఫార్మర్స్: రైజ్ ఆఫ్‌ది బీస్ట్స్



పాత, కొత్త పాత్రల సమ్మేళనాన్ని చూడాలనేది ట్రాన్స్‌ఫార్మర్స్ అభిమానులందరికీ ఒక కల.. ది ఫ్రాంచైజీ ఏడవ చిత్రం ట్రాన్స్‌ఫార్మర్స్ రైజ్ ఆఫ్ ది బీస్ట్స్, ఆ కల నిజమైందా. దర్శకుడు స్టీవెన్ కాపుల జూనియర్ చలన చిత్రం అంతటా అనే ఆహ్లాదకరమైన ఈస్టర్ గుడ్లు, మరి స్లీ విజువల్ నోడ్స్‌తో సహా నిర్ధారిస్తుంది. ఆటోబోటోలు, మరియు డిసెప్టికాన్‌ల మధ్య శాశ్వతమైన యుద్ధానికి మించి ట్రాన్స్ ఫార్మర్స్ సాగాను తరలించటం అతని లక్ష్యం.. ఆన్ ట్రాన్స్‌ఫార్మర్స్ రైజ్ ఆఫ్ ది బీస్ట్స్ థియేటర్లలో ఈనెల 9న ఇంగ్లీషు, హిందీ, తమిళ, మరియు యాంప్ 2డి, 3డి, 4డి మరియు ఐమ్యాక్స్‌లో తెలుగులో రాబోతోంది. దర్శ కుడు స్టీవెన్ కాపుల్ జూనియర్ మాట్లాడుతూ, మేం ఆటోబోట్‌లతో తొలిసారిగా మృగాలు ఇంటరాక్ట్ అవుతున్నామనాఉ. లైవ్ యాక్షన్, మరియు కథ 90ల మధ్య జరుగుతుంది.. ఈ ధారాహిక నిజంగా ప్రసారం అవయినపుడు , ఇది చాలా బాగుందన్నారు.. భిన్నమైందన్నారు.. ఇందులో ది ట్రాన్స్‌ఫార్మర్స్ ది మూవీకి కచ్చితంగా కొన్ని గౌరవాలు ఉన్నాయన్నారు.. మాకు ఓజీ ఉందన్నారు, వాయిస్ యాక్టర్ పీటర్ కల్లెన్ ఆప్టిమస్ ప్రైమ్ వాయిస్‌ను చేస్తున్నారన్నారు.. అయితే మా వద్ద ప్రైమ్ ఒరిజినల్ కూడ ఉందన్నారు. గతానికి నివాళులు అర్పిస్తూనే మేం ఈచిత్రంలో బ్రాంచ్ చేస్తున్నామన్నారు.. కాబట్టి అభిమానులు దీన్ని ఆదరిస్తారని భావిస్తున్నామన్నారు. ఈ చిత్రానికి స్టీవెన్ కాపుల్ జూనియర్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఆంథోనీ రామోస్, డొమినిక్ పిష్ బ్యాక్ నటించారు. ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

# రామ్ మూవీ మైసూర్ షెడ్యూల్

బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మూవీ బోయపాట ర్యాపో షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. చిత్రబృందం మంగళవారం మైసూరులో చివరి షెడ్యూల్‌ను ప్రారంభించింది.. ఈనెల 15వరకు జరగనున్న ఈషెడ్యూల్‌లో ఓ ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్, ఓపాటను చిత్రీకరించనున్నారు.. ఈ షెడ్యూల్‌తో ఒక్కపాట మినహా సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. మైసూరు విమానాశ్రయంలో దిగిన రామ్ పోతినేని, శ్రీలీల కాండీడ్ పిక్చర్స్ పోస్టర్స్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. రామ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన



ఫస్ట్ థండర్ రామ్‌ను రగ్డ్ లుక్‌తోమాస్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేసింది. ఫస్ట్ థండర్‌కు మంచి స్పందన వచ్చింది.. తమన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలు నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్నారు. జీస్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తున్నారు.

# 'భీమదేవరపల్లి బ్రాంచి'

డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపల్లి నిర్మించిన చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి.. ఈచిత్రంలో బలగం ఫేమ్ సుధాకర్‌రెడ్డి, అంజి వల్గమాన్, సాయిప్రసన్న అభిరూప ప్రధాన పాత్రల్లో నటించారు. రమేష్ చెప్పాల రచన, దర్శకత్వంలో గ్రామీణ నేపథ్యంలో అత్యంత సహజమైన పాత్రలతో, నవ్విస్తూనే భావోద్వేగానికి గురిచేసేలా ఈసినిమాను తీర్చిదిద్దారు.. ఈ సినిమాలో రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, సీనియర్ నేత అద్దంకి దయాకర్ నటించటం సినిమా పై ఆసక్తి రేకెత్తిస్తోంది.. ఈ మధ్య భీమ దేవ రపల్లి బ్రాంచి ప్రివ్యూషో చూసిన సినీ ప్రముఖులు ఐదురుగు మం త్రులు, ముగ్గురు ఎంపిలు ఈసిని మా ఆద్యంతం ఆకట్టుకుందని, రచయిత, దర్శకుడు రమేష్ చెప్పాలపై ప్రశంసలు కురిపిం చారు. ఈచిత్రం ఒక ఆర్గానిక్ గ్రామీణ చిత్రం. రెండు గంటలపాటు ప్రేక్షకుడిని నవ్వించే చిత్రమని మేకర్స్ తెలిపారు. మార్మూల గ్రామంలో జరిగిన సంఘటన దేశవ్యాప్తంగా సెన్సేషనల్ అయ్యింది. ఆ హాట్ టాపిక్ ఆధారంగా ఈసినిమాను నియో రియలిజం జానర్‌లో చిత్రీకరించారు.. ఈ జానర్‌లో వస్తున్న మొదటి తెలుగు చిత్రం కావ టం విశేషం.. ప్రతిఒక్కరినీ తమ గ్రామానికి తీసుకెళ్తుందని అన్నారు. విడుదలకు సిద్ధమైన ఈచిత్రం నుంచి వచ్చిన పాటలు, ప్రమోషనల్ స్టఫ్ సినిమాపై ఆసక్తి రేకెత్తించింది.. ఈసినిమా కంటెంట్ నచ్చిమైత్రీ మూవీ మేకర్స్ రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చింది. జూన్ 23న ఈచిత్రం రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు.



# భారత్ నేవీ మరో ఘనత

## నీటిలోని లక్ష్యాన్ని ఛేదించిన స్వదేశీ టార్పెడో



**న్యూఢిల్లీ, జూన్ 6:** భారత నౌకాదళం అమ్ములపొదిలోకి మరో కొత్త అస్త్రం చేరబోతోంది. స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన భారీ టార్పిడోనే నేవీ మంగళవారం పరీక్షించింది. నీటిలోపల ఉన్న లక్ష్యాన్ని ఈ టార్పిడో విజయవంతంగా ఛేదించింది. ఇందుకు సంబంధించిన విడియోను నేవీ ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. 'నీటి అడుగున ఉండే లక్ష్యాలను కచ్చితంగా ఛేదించగల ఆయుధాల కోసం నేవీ, డిఆర్‌డివో సాగిస్తున్న అన్వేషణలో ఇదో కీలక మైలురాయి. స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన హెవీ వెయిట్ టార్పిడోతో నీటిలోని లక్ష్యాన్ని ధ్వంసం చేశాం. ఆత్మనిర్భరతలో భాగంగా భవిష్యత్తులో మా పోరాట సంసిద్ధతకు ఇది నిదర్శనం' అని నేవీ రాసుకొచ్చింది. అయితే ఈ టార్పిడో పేరును గానీ, ఇతర ఫీచర్లను గానీ నౌకాదళం ఇప్పుడే బయటపెట్టలేదు. హిందూ మహా సముద్రంలో చైనా కారణంగా ముప్పు పెరుగుతున్న వేళ, నేవీ ఈ ప్రయోగం చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా ఇప్పటికే భారత నౌకాదళానికి వరుణాస్త్ర అనే అధిక బరువు గల టార్పిడో ఉంది. ఇది స్వయం చోదిత, నీటి అడుగు నుంచి ప్రయోగించే క్షిపణి. 30 కిలోమీటర్ల దూరంలో ఉండే లక్ష్యాలను ఛేదించేందుకు జాలాంతర్గామి నుంచి శత్రునౌకల పైకి దీన్ని ప్రయోగిస్తారు.

# కాంగ్రెస్‌కు షాకివ్వబోతున్న సచిన్ పైలట్

## 11న కొత్త పార్టీ?



**జైపూర్, జూన్6:** మరో నాలుగైదు నెలల్లో ఎన్నికలుజరగనుండగా రాజస్థాన్ కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు రగులుతూనే ఉన్నాయి. ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్, మాజీ డిప్యూటీ సిఎం సచిన్‌పైలట్ మధ్య గత నాలుగేళ్లుగా జరుగుతున్న ఆధిపత్యపోరు చల్లార్చడానికి అధిష్టానం చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడంలేదు. ఈ నేపథ్యంలో సచిన్‌పైలట్ సొంత కుంపటి పెట్టుకోవడానికి సిద్ధమైనట్లు ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఆయన కాంగ్రెస్‌తో తెగదెంపులు చేసుకుని, కొత్త పార్టీని ప్రకటించబోతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ముహూర్తం జూన్11గా నిర్ణయించినట్లు సమాచారం. గత ఎన్నికల సమయంలో రాజస్థాన్ కాంగ్రెస్ పిసిసి చీఫ్‌గా ఉన్న సచిన్‌పైలట్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించారు. తనకు సిఎం పదవి దక్కుతుందని భారీగా ఆశలు పెట్టుకున్న సచిన్‌కు హైకమాండ్ మొండిచేయి చూపింది. అశోక్ గెహ్లాట్‌కు కట్టబెట్టడంతో అప్పటి నుంచి అసంతృప్తితో రగిలిపోతున్నారు. 2020లో తిరుగుబావుటా ఎగురవేసి తన వర్గం ఎమ్మెల్యేలు 17 మందితో క్యాంపు రాజకీయాలకు తెరతీశారు. కానీ, అధిష్టానం నచ్చచెప్పడంతో అలక వీడారు. అప్పటి నుంచి అశోక్ గెహ్లాట్, సచిన్ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతోంది. వీలుచిక్కినప్పుడల్లా సిఎంను టార్గెట్‌గా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. ఇద్దరి మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఇటీవల సొంత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాదయాత్ర సైతం చేసి వార్తల్లో నిలిచారు. ఈ నేపథ్యంలో అధిష్టానం ఇద్దరిని పిలిచి సయోధ్య చేసింది. అంతా సర్దుకుటుందని కాంగ్రెస్ ఊపిరి పీల్చుకునే లోపు సచిన్‌పైలట్ బాంబు పేల్చేందుకు సిద్ధమయ్యారు. ఈ యేడాది డిసెంబర్‌లో రాజస్థాన్ శాసనసభకు ఎన్నికలు జరగనుండగా సచిన్‌పైలట్ వ్యవహారం చర్చ నీయాంశమయింది. సిఎం పదవి కోసం ఇప్పటిదాకా ఆయన ప్రయత్నిలు ఫలించక పోవడంతో చివరకు కొత్త పార్టీ పెట్టుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆయన పెట్టబోయే పార్టీ పేర్ల ప్రచారం ఊపందుకున్నాయి. ప్రోగ్రెసివ్ కాంగ్రెస్, లేదా రాజ్‌జనసంఘర్ష పార్టీ అనే పేర్లను పరిశీలిస్తున్నారని ఇప్పటికే ఇసి వద్ద రిజిస్టర్ చేయించారని సమాచారం. జూన్ 11న తన తండ్రి రాజేశ్‌పైలట్ వర్ధంతి కావడంతో ఆ రోజునే పార్టీ పేరు ప్రకటించడం ఏ కారణం అని అంటున్నారు. యేటా ఆ రోజు తన అభిమానులతో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు సచిన్‌పైలట్ నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగానే కొత్త పార్టీ ప్రకటించబోతున్నట్లు సచిన్ మద్దతుదారులు సమాచారం వస్తోంది.



# అఫ్ఘానిస్థాన్‌లో బాంబుపేలుడు

## డిప్యూటీ గవర్నర్ మృతి

**కాబూల్, జూన్6:** ఆఫ్ఘానిస్తాన్‌లో తాలిబన్లకు గట్టి దెబ్బ తగిలింది. ఆ దేశంలోని బదాక్షన్ ప్రావిన్స్ డిప్యూటీ గవర్నర్ నాసిర్ అహ్మద్ అహ్మది కారుబాంబు పేలుడులో మృతి చెందారు. ఈ ఘటన విషయాన్ని ప్రావిన్షియల్ అధికారి వెల్లడించారు. ప్రావిన్షియల్ ఇన్ఫర్మేషన్ ఆఫీస్ అధిపతి ముజాహిదీన్ అహ్మది మాట్లాడుతూ కారు బాంబు పేలుడులో నాసిర్ అహ్మద్ అహ్మది, ఆయన డ్రైవర్ సహా మరణించగా మరో ఆరుగురు పౌరులు ఈ దాడిలో గాయపడ్డారు అని తెలిపారు. ఈ బాంబుపేలుడు వెనుక ఎవరున్నారన్న విషయం మాత్రం ఇప్పటి వరకు స్పష్టంగా తెలియరాలేదు. చాలా వారాల తర్వాత తాలిబన్ పాలనలో చోటు చేసుకున్న అతిపెద్ద పేలుడు ఇదే. ఆత్మాహుతి దాడికి పాల్పడిన వ్యక్తి ఓ కారులో పేలుడు పదార్థాలను నింపుకుని అహ్మది ప్రయాణిస్తున్న వాహనం సమీపంలోకి దూసుకొచ్చి పేల్చేసుకున్నాడు. ఈ ప్రావిన్స్‌లో సాంస్కృతిక, సమాచార విభాగానికి అహ్మది అధిపతిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఐసిస్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా తాలిబన్ ప్రభుత్వం ఇప్పటికే దాడులు మొదలుపెట్టింది. మరోవైపు ఐసిస్ ఉగ్రవాదులు పలునగరాల్లో తీవ్రమైన దాడులు చేశారు. మార్చిలో బల్ఖ ప్రావిన్స్ గవర్నర్‌ను చంపినట్లు ప్రకటించుకొంది. గనులశాఖ అధిపతిని కూడా బాంబు పేలుడులో హత్య చేసింది.

# కుక్క మాంసం ఎగుమతుల నిషేధం కొట్టివేసిన హైకోర్టు

**గువాహతి, జూన్ 6:** కుక్క మాంసం ఎగుమతులు విక్రయాలపై నిషేధం విధిస్తూ నాగాలాండ్ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని గువాహతి హైకోర్టుచెందిన కోహిమా బెంచ్ కొట్టివేసింది. వాణిజ్య అవసరాలకోసం కుక్కల దిగుమతి వాటితో వర్తకం, రెస్టారెంట్లలో వాణిజ్య ప్రతి పదికన అమ్మకాలు, వాటి మాంసం విక్రయాలను నిషేధిస్తూ నాగాలాండ్‌కేబినెట్ నిర్ణయించింది. నిషేధ ఉత్తర్వులు జారీచేసేందుకు ప్రధాన కార్యదర్శి తగిన వ్యక్తి కాదని హైకోర్టు వెల్లడించింది. నిజానికి ఈనిషేధం 2020 నవంబరులోనే సింగిల్‌బెంచ్ ధర్మాసనం తాత్కాలికంగా నిలిపివేసింది. దీనిపై ఇపుడు హైకోర్టు కోహిమా బెంచ్ జస్టిస్ మర్లివంకున్ ఆధ్వర్యంలోని ధర్మాసనం తీర్పుచెప్పింది. కోహిమా మున్సిపల్ కౌన్సిల్‌పరిధిలో శునకాలతో వ్యాపారం నిర్వహించే లైసెన్స్‌డ్ వర్తకులు ఈ పిటిషన్‌దాఖలుచేసి రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్‌చేసారు. ఆహారభద్రత చట్టాన్ని తప్పుగా అన్వయిస్తూ రాష్ట్రప్రభుత్వం నోటిఫికేషన్ విడుదలచేసిందని ఆరోపించారు. జంతు వులు అనే నిర్వచనం కింద శునకాలను పేర్కొనని విషయాన్ని జడ్జి లేవనెత్తారు. శునకాల వర్తకంతో పిటిషనర్లు ఆదాయం ఆర్జిస్తున్న విషయాన్ని గుర్తుచేస్తూ వారికి అనుకూలంగా ఆదేశాలు జారీచేసారు.

# ఉక్రెయిన్‌లో నోవా కఖోవ్కా డ్యామ్ పేల్చివేత!

## ముంచుకొచ్చిన వరద



**కీవ్, జూన్ 6:** ఉక్రెయిన్ భయపడినంతా జరిగింది. మంగళవారం తెల్లవారుజామున నీపర్ నదిపై ఉన్న నోవా కఖ్కోవ్కా డ్యామ్‌ను పేల్చివేయడంతో నీటి వరద ముంచుకురావడం మొదలైంది. దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖెర్సాన్‌కు 30 కిలోమీటర్ల దూరంలోని ఈ డ్యామ్ వ్యూహాత్మకంగా చాలా కీలకమైంది. గత కొన్ని నెలలుగా ఈ డ్యామ్ సమీపంలో భారీగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా దక్షిణ ఉక్రెయిన్ మిలటరీ కమాండ్ ఈ ఘటనపై స్పందిస్తూ రష్యా దళాలే దీనిని పేల్చివేశాయని ఆరోపించింది. మరోవైపు ఆక్రమిత ఉక్రెయిన్‌లోని రష్యా అధికారులు మాత్రం ఇది ఉగ్రదాడి అని చెబుతున్నట్లు పేర్కొంది. దీనిపై స్థానిక రష్యా మేయర్ వ్లాదిమిర్ లియోనేటివ్ మాట్లాడుతూ 'అర్ధరాత్రి రెండు గంటల నుంచి కఖోవ్కా డ్యామ్‌పై వరుసగా దాడులు జరుగుతున్నాయి. ఆ దాడులకు గేటు వాల్యులు దెబ్బతిన్నాయి. ఫలితంగా నీటి లీకులు మొదలయ్యాయి. కొద్దిసేపటికే నియంత్రించలేని విధంగా నీరు కిందకు ప్రవహించడం మొదలైంది' అని వెల్లడించారు. ఖెర్సాన్‌లో లోతట్టు ప్రాంతాలను ఖాళీ చేయాలని అధికారులు సూచించారు. ఐదున్నర గంటల్లో వరద అక్కడకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ఈ డ్యామ్ పేల్చివేతతో స్థానికంగా ఉన్న ప్రజలు ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వేల మంది ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని రష్యా అధికారిక మీడియా పేర్కొంది. మరోవైపు నీపర్ నదికి తూర్పు తీరాన ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నవారు వెంటనే ఖాళీ చేయాలని ఉక్రెయిన్ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, అత్యవసరమైన పత్రాలు, నిత్యావసరాలు తీసుకొని ప్రజలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరారు. మైఖోలావిక, ఒల్హివ్క, లివొ, టియాంగికా, పోనియాటివ్కా, ఇవానివ్కా, టోకరివ్కా వంటి గ్రామాలను ఖాళీచేయాలని సూచించారు. డ్యామ్ పేల్చివేతను ఉక్రెయిన్ అధికారులు పర్యావరణ విధ్వంసంగా అభివర్ణించారు. డ్యామ్ విధ్వంసంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అత్యవసర భేటీ నిర్వహించనున్నారు. దీనిలో నేషనల్ సెక్యూరిటీ, డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు పాల్గొననున్నారు. ఈ డ్యామ్ 30 మీటర్ల ఎత్తు, కొన్ని వందల మీటర్ల పొడవు ఉంది. 1956లో కఖోవ్కా జలవిద్యుత్తు కేంద్రంలో భాగంగా నిర్మించారు. ఈ రిజర్వాయర్‌లో 18 క్యూబిక్ కిలోమీటర్ల నీటిని నిల్వ ఉంచే సామర్థ్యం ఉంది. ఇది గ్రేట్ సాల్ట్ లేక్‌లోని నీటికి సమానం. ఈ డ్యామ్ వరద ఖేర్సాన్ వైపు ప్రవహించి నష్టం సృష్టించగలదు. గతేడాది అక్టోబర్‌లో ఈ డ్యామ్‌ను ఉక్రెయిన్ దళాలు తిరిగి స్వాధీనం చేసుకొన్నాయి. నాటి నుంచి ఆనకట్టను పేల్చివేస్తారనే భయాలు నెలకొన్నాయి. తాజాగా ఈ డ్యామ్ పేల్చివేతతో ఉక్రెయిన్ కరెంటు కష్టాలు మరింత పెరగనున్నాయి.

# ప్రపంచదేశాల్లో 68.99 కోట్లకు చేరిన వైరస్ కేసులు

## 68.87 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జూన్ 6:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు మరింతగా నమోదవుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో అయితే ఈ వైరస్ తాకిడి మరింతగా ఉంది. మంగళవారం నాటిక ఇప్రపంచ దేశాల్లో మొత్తం 68.99 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.87 లక్షలమందిచనిపోయారు. మరో 37,749 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.24కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.94 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5708 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.24 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.34 లక్షలమందిచనిపోయారు. మరో 6025 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.21 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.47 లక్షలమంది చనిపోయారు. మరో 15,261 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.13 కోట్లకుపైగా ఉంటే మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,108 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,05,668 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,778 మందిచనిపోయారు.

# ఒడిశా ఘటనలో విద్యుత్ షాక్‌తోనే 40 మంది మృతి!



**భువనేశ్వర్, జూన్ 6:** ఒడిశాలో గతవారం మూడు రైళ్లు ఢీకొన్న ఘోర ప్రమాదంలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు 278 మంది దుర్మరణం చెందిన విషయం విదితమే. అయితే ఇందులో కనీసం 40 మంది విద్యుత్ షాక్ వల్లే ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రెస్క్యూ ఆపరేషన్‌ను పర్యవేక్షించిన ఓ పోలీసు అధికారి వెల్లడించారు. ప్రమాదం తర్వాత ఘటనాస్థలంలో సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ సిబ్బంది పట్టాలు తప్పిన బోగీల నుంచి మృతదేహాలను బయటకు తీశారు. అయితే ఇందులో కనీసం 40 మృతదేహాలపై ఎలాంటి గాయాలైన ఆనవాళ్లు కనిపించలేదని సదరు పోలీసు అధికారి తెలిపారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ రైల్వే పోలీసులు కూడా తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో లైవ్ ఓవర్‌హెడ్ కేబుల్ తెగి బోగీలపై పడిందని, దీంతో విద్యుత్ షాక్ జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు. 'కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొట్టిన తర్వాత ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. ఇందులో కొన్ని పక్కనున్న ట్రాక్‌పై పడ్డాయి. అదే సమయంలో ఆ మార్గంలో బెంగళూరు- హౌవ్‌డా ఎక్స్‌ప్రెస్ రావడంతో, ఆ రైలు పట్టాలు తప్పిన కోరమాండల్ బోగీలను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు ఓవర్‌హెడ్ లోటెన్షన్ లైన్ విద్యుత్ తీగలు తెగి బోగీలపై పడ్డాయి. దీంతో విద్యుదాఘాతం కూడా చోటు చేసుకుంది. బోగీల మధ్య నలిగిపోవడంతో చాలా మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఛిద్రమయ్యాయి. అయితే దాదాపు 40 మృతదేహాలపై ఎలాంటి గాయాలు కనిపించలేదు. రక్తస్రావం జరిగిన ఆనవాళ్లూ లేవు. బోగీలపై లోటెన్షన్ వైర్ పడి విద్యుత్ ప్రసరించడంతో వీరు కరెంట్ షాక్‌కు గురై చనిపోయి ఉండొచ్చని భావిస్తున్నాం అని ఆ పోలీసు అధికారి వెల్లడించారు. ఈ ప్రమాదంపై ఒడిశా పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవ్వడం వంటి అభియోగాలతో ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ దుర్ఘటన వెనుక కుట్ర కోణం ఉందన్న ఆరోపణలు రావడంతో సిబిఐ రంగంలోకి దిగింది.

# బ్రిజ్ భూషణ్ ఇంటికి ఢిల్లీ పోలీసులు

**లక్నో, జూన్ 6:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటోన్న బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ ఇంటికి మంగళవారం ఢిల్లీ పోలీసులు చేరుకున్నారు. విచారణ నిమిత్తం ఉత్తర ప్రదేశ్‌లోని ఆయన ఇంటివద్దకు వెళ్లారని తెలిసింది.




రెజ్లర్లు చేసిన ఆరోపణలకు సంబంధించి 12 మంది వాంగ్మూలం రికార్డు చేశారు. అంతేకాకుండా బ్రిజ్‌భూషణ్ మద్దతు దారులను కొందరిని ప్రశ్నించారు. ఇందులో భాగంగా ఎంపీని ప్రశ్నించారో లేదో తెలియాల్సి ఉంది. ఇక ఈ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం ఇప్పటివరకూ 137 మంది వాంగ్మూలాలను రికార్డు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా పనిచేసిన బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన రెజ్లర్లు కొద్ది నెలలుగా ఢిల్లీలో నిరసన వ్యక్తం చేశారు.

# రూ. 58.6 లక్షలకోట్ల రుణభారంతో పాకిస్థాన్

**ఇస్లామాబాద్, జూన్ 6:** పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకునిపోయింది. ఆదేశం రుణభారం వచ్చే మూడేళ్లకు 77.5 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా. షెహబాజ్‌షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం వచ్చే మూడేళ్లలో విదేశీ రుణాలు 77.5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. 2026 నాటికి ఈమొత్తాలను పాకిస్థాన్ షరీఫ్‌ప్రభుత్వం చెల్లించాలి. ఈ మొత్తంలో మూడొంతులభాగం చైనాకే చెల్లించాల్సి ఉంటుంది. జూన్‌నెలలోనే వందకోట్ల డాలర్లు చైనాసేఫ్ డిపాజిట్‌లకు చెల్లించాలి. అలాగే చైనా ఇచ్చిన 1.4 బిలియన్ డాలర్ల రుణం కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఏటికేడాది పాకిస్థాన్ రుణాలు 34.1శాతం చొప్పున పెరుగుతున్నాయి. గత ఏప్రిల్ చివరినాటికి 58.6 లక్షలకోట్ల పాకిస్థానీ రూపాయలు రుణభారంతో ఉన్నట్లు తేలింది. నెలవారీగాచూస్తే 2.6శాతంచొప్పున రుణభారం పెరుగుతోంది. దేశీయ రుణాలు 36.5 లక్షలకోట్లుగా ఉన్నాయి. విదేశీ రుణాలు కూడా 37.6శాతంపెరిగి 22 లక్షలకోట్ల పాకిస్థానీ రూపాయలుగా ఉన్నట్లు తేలింది. వార్షిక పద్దతిలోచూస్తే విదేశీ రుణాలు 49.1శాతం చొప్పున వృద్ధిచెందాయి. పాకిస్థాన్ స్టేట్‌బ్యాంకు గణాంకాలే ఈ రుణభారం పెరుగుదలను సూచిస్తున్నట్లు తేలింది. దేశీయ రుణభారంలో ఫెడరల్ ప్రభుత్వం జారీచేసిన బాండ్లే అధికంగా ఉన్నాయి. ఇవన్నీ కాలపరిమితి ముగియడంతో చెల్లించాల్సి ఉంటుంది. ఈ బాండ్లు సుమారు 25 లక్షలకోట్ల పాక్‌రూపాయల విలువైన రుణాలతో సమానం. దేశీ రుణాల్లో స్వల్పకాలిక రుణాలు 7.2 లక్షలకోట్లు ఉంటే అరక్షిత రుణాలు 2.9 లక్షలకోట్లు రూపాయలుగా ఉన్నట్లు తేలింది. నేషనల్ సేవింగ్స్ స్కీంలద్వారా పొందిన మొత్తాలని పాక్ ఆర్థిక గణాంకాలే చెపుతున్నాయి. పాక్‌ప్రభుత్వం గడచిన కొంతకాలంగా చెల్లింపుల్లో సమతుల్యత లేని స్థితిలో ఉంది. ఒక్కనెలరోజులకు మాత్రమే దిగుమతి బిల్లుల చెల్లింపులకు సరిపోతుందని విదేశీ కరెన్సీ ఖజానా మొత్తం కరిగిపోతున్నట్లు వెల్లడి అవుతోంది. ఇక రుణాలపై తీసుకున్న వడ్డీలు రానున్న రెండేళ్లలో రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు. ఇకద్రవ్యోల్బణం అయితే 36.4శాతానికి చేరింది. దక్షిణాసియాలోనే అత్యంత గరిష్టస్థాయిలో పాక్‌ద్రవ్యోల్బణం ఉంది. మార్చినెలలో 35.4శాతం ఉంటే ఏప్రిల్‌నాటికి 36.4శాతానికి పెరిగిందని అర్థగణాంక బ్యూరో స్వయంగాప్రకటించింది. ఇక విదేశీ జమలపరంగా కూడా 13శాతం తగ్గాయి. ఇంటర్‌బ్యాంక్, ఓపెన్, గ్రేమార్కెట్లనుంచి డాలర్‌రేట్లు పెరగడంవల్లకూడా పాక్‌రూపాయి భారీ క్షీణతను ఎదుర్కొంది.

# ఆపరేషన్ బ్లూ స్టార్ చర్యకు 39 యేళ్లు !

**న్యూఢిల్లీ, జూన్6:** పంజాబ్‌లోని స్వర్ణదేవాలయంలో 1984లో జరిపిన సైనికచర్యకు నేటితో 39 యేళ్లు పూర్తయ్యాయి. ఆలయంలో దాక్కున్న మిలిటెంట్లను పట్టుకునేందుకు భారత సైన్యం చేపట్టిన చర్య అది. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆదేశాల మేరకు చేపట్టిన సైనిక చర్యలో 83 మంది భారత సైనికులు అమరులయ్యారు. అందులో వేర్పాటువాద నేతలు హతమయ్యారు. అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు దేశచరిత్రలో ఓ మారణహోమానికి దారితీశాయి. పంజాబ్‌లో కొందరు స్వతంత్ర దేశం కావాలంటూ చేపట్టిన ఆందోళన ఖలిస్తాన్ ఉద్యమానికి దారి తీసింది. ఈ ఉద్యమం వివాదాస్పద నేత జర్నయిల్ సింగ్ భింద్రన్‌వాలే సారథ్యంలో నడిచింది. ఇదే సమయంలో సిక్కుల పవిత్ర స్థలమైన అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయాన్ని భింద్రన్‌వాలే స్థావరంగా మార్చుకోవడం ఆందోళనకు కారణమయింది. తన అనుచరుల సహాయంతో అక్కడి నుండే పోలీసులపై దాడులు చేయిస్తుండటంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. దేవాలయం వద్ద డిఐజి స్థాయి అధికారిని దుండగులు కాల్చి చంపడంతో పరిస్థితులు చేయిజారిపోయాయి. దీంతో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ భారత సైన్యంతో సంప్రదించి ఖలిస్తాన్ వేర్పాటువాదులను నిర్బంధించాలని ఆదేశించారు. వారు చేపట్టిన ఆపరేషన్ బ్లూ స్టార్ అతిపెద్ద సైనిక చర్యల్లో ఒకటిగా నిలిచింది. భారత సైన్యం భింద్రన్‌వాలేతో పాటు ఇతర ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ ఆపరేషన్‌లో 83 మంది భారత సైనికులు అమరులు కాగా, 236 మంది గాయపడ్డారు. 493 మంది వేర్పాటువాదులు, పౌరులు మరణించగా, 500 మందిని సైన్యం అదుపులోకి తీసుకుంది. అయితే ఈ ఆపరేషన్ జరిగిన నాలుగు నెలకే సిక్కు బాడీగార్డుల చేతిలో ప్రధాని ఇందిరాగాంధీ హత్యకు గురయ్యారు. ఈ ఘటన జరిగి 39 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇటీవల అమృతపాల్‌సింగ్ నేతృత్వంలో జరిగిన ఆందోళన దృష్ట్యా అక్కడ భారీ స్థాయిలో పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు.



విజ్ఞప్తి

ఒరిస్సా రైలు ప్రమాద - విన్నపము

ఒడిశా రైలు ప్రమాద బాధితులను వారి కుటుంబాలతో కలిసేందుకు దయచేసి ముందుకు వచ్చి సహాయం చేయండి

దయచేసి డయల్ చేయండి

139 భారతీయ రైల్వే హెల్ప్ లైన్

1929 లేదా 1800-3450061 ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం యొక్క టోల్ ఫ్రీ నంబర్

మీరు ఈ లింక్‌లను కూడా సందర్శించవచ్చు

పూర్తి సమాచారం కొరకు - www.osdma.org

మరణించిన వారి ఫోటోల కొరకు - www.srcodisha.nic.in

S.C.B మెడికల్ కాలేజీ మరియు కటక్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ప్రయాణీకుల జాబితా కొరకు - www.bmc.gov.in

మీరు ఈ క్రింది వెబ్సైట్లలో అందుబాటులో ఉన్న లింక్‌లను కూడా సందర్శించవచ్చు

www.indianrailways.gov.in
www.irctc.co.in

బాధితుల కుటుంబాలకు వారి ప్రియమైన వారిని గుర్తించడంలో సహాయపడటానికి దయచేసి ఈ సందేశాన్ని వ్యాప్తి చేయండి

# ఈ మండపం ఎంత కాలానికి పూర్తి చేస్తారు?

## యేళ్లుగా సాగుతూనే ఉన్న నిర్మాణం

**శ్రీకాళహస్తి, జూన్ 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇంజనీరింగ్ విభాగం పనుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వారి నిర్లక్ష్యానికి నిదర్శనం రాజగోపురం,బిక్షాల గాలిగోపురం మధ్య ఏళ్ళ తరబడి సాగుతూనే ఉన్న 'వాహనాల మండపం' నిర్మాణం.రూ.కోటి అంచనాలతో నిర్మిస్తున్న వాహనాల మండపం నిర్మాణాన్ని అధికారులు స్థపతి ఆదేశాలంటూ కుడివైపు 30 అడుగులు మార్చారు. మొదట ఈ మండపం నిర్మాణాన్ని తాము తీసుకుంటామని సంఘం పట్టుబట్టి పనులు తీసుకున్నారు.కానీ పునాదులు పూర్తి చేయలేక తమ వల్లకాదని చేతులెత్తేశారు.దాంతో రాతికట్టడాల్లో అనుభవం ఉన్న శ్రీధర్‌రెడ్డికి పనులు అప్పగించారు. ఆయన పనులు తీసుకొని రెండేళ్ళు



గడిచినా శ్లాబ్ స్థాయికి వచ్చింది. ఏళ్ళు గడిచిపోతున్నాయి.కానీ నిర్మాణాలు మాత్రం పెరగలేదు.ఇంకెంతకాలం సాగుతుందో ఏమో.. శ్రీకాళహస్తి పట్టణ నిర్మాణం సందర్భంగా ఆ నాటి రాజులు నిర్ణయాత్మకంగా వ్యవహరించారు.ఇక్కడ దేవాంగుల మండపం ఉండేది. అక్కడ స్వామి అమ్మవార్లను ఉత్సవాలకు తెచ్చినపుడు రాజగోపురం నుంచి మండపం వద్దకు తెచ్చి ప్రతిష్టించి అక్కడ నుంచి వాహనాల మండపంలో ఉంచి వాహనాలపై అధిష్టించి గ్రామోత్సవానికి పంపటం ఆనవాయితి. ఇందుకు నాడు పరిపాలించిన రాజులు వాహనాల మండపాన్ని దానికి పక్కనే విడిది గృహం, నిర్వహణకు ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఏర్పాట్లు చేసారు. దానిని దేవాంగుల సంఘం నిర్వాహకులు సత్రం ఎదురుగా దుకాణాలు ఏర్పాటు చేసుకొని నిర్వహించేవారు.

గోపుర నిర్మాణానికి తొలగింపు తరువాత నిర్లక్ష్యం:
శ్రీకాళహస్తిలో శ్రీకృష్ణదేవరాయలు విజయ యాత్రలో భాగంగా ఇక్కడ సుమారు140అడుగుల ఎత్తు గల రాజగోపురాన్ని నిర్మించారు. ఇది సుమారు 400 సంవత్సరాల పాటు మనుగడ సాధించింది. తరువాత శిధిలావస్థకు చేరుకుంది. 1988 తరువాత రోజు రోజుకు గోపురం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.2010లో రాజగోపురం కుప్పకూలింది. ఈ గోపురం పునర్నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య నవయుగ కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగించారు.వారు 2017 నాటికి పూర్తి చేసి మహాకుంభాభిషేకం నిర్వహించారు. గోపురనిర్మాణానికి దేవాంగుల మండపం అడ్డంగా ఉందని తొలగించారు. తరువాత అదేస్థాయిలో మండపం నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు.2017లో అప్పటి ధర్మకర్తల మండలి,స్థానిక నాయకుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కొత్త మండపం నిర్మాణానికి భారీ ఎత్తున శంకుస్థాపన చేసారు. అయితే వారిప్రయత్నం ఫలించలేదు.శిలాఫలకానికే పరిమితం అయ్యారు. వారు రెండేళ్ళు పరిపాలించినా దేవాంగుల మండపం నిర్మాణానికి రాయిపడలేదు.తరువాత 2019లో వచ్చిన ప్రభుత్వం తరువాత గత ఏడాది ధర్మకర్తల మండలిని నియమించారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టుబట్టి నిర్మాణానికి సంబంధించిన ఫైల్ కదిలించారు.కానీ పనులు మాత్రం మరో శివరాత్రి గడచిపోయింది.కానీ స్వామి అమ్మవార్లను పందిళ్ళలోనే గడిపారు.ఇక మండపం నిర్మాణానికి గతంలో వాస్తుప్రకారం నిర్మాణాలు జరిపితే ప్రస్తుతం ఈ నిర్మాణానికి 30 అడుగులు దక్షిణం వైపుకు జరిపారు.
మరో నెలలో పూర్తి చేస్తాం:ఇఇ శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నిర్వహిస్తున్న వాహనాల మండపం నిర్మాణానికి సంబంధించి ప్రభాతవార్త ఇంజనీరింగ్ విబాగాన్ని వివరణ కోరగా వాహనాల మండపం రూ.కోటితో చేపట్టామన్నారు. అయితే మొదట పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు వదలిపెట్టారని అయితే శ్రీధర్‌రెడ్డిని ఒప్పించి అప్పగించామన్నారు. స్థపతి పరిశీలనలతోనే మండపంను దక్షిణం వైపుకు మార్చామన్నారు.
ఇక దేవస్థానం రాళ్ళతోనే పనులు చేపట్టారు. కొత్త రాళ్ళు వచ్చాయని వాటిని భరద్వాజతీర్థంలో నిల్వచేసామన్నారు. మరో నెలలో నిర్మాణం పూర్తి చేస్తామని వివరించారు.

# కనకదుర్గమ్మ హుండీ లెక్కింపులు



కేంద్రమంత్రి మరియు విజయవాడ సబ్ కలెక్టర్లతో ఈవో

**ఇంద్రకీలాద్రి, జూన్ 6, ప్రభాతవార్త :**
ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మంగళవారం రక్షక సిబ్బంది, బ్యాంకు అధికారులు, పాలక మండలి సభ్యులు, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, ఆడిట్ అధికారులు డిఏవో కె.ఎన్ వెంకటేశ్వరరావు, బి.ధనలక్ష్మి, ఏఏవో ఎంవివిఎస్ శర్మ, సిహెచ్ నాంచారయ్య'ల సమక్షములో స్వీయ పర్యవేక్షణలో 15 రోజులకు గాను రూ.2,70,67,270/-లు నగదుగాను, 586 గ్రాములు బంగారం రూపకంగాను, 5 కేజీల 856 గ్రాములు వెండిరూపకం గాను, ఆన్‌లైన్ హుండీ ద్వారా రూ.1,03,537/-లు లభించిందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.
- దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు :
శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం కేంద్ర త్రాగునీరు మరియు పారిశుధ్య శాఖ కార్యదర్శి విని మహాజన్, విజయవాడ సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఆలయానికి రాగా, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వీరికి ఆశీర్వచనం చేయగా ఈవో ప్రసాదము, శేషవస్త్రములు అందచేశారు.

# రైల్వే కౌంటర్ తొలగింపుపై అధికారులకు వినతి

## - వారం రోజులు గడువు ఇచ్చిన రైల్వే అధికారులు

## - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్

**అమలాపురం బ్యూరో, జూన్ 6,(ప్రభాతవార్త):** అమలాపురంలో రైల్వే కౌంటర్ తొలగింపు విషయమై విజయవాడ రైల్వే ఆఫీసులో సీనియర్ డిసిఎం వి.రాంబాబు, డిఆర్ఎం ఎస్ మోహన్‌ని కలిసి వినతిపత్రం అందించగా తక్షణం స్పందించి వారం రోజులు గడువు ఇచ్చినట్లు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడారు. గత రెండు సంవత్సరాలు క్రితం మున్సిపల్ రెంటు బాగా తక్కువగా ఉండేదని ఇప్పుడు ఆ రెంటు మూడు ఇంతలు పెరిగిందన్నారు. గత మూడు నాలుగు సార్లు మేము రెంటు తగ్గించమని రిక్వెస్ట్ చేశామని కానీ మున్సిపల్ అధికారులు స్పందించలేదని దానివల్ల మార్పు చేయాల్సి వస్తుందన్నారు. దగ్గరలో ఉన్న యానం రైల్వే కౌంటర్‌కి అక్కడ రెండు జీరో మెయింటెనెన్స్ ఉందని అందువల్ల అక్కడ కొనసాగుతుందని రైల్వే అధికారులు తెలిపారన్నారు. ఇక్కడ కూడా అలాగే మాకు జీరో మెయింటినెన్స్ ఏర్పాటు చేస్తే ఆఫీస్ కంటిన్యూ చేస్తామని అధికారులు చెప్పారని ప్రభాకర్ అన్నారు. అధికారులతో మాట్లాడుతూ ప్రధానంగా అమలాపురం జిల్లా హెడ్ క్వార్టర్ అని ఇక్కడ 22 మండలాలు 315 గ్రామాలు ఆధారపడి ఉన్నాయని రైల్వే బుకింగ్‌కి ఇక్కడ ప్రజలు రాజమహేంద్రవరం వెళ్లాల్సి వస్తుందన్నారు. అది దృష్టిలో ఉంచుకుని స్వర్గీయ మాజీ లోక్‌సభ స్పీకర్ జీఎంసి బాలయోగి ప్రజల సౌకర్యార్థం ఇక్కడ రైల్వే కౌంటర్ వచ్చేలాగా కృషి చేశారని దానిని మీరు తొలగిస్తే ప్రయాణికులు చాలా



ఇబ్బందులకు గురవుతారని , పైగా తపాలా ఆఫీస్‌కి శనివారం, ఆదివారం సెలవు దినాలని దానివల్ల చాలా ఇబ్బందులకు గురి అవుతారని మీరు చెప్పే ఈ సమస్యను నేను మున్సిపల్ అధికారులకు దృష్టికి తీసుకెళ్లి మీరు కోరే విధంగా జరిగే విధంగా కృషిచేస్తానని తాత్కాలికంగా ఈ నిర్ణయాన్ని వాయిదా వేసుకుని ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ప్రభాకర్ అధికారులను కోరానని తెలిపారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ తక్షణం స్పందిస్తుందని ప్రభాకర్ అన్నారు.

# అనుమానాస్పద స్థితిలో కెమికల్ కంపెనీ

## అసిస్టెంట్ మేనేజర్ ప్రకాష్ కుమార్ నాయక్ మృతి

**జగ్గయ్యపేట, జూన్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణశివారులోని ఆటోనగర్‌లో గల విఎస్ఎన్ ల్యాబరెటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న ప్రకాష్ కుమార్ నాయక్ (42) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. చిల్లకల్లు ఇన్‌ఛార్జి ఎస్ఐ బివి రామారావు తెలిపిన వివరాల ప్రకారం విఎస్ఎన్ కెమికల్ కంపెనీ జనరల్ మేనేజర్ కొండ శశికాంత్ ఇచ్చిన ఫిర్యాదుతో సిఆర్‌పిసి సెక్షన్ 174 ప్రకారం కేసు నమోదు చేశారు. కంపెనీ లో గత 8 నెలలుగా అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న ప్రకాష్ కుమార్ నాయక్ ఒరిస్సాలోని కొటక్ జిల్లాకు చెందిన వ్యక్తి. గత మూడు నెలలుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న నాయక్ సోమవారం



ఉదయం డ్యూటీకి వచ్చి తన ఆరోగ్యం సరిగా లేదని రూముకు వెళ్ళినట్లు, అక్కడ మద్యం సేవిస్తూ మంగళవారం ఉదయం తన రూములో మృతి చెందినట్లు కంపెనీలో పనిచేస్తున్న సాయి దుల్ ఇస్లాం అనే వ్యక్తి ఫోన్ చేయటంతో జిఎం శశికాంత్ వెళ్ళి పరిశీలించి మృతి చెందివున్నట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు ఎస్ఐ వివరించారు. అసలు ఏమి జరిగింది అనే విషయాలపై కేసు దర్యాప్తులోవుంది.

# డ్రైనేజ్ సమస్యలను పరిష్కరిస్తూ నిర్మాణ పనులకు శ్రీకారం

**జగ్గయ్యపేట, జూన్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని మాంసం, చేపల మార్కెట్ ప్రాంతం, పలు ఇతర వార్డుల్లో దాదాపు రెండు దశాబ్ధాలుగా నిర్మాణానికి నోచుకోని డ్రైనేజీ పనులకు



మాంసం, చేపల మార్కెట్ ప్రాంతాలు, ఇతర వార్డుల్లో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు.

మంగళవారం శ్రీకారం చుడుతూ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపనచేసి వెంటనే పనులు ప్రారంభింపజేశారు. ఈసందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణంలోని 1వ వార్డు, 6వ వార్డులను అనుసంధానంచేస్తూ, 8, 9, 28 వార్డులలో కూడా డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టినట్లు వెల్లడించారు. ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదుల దృష్టికి డ్రైనేజీ సమస్యలను తీసుకువెళ్ళగా వారు స్పందించి సచివాలయ ప్రత్యేక నిధులతో డ్రైనేజ్ నిర్మాణాలకు తోడ్పడ్డారన్నారు. 28వ వార్డు కౌన్సిలర్ షేక్ సిరాజూన్ సత్తార్ మాట్లాడుతూ మాంసం, చేపల మార్కెట్ వద్ద డ్రైనేజీ గోడ కూలిపోయి 20 సంవత్సరాలు అవుతుందని, నిర్మించాలని చేసిన కృషితో రూ.5 లక్షల నిధులతో పనులు ప్రారంభింపజేయటం జరిగిందన్నారు. కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు సిరాజూన్ సత్తార్, వట్టెం మనోహర్, సామినేని మనోహర్, షేక్ ఖాదర్‌బాబు, కమిషనర్ మల్లేశ్వరరావు, వైసిపి నాయకులు కె శామ్యూల్, పి పుల్లారావు, కాశీ కిషోర్, కాసర్ల బాలస్వామి, పి రంగారావు, జి సుభాష్, వీ శ్రీను, కె శ్రీను, భాను ప్రకాష్, టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట పట్టణంలో నాలుగు రోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం

జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని హెడ్ వాటర్ వర్క్స్ యూనిట్ వద్ద మంచినీటి సరఫరా పైపులు పగిలిపోవటం వలన నాలుగు రోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం వాటిల్లు తుందని, సాధ్యమైనంత వరకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తామని మంగళవారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. మూడు దశాబ్ధాలుగా వాడుతున్న వాల్వ్‌లు పాడైపోవటంతో యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టినా ఈనెల 10వ తేదీ వరకు నీటి సరఫరాను పైపులైన్ల ద్వారా చెయ్యటం సాధ్యం కాదని, అప్పటి వరకు పట్టణ పౌరులు నీటిని పొదుపుగా ఉపయోగించుకోవానలని ఆయన సూచించారు. కాగా మున్సిపల్ కార్యాలయంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం జగనన్న అందించే సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను చైర్మన్ రాఘవేంద్ర ఆవిష్కరించారు.

# బల్క్‌డ్రగ్ పరిశ్రమతో మత్స్యకారుల బతుకులు ఛిద్రం

## - నిర్బంధ ప్రజాభిప్రాయ సేకరణ దారుణం

## - రాజశేఖర్‌రెడ్డిహామీ బల్క్ డ్రగ్ పరిశ్రమలో పట్టించుకోరా?

## - హౌస్ అరెస్టు చేయడంపై మాజీ ఎమ్మెల్సీ వర్మ మండిపాటు

**కాకినాడ బ్యూరో, జూన్ 6,(ప్రభాతవార్త):** బల్క్ డ్రగ్ పరిశ్రమతో వేల మత్స్యకారుల కుటుంబాల జీవితాలు ఛిద్రం అయిపోతాయని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. తొండంగి మండలం కె.పెరుమళ్ళపురంలో మంగళవారం ఏర్పాటు చేసిన బల్క్ డ్రగ్ పరిశ్రమపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తున్న టిడిపి నాయకులనున పోలీసులు మూలపేటలో అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకోవడం, నిర్బంధించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలుష్య పరిశ్రమ కారణంగా మత్స్యకార జీవితాలతో పాటు తీర ప్రాంత ప్రజల జీవితాలు కూడా సర్వనాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమకు సంబంధించి డ్యూ ప్రోసిజర్, ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించి టామ్ టామ్ అనుమతులు, డిపిఆర్ అని రహస్యంగా ఉంచడంపై ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నాయకులతో పాటు అధికారులు కూడా గూడుపుఠాణిగా వ్యవహరించడం దారుణమన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి తొండంగి, కొత్తపల్లి మండలాలకు సంబంధించి కాలుష్య రహిత పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశారని ఆ అనుమతులను కాదని కాలుష్య పరిశ్రమలు ఏర్పాటు చేయడం ఏంటని అన్నారు. అరబిందో ఫార్మా కంపెనీలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి 40శాతం వాటాలు ఉండటం వలన కాలుష్య పరిశ్రమలకు అనుమతినిస్తున్నారని, మీరు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఇవే పరిస్థితులు వద్దని నేడు అదే పరిశ్రమలు స్థాపించడం ఆంతర్యం ఏమిటన్నారు. పరిశ్రమలు విడుదల చేసిన కాలుష్యాలు కారణంగా తుని, పిఠాపురం నియోజకవర్గాలలోని తొండంగి, కొత్తపల్లి మండలాలు కనుమరుగయ్యే పరిస్థితి వస్తుందన్నారు. తీర ప్రాంతంలో ఉన్న ఈ హ్యాచరీలలో సుమారు 30వేల మంది కార్మికులు



పనిచేస్తున్నారని అవి కూడా సర్వనాశనం అయిపోయే పరిస్థితి వస్తుందన్నారు. నిర్మిస్తున్న హార్బర్ దేనికి పనికి రాకుండా పోతుందన్నారు. ఇప్పటికైనా ఈ పరిశ్రమను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు నిర్బంధించిన వారిలో మండల టిడిపి అధ్యక్షుడు అనిసెట్టి సత్యానందరెడ్డి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రెడ్డి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు

## - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**కడప వైద్యవిభాగం, జూన్ 6, ప్రభాతవార్త:** రెడ్డ సామాజిక వర్గానికి సంబంధించి వారిలో ఉన్న పేదలు అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తామని, రెడ్డి సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మంగళవారం స్థానిక పుత్తా ఎస్టేట్‌లో రెడ్ల నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత రెడ్డి సామాజిక వర్గంలో చాలా మంది హత్యలకు గురయ్యారని సీఎం జగన్ పదవి చేపట్టిన 12 రోజులకే లింగాల మండలంలో హత్య జరిగిందని రెడ్డి సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. రాయలసీమలో రెడ్ల పౌరుషం కలవారని ఆత్మాభిమానం ఉన్న వారని రెడ్లలో పేదలకు న్యాయం జరిగే విధంగా ఆదుకుంటామని సూచించారు. చక్రాయపేట జడ్పీటీసీ నాగభూషణరెడ్డి ఇళ్ల వైసీపీ నాయకులు పగలగొట్టారని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారన్నారు. అదే విధంగా టీడీపీ నాయకులు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకుడు నాగభూషణంరెడ్డి, సిద్దంరెడ్డి వెంకట శివారెడ్డి, పార్థసారధిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు ఎస్సీ, ఎస్టీ, బీసీల మాదిరిగానే తమకు కార్పొరేషన్ నిధులు ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి 90% సబ్సిడీ ఇచ్చేవారని అది అమలు చేసి పొలానికి కంచె కూడా ఏర్పాటు చేసేలా అవకాశాలు కల్పించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు, బీసీలకు ఇచ్చిన విధంగా ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇవ్వాలని సింగల్



పేమెంట్‌తో పాత బకాయిలు చెల్లించాలని కోరడం జరిగింది. రాజంపేట, రైల్వేకోడూరుకు చెందిన రెడ్డినాయకులు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అరటి, మామిడి, బొప్పాయి తదితర పంటలకు గిట్టుబాటు ధర కల్పించి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతుకే లాభం చేకూరేలా చూడాలని కోరారు. స్పందించిన నారా లోకేష్ మన ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్ని విధాలా రెడ్లకు సాయం చేస్తామని అన్ని సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# విత్తన సంస్థ ఇచ్చిన జీలుగ విత్తనాలు నకిలీ కాదు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రైతులకు విక్రయించిన జీలుగ విత్తనాలు నకిలీవి కావని వైరా మండల వ్యవసాయ అధికారి శ్రీరామోజి పవన్‌కుమార్ అన్నారు. రైతులు అభ్యంతరం తెలిపిన జీలుగ విత్తనాలను ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేసిన జీలుగ

**వైరా మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్**

విత్తనాలు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసిందన్నారు. అయితే ఈ విత్తనాల్లో నలుపు రంగు, పుచ్చువి ఉండటంతో రైతులు నకిలీగా అపోహ పడ్డారని చెప్పారు. రైతుల ఫిర్యాదు మేరకు విత్తనాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ విత్తనాలు తమకు వద్దని రైతులు స్పష్టం చేయడంతో వైరా సొసైటీకి వాటిని వెనక్కి ఇచ్చినట్లు వెల్లడించారు. అనంతరం మరల వేరే జీలుగ విత్తనాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. రైతులు వ్యతిరేకించిన విత్తనాలను వ్యవసాయ శాఖ మొలక శాతం పరిశీలించిన తర్వాతే వాటిని పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సబ్సిడీపై పంపిణీ చేసిన జీలుగ విత్తనాల గురించి రైతులు ఎవరూ అధైర్య పడొద్దని సూచించారు.
రంగుల్లో జీలుగ విత్తనాల విక్రయం
వెనక్కి ఇచ్చి ఆందోళన చేసిన రైతులు
ప్రైవేటు సంస్థలు, వ్యక్తులు, దళారులు రాష్ట్రంలో నకిలీ విత్తనాలను విక్రయించి రైతులను మోసం చేయడం సర్వసాధారణం. నకిలీ విత్తనా విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని ప్రభుత్వం, అధికారులు హెచ్చరిస్తుంటారు. అయితే వ్యవసాయ అధికారులు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ నకిలీ విత్తనాలను రైతులకు విక్రయించడం తీవ్ర సంచలనం అయింది. నకిలీ విత్తనాలను అరికట్టాల్సిన వ్యవసాయ శాఖ వాటిని రైతులకు అంటగట్టింది. తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ నుండి సొసైటీ గోదాములకు నకిలీ విత్తనాలను సరఫరా చేయడం చర్చనీయాంశమైంది. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 3వ తేదీన ఖమ్మం జిల్లా వైరాలో జరిగిన రైతు దినోత్సవం సభలో ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులకు జీలుగ విత్తనాల కూపన్లు పంపిణీ చేశారు. అనంతరం సోమవారం తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ నుండి వచ్చిన జీలుగ విత్తనాలను రైతులకు అందచేశారు. విత్తనాభివృద్ధి సంస్థ నుండి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి 1495/పి568, 569 నెంబరు కలిగిన రెండు లాట్లలో 830 బస్తాల జీలుగ విత్తనాలు వచ్చాయి. వైరా మండలంలోని సోమవారం గ్రామానికి చెందిన 72 మంది రైతులకు 310 జీలుగ బ్యాగులను అధికారులు పంపిణీ చేశారు. ప్రభుత్వ సబ్సిడీ పోను 30 కేజీల జీలు బ్యాగ్‌కు 842.70 రూపాయలను రైతులు చెల్లించారు. అయితే రైతులు ఇంటికి తీసుకెళ్లిన విత్తనాలను పరిశీలించగా, నకిలీవిగా తేలాయి. ఈ విత్తనాలు పలు రంగుల్లో ఉండటంతో ఆగ్రహించిన రైతులు మంగళవారం తీసుకవచ్చి సొసైటీ సిబ్బందికి వెనుక్కి ఇచ్చారు. తమకు నకిలీ విత్తనాలు ఎందుకు విక్రయించారని రైతులు ఆందోళనకు దిగారు. విత్తనాభివృద్ధి సంస్థ పేరున ముద్రించిన బ్యాగుల్లో నకిలీ విత్తనాలను విక్రయించడం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# సైక్లోన్ బైపర్ జోయ్ తుఫానుగా మారనున్న అల్పపీడనం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** ఆగ్నేయ అరేబియా సముద్రంలో ఏర్పడిన ఆవర్తనం అల్పపీడనంగా మారింది. మంగళవారం ఉదయం అల్పపీడనంగా మారి ఉత్తరం వైపునకు వెళ్లి తూర్పు, మధ్య అరేబియా సముద్రం, ఆగ్నేయం దిశగా కదులుతూ రానున్న 12 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) వెల్లడించింది. దీనికి సైక్లోన్ బైపర్ జోయ్‌గా పేరు పెట్టారు. దీని ప్రభావంతో ఈ నెల 10వ తేదీ వరకూ కేరళ, కర్నాటక, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌తో సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. వచ్చే ఐదు రోజుల్లో కేరళ, లక్షద్వీప్, దక్షిణ కర్నాటకలలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.
ఈ నెల 7,10 తేదీల్లో అండమాన్, నికోబార్ దీవులలో, ఈ నెల 10వ తేదీ వరకూ కేరళ, 9, 10 తేదీలలో దక్షిణ కర్నాటకలో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. వచ్చే ఐదు రోజుల్లో బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వేడి గాలులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలియచేసింది.

### తెలంగాణలో ఈదురు గాలుల బీభత్సం

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులు భీబత్సాన్ని సృష్టించాయి. మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకస్మాత్తుగా భారీ గాలులు వీయడంతో చెట్లు విరిగి పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీనికి తోడు కరెంటు స్తంభాలు విరిగిపడి విద్యుత్ సరఫరా నిలిచింది. జగిత్యాల జిల్లాలో ఈదురు గాలులు, వర్షానికి కోరుట్ల, మెట్‌పల్లి జాతీయ రహదారిపై భారీ వృక్షాలు కూలిపోయాయి.

# ఇంజిన్ లోపంతో రష్యాలో దిగిన ఎయిర్ ఇండియా విమానం

**న్యూఢిల్లీ, జూన్ 6:** న్యూఢిల్లీనుంచి శాన్‌ఫ్రాన్సిస్కోవెళుతున్న ఎయిర్‌ఇండియా విమానం సాంకేతిక లోపంతో వెంటనే రష్యాకు మార్గాన్ని బదలీచేసుకుని అత్యవసర ల్యాండింగ్‌చేసింది. రష్యాలోని మగదాన్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా దిగిందని అధికారులు తెలిపారు. విమానంలో మొత్తం 216 మంది ప్రయాణీకులు 16 మందిక్రూ సిబ్బంది ఉన్నారు. ఎయిర్ ఇంవడియాకు చెందిన ఎఐ173 విమానం ఢిల్లీనుంచి శాన్‌ఫ్రాన్సిస్కోవెళ్లేందుకు బయలుదేరింది. మార్గమధ్యంలో తన ఇంజన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీనితో పైలట్లు అప్రమత్తం అయి విమానాన్ని సురక్షితంగా దారిమళ్లించి రష్యాలోని మగదాన్ ఎయిర్‌పోర్టులో దించారని ఎయిర్‌ఇండియా ప్రతినిధి తెలిపారు. ప్రయాణీకులకు అన్నిరకాల సౌకర్యాలను కల్పించామని ప్రత్యామ్నాయ రవాణా ఏర్పాట్లుకూడాచేసామని సత్వరమే వారిని వారివారి గమ్యస్థానాలకు పంపిస్తామని ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. విమానానికి ప్రస్తుతం అత్యవసర తనిఖీలు జరుగుతున్నట్లు వివరించింది. రష్యా ఏవియేషన్ అధికార సంస్థ రోసావియాట్సియా ఇందుకు సంబంధించి ఎయిర్‌ఇండియానుంచి రిజర్వు ఎయిర్‌క్రాఫ్ట్ ల్యాండింగ్ అయ్యేందుకు అనుమతినిచ్చింది.

## పేదలకు పంపిణీచేసిన స్థలాలను ఆక్రమణ దారులనుండి కాపాడాలని వినతిపత్రం

**నాదెండ్ల, జూన్6, ప్రభాతవార్త:** పేదలకు పంపిణీ చేసిన స్థలాలను ఆక్రమణదారుల నుండి కాపాడాలని మంగళవారం తహసిల్దార్ ఎవి రమణకు మహిళలు వినతిపత్రం అందచేశారు. మండలం లోని మైనంపాడు గ్రామంలో మూడేళ్ల క్రితం పేదలకు నివాసస్థలాల నిమిత్తం పట్టాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారని, వాటిని కొంతమంది ఆక్రమణదారులు ఆ స్థలాలలో కంప చెట్లు తొలగించి కర్రబాదులు ఏర్పాటుచేయించారని తెలిపారు. స్థలాలను ఆక్రమణ చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌ను వారు కోరారు.



## కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు విగ్రహానికి ఘననివాళి

**చిలకలూరిపేట, జూన్6, ప్రభాతవార్త:** మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో మంగళవారం అమరజీవి కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు విగ్రహానికి 109వ జయంతి సందర్భంగా సిపిఐ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ మాట్లాడుతూ చండ్ర రాజేశ్వరరావు సిపిఐ జాతీయ కార్యదర్శిగా పనిచేశారన్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు దృక్పథంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను, శాంతి ఉద్యమాలను ముందుకు తీసుకు వెళ్లారన్నారు. రాజేశ్వరరావుకు సోవియట్ యూనియన్ ఆర్డర్ ఆఫ్ డెమిట్రోస్ అవార్డుతో బల్గేరియా, అలాగే జెకోస్లోవేకియా, మంగోలియా దేశాలు అవార్డులతో సత్కరించాయన్నారు. అనంతరం సిపిఐ జెండాను తాళ్లూరి బాబూరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చండ్ర కోండలరావు, పేలూరి రామారావు, ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్‌సింగ్, గ్రామ సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హోంలో ఉంటున్న బాలికపై అత్యాచారం

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జూన్ 6, ప్రభాతవార్త:** సంరక్షకుడే రాక్షసుడయ్యాడు. హోంలో ఆశ్రయం పొందుతున్న బాలికపై అత్యాచారానికి పాల్పడిన చిన్నాన్న ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన ఇది. తల్లిదండ్రులు లేని బాలికను సంరక్షించాల్సిన వాడే రాక్షసుడిగా ప్రవర్తించాడు. హోంలో ఆశ్రయం పొందుతున్న బాలికను తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. తల్లిదండ్రులులేని 15 యేళ్ల బాలికను ఏప్రిల్‌లో అమ్మమ్మతోపాటు చిన్నాన్న(28) వరుసయ్యే ఓ వ్యక్తి హోంలో చేర్పించారు. ఇటీవల పరీక్షలు ఉండటంతో వాటికి హాజరయ్యేందుకు ఆ బాలికను నిందితుడు తీసుకువెళ్లాడు. ఉన్నత చదువులు చదివిస్తానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాధిత బాలికకు ఓ సెల్‌ఫోన్ ఇచ్చి తిరిగి హోంలో దించి వెళ్లాడు. ఆ తర్వాత బాలిక సెల్‌ఫోన్‌ను రహస్యంగా భద్రపరుచుకుని అప్పుడపుడు నిందితుడితో మాట్లాడింది. ఇది గమనించిన హోంలోని ఇతర బాలికలు విషయాన్ని నిర్వాహకులకు తెలిపారు. బాలిక వద్ద నుంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్న నిర్వాహకులు ఆమెను ప్రశ్నించారు. దీనితో బాధిత బాలిక అసలు విషయం చెప్పింది. నిర్వాహకులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం స్వాధీనం

### ఇద్దరు నిందితుల అరెస్టు



నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న బంగారం

**శంషాబాద్ జూన్ 6, ప్రభాతవార్త :** ఇద్దరు స్మగ్లర్లు శరీర అంతర్భాగంలో బంగారాన్ని దాచుకొని తీసుకువస్తుండగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు పసికట్టి పట్టుకున్నారు. ఈ సంఘటన మంగళవారం తెల్లవారుజామున రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకున్నది. దుబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన ఇద్దరు ప్రయాణికులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా కస్టమ్స్ అధికారులు వారిని అనుమానించి తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులు పేస్టు రూపంలో తయారు చేసిన బంగారాన్ని తమ శరీర అంతర్భాగంలో దాచుకొని తీసుకువస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుండి ఒక్క వెయ్యి 705 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ కోటి రూపాయలకు పైగా ఉంటుందని కస్టమ్స్ అధికారులు తెలియజేశారు. స్మగ్లర్లు అనేక పద్దతుల ద్వారా బంగారాన్ని స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నప్పటికి ఎప్పటికప్పుడు కస్టమ్స్ అధికారులు వారి ఆట కట్టిస్తున్నారు. అయినప్పటికి నిందితులు బంగారాన్ని అక్రమంగా తీసుకువచ్చి పోలీసులకు పట్టుబడుతున్నారు.

# ఆంధ్ర వారికే చేపపిల్లల కాంట్రాక్టులు!

- మత్స్యకారులను నిండా ముంచిన బిఆర్ఎస్ పార్టీ
- టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎవరూ కాంట్రాక్టర్లు లేరని, ఆంధ్రకు చెందిన కాంట్రాక్టర్లకే చేప పిల్లల కాంట్రాక్టులు ఇస్తున్నారని టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో అధికార పార్టీ కొత్త డ్రామాకు తెరలేపిందన్నారు. అధికార పార్టీ మత్స్యకారులను నిండా ముంచిందన్నారు. చేప పిల్లల పంపిణీలో 30శాతం కమిషన్‌లు తీసుకున్నారన్నారు. కమీషన్ తీసుకోకుండా ఏ పనిచేయడం లేదన్నారు. జూన్ 8న ప్రభుత్వ నిర్వహించే చెరువుల పండగను బహిష్కరిద్దాం అని పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 8న చెరువుల పండగ చేయాలని అని ప్రజలను మరో విధంగా మభ్యపెట్టాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా మత్స్యకారులను మోసం చేస్తూ ఇప్పుడు ఇప్పుడు చెరువుల పండగ అని ఎట్లా నిర్వహిస్తారన్నారు. నాసి రకమైన చేప పిల్లలను పంపిణీ చేయటంతోటి 60శాతం ఉత్పత్తి అవ్వకుండానే చనిపోతున్నాయన్నారు. నాసిరకమైన ఎదిగిన చేపలను తింటున్న ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందన్నారు. ఆంధ్రా కంపెనీ పేర్లు మారుతాయి, కానీ సేమ్ కాంట్రాక్టర్లకు కాంట్రాక్టులు ఇస్తున్నారన్నారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా బిఆర్ఎస్ నేతలు వారి లబ్ది కోసం దళారీ దారులను దోచి పెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలనుమోసం చేస్తున్నారన్నారు. మత్యకారులు అందరు చెరువుల పండా చేయాలి, లేకపోతే సభ్యత్వం కాదని ప్రభుత్వం అంటుని, నాసిరకం చేప పిల్లలను పంపిణీచేస్తూ ప్రజల జీవితాల ఆరోగ్యాలతో ఆటలాడుతున్న వీళ్లకు సభ్యత, సంస్కారం ఉందా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న మత్యకారులు తమ హక్కులను కాపాడుకోవాలి అంటేప్రభుత్వం చేపడుతున్న జూన్ 8న చేపడుతున్న చెరువుల పండగను బహిష్కరిద్దామని పిలుపునిద్దామన్నారు. మత్యకారులందరూ ఒక్క తాటిపై రావాల్సిన అవసరం ఉందన్నారు.



మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్

# హోమిబాబా ఒలింపియాడ్స్ క్యాంప్ సెలక్షన్స్‌లో నారాయణ విద్యాసంస్థల జైత్రయాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** హోమిబాబా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్ జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఒలింపియాడ్స్‌లో నారాయణ విద్యార్థులు అదరగొట్టారు. ఓరియంటేషన్ కమ్ సెలక్షన్ క్యాపర్‌లో కఠినమైన ఎంపిక ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత, 6 మంది సభ్యుల బృందంలో ఇద్దరు నారాయణ విద్యార్థులు సోహం పెడ్నేకర్, కనిష్క జైన్‌లు ఎంపికయ్యారు. ఫైనల్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు. 2023 డిసెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు థాయ్‌లాండ్‌లో జరగనున్న 20వ ఐజెఎస్‌ఓ ఫైనల్స్‌లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించే జట్టులో 6 స్థానాలకు 2 స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా నారాయణ స్కూల్స్‌కి చెందిన విద్యార్థులు అర్హత సాధించి తమదైన ముద్ర వేశారు. ఐజెఎస్‌ఓ అనేది సైన్స్ పట్ల మక్కువతో పాటు 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న విద్యార్థుల కోసం ఒక అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే పోటీ. ఐజెఎస్‌ఓ ప్రధాన లక్ష్యం యువ విద్యార్థులలో శాస్త్రీయ జ్ఞానం, అవగాహనను ప్రోత్సహించటం, సైన్స్ పట్ల వారి ఆసక్తని పెంపొందించటం. ఈ ప్లాట్‌ఫామ్ వివిధ దేశాల నుంచి ప్రతిభావంతులైన యువకులను సవాలు చేసే శాస్త్రీయ పరీక్షల్లో పోటీ పడేలా చేస్తుంది.

పోటీలో పాల్గొనేవారు వారి సైద్ధాంతిక పరిజ్ఞానం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, శాస్త్రీయ భావనలపై ఆచరనాత్మక అవగాహనపై పరీక్షించబడతారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ, పి. శరణి నారాయణ మీడియాతో మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా నారాయణ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. సబ్జెక్టు బేసిక్స్‌పై స్ట్రాంగ్ ఫౌండేషన్‌తో పాటు ఫండమెంటల్స్‌లో కూడా సమగ్ర అవగాహన కలిగి ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్కూల్ విద్యకు ఆధునిక విద్యావిధానాలు జోడించి విద్యనందిస్తున్నామన్నారు. నేటి పోటీ ప్రపంచం విసిరే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ నిరంతరం విజేతగా నిలిచేలా ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థుల్లో నింపుతున్నామన్నారు. ఘన విజయం సాధించిన విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.పునీత్ ప్రత్యేకంగా అభినందించారు.

### ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో పిజిక్స్ ఒలింపియాడ్‌లో అపూర్వ ప్రతిభ చూపిన నారాయణ విద్యార్థులు



నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్, భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ జూనియర్ విభాగంలో అద్భుత ప్రతిభతో నారాయణ విద్యార్థులు అకట్టుకున్నారు. 2023 సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు గ్రీస్‌లో జరగనున్న ఐఓఏఏ జూనియర్ విభాగంలో భారత దేశానికి ప్రాతనిధ్యం వహించే జట్టులో 3 స్థానాల్లో 2 స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన విజయాన్ని సాధించారు. ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో భారత దేశం తరఫున ప్రాతినిధ్యం వహించడానికి ముగ్గురు విద్యార్థుల్ని కౌన్సిల్ ఎంపిక చేసింది.

ఇది ఇండియన్ నేషనల్ ఆస్ట్రానమీ(జూనియర్) ఒలింపియాడ్(ఐఎన్ఏఓ జూనియర్) ఆధ్వర్యంలో కార్యక్రమం ద్వారా నిర్వహించబడినది. కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా పదో తరగతి విద్యార్థి నారాయణ సిద్దార్థ్ గోపాల్ ఓరియంటేషన్-కమ్-సెలక్షన్ క్యాంప్(ఓసిఎస్‌సి)లో థియరీ, ప్రాక్టికల్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న మరో నారాయణుడు సాత్విక్ పట్నాయక్, అతనితో ఎంపికైన జట్టులో సభ్యునిగా చేరాడు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు సింధూర, పి.శరాణిమ మాట్లాడుతూ ఈ గర్వించదగ్గ క్షణాన్ని పంచుకుంటూ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. అవిశ్రాంతగా మద్దతు ఇచ్చిన అధ్యాపకులు, మార్గదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులపై సర్కారు కక్ష పూరితచర్యలు

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఒక వైపు దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని, మరోవైపు రైతుల పట్ల కక్ష పూరిత చర్యలకు పాల్పడుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టుసాయికుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రకు వెళ్లి కిసాన్ సర్కార్ అని ప్రగల్బాలు పలకడం కాదు, రాష్ట్రంలో బాధ పడుతున్న రైతుల కన్నీళ్లు తుడవాలి. రూ.2లక్షల తీసుకున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదా? రూ.3లక్షల కమిషన్ తీసుకుని దళిత బంధు ఇవ్వలేదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ నెంబర్ వన్ అంటున్నావు, నేను చేప్తున్న ఆరోపణలపై స్పెషల్ సిట్ వేయాలని డిమాండ్ చేయాలన్నారు. దళిత బంధులో కమిషన్ తీసుకోవటం లేదని నిరూపిస్తే, నేను రాజకీయ సన్యాసం తీసుకోవటానికి కూడా రెడీ అన్నారు. నూతన సచివాలయం వద్దకు సాధారణ ప్రజలకు కాదు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా ఆంక్షలు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రజలకు అడుగడుగునా అన్యాయం జరుగుతుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణలో అధికారంలోకి వస్తాయని అనుకుంటున్నాయి, అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ కాదు అన్నారు. సూర్యాపేటలో పెద్ద ఎత్తున బిసి గర్జన సభ పెట్టాలని అని యోచిస్తున్నామన్నారు.



మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు

## ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతే ఓట్లు అడుగుతా


### : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**క్రోసూరు, జూన్ 6 ప్రభాతవార్త :** పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతే తాను ఓట్లు అడుగుతానని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలంలోని ఊటుకూరు గ్రామ సర్పంచ్‌గా జెర్రిపోతు బుచ్చయ్య ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలో ఇచ్చిన హామీలు 90 శాతానికి పైగా నెరవేర్చానని చెప్పారు. ఊటుకూరులో సుమారు 360 మందికి ఇళ్ళ స్థలాలు ఇచ్చామని, ఇళ్ళు లేని పేదవారందరికీ ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెప్పారు. ముస్లిం షాదీఖానా నిర్మాణం కూడా త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్లు, కమ్యూనిటీ హాల్ కూడా త్వరలోనే నిర్మిస్తామన్నారు. ఈ నెల 12న సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గంలో పర్యటించనున్నారని తెలిపారు. అమరావతి - బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డుకు శంఖుస్థాపన చేస్తారన్నారు. దాంతో ఊటుకూరు గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తద్వారా ప్రతిపక్షాలకు వణుకు పుట్టించాలన్నారు. గత ఎన్నికల్లో తనకు మెజార్టీ ఇచ్చిన ఊటుకూరు అంటూ తనకు ప్రత్యేక అభిమానమని గ్రామాభివృద్ధికి సర్పంచ్ జెర్రిపోతు బుచ్చయ్యకు అందరూ సహకరించాలని కోరారు. గ్రామాభివృద్ధికి అందరూ చేతులు కలిపి పని చేయాలని సూచించారు.



## కన్నాను మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు నాయకులు

**పెదకూరపాడు, జూన్ 6 ప్రభాతవార్త :** మాజీమంత్రి, సత్తెనపల్లి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణను మంగళవారం పలువురు నాయకులు కలిశారు. పెదకూరపాడు మాజీ వైకాపా నాయకులు కంచేటి సాయిబాబా, డాక్టర్ డి.నాగేంద్ర, కూరపాడు బుజ్జి ఆయనను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనకు వారు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మజ్జిగ పంపిణీ

**సత్తెనపల్లి, జూన్ 6 ప్రభాతవార్త :** ఆర్యవైశ్య యువజన సంఘం కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మార్కెట్‌యార్డు చైర్మన్ పి.బాబూరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెరుమాళ్ళ సుధాకర్ సహకారంతో కార్యక్రమం జరిగింది. వేసవికాలం బాటసారులకు మజ్జిగ పంపిణీ సంతోషమని బాబూరావు తెలిపారు. 45 రోజుల నుండి ఎండ తీవ్రత అధికంగా ఉందని, దాహం తీర్చడం సంతోషమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొల్లిపర కుమార్, కాశీవిశ్వనాథం, రాఘవ, హరి, మాచర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోడ పత్రికల ఆవిష్కరణ

**రాజుపాలెం, జూన్ 6 ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అతిసార నియంత్రణ పక్షోత్సవాల గోడ పత్రికలను మంగళవారం డాక్టర్ రవితేజ నాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు తరచూ విరోచనాలు అయితే వాటిని ఏ విధంగా నియంత్రించాలో తెలియజేశారు. పిల్లలు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిలో ఓఆర్ఎస్ టాబ్లెట్ ద్రావణాన్ని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు జీవన్‌రావు, ఉదయలక్ష్మి, ఉషారాణి, దేవనాయక్, ప్రియదర్శిని, హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, రాజ్యలక్ష్మి, ప్రమీల, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

**పెదకూరపాడు, జూన్ 6 ప్రభాతవార్త :** హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఎస్.ఐ. సత్యనారాయణ సూచించారు. మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. రైల్వేస్టేషన్ సమీపంలో వాహన తనిఖీ జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఐ. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రమాద సమయంలో హెల్మెట్ ఉంటే తలకు గాయమయ్యే అవకాశం ఉండదని ప్రాణాలను కాపాడుకోవచ్చున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ లేని 10 మంది వాహనదారులపై కేసులు నమోదు చేశామని, ఆన్‌లైన్‌లో పేమెంట్ చేసుకోవాలని ఎస్.ఐ తెలిపారు. కార్యక్రమంలో రైటర్ రోశయ్య, పి.సి.కరిముల్లా పాల్గొన్నారు.



# సామ్రాజ్యవాదులకు తలొగ్గుతున్న నయా ఫాసిస్టు ప్రధాని మోడీ

- ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకుడు ప్రొ. ప్రభాత్‌పట్నాయక్



ప్రసంగిస్తున్న ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకుడు ప్రొ. ప్రభాత్ పట్నాయక్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 6, ప్రభాతవార్త:** అంతర్జాతీయ సామ్రాజ్యవాదులకు తలొగ్గుతున్న నయా ఫాసిస్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ అన్నారు. వ్యవసాయాన్ని సరుకుగా మార్చడమే లక్ష్యంగా సామ్రాజ్యవాదులు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ అందుకు అనుగుణంగా మూడు వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అరిబండి ఫౌండేషన్, తెలంగాణ రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మారుతున్న సంబంధాలు, వాతావరణం, వ్యవసాయ జాతీయ విధానం-వానాకాలం పంటల సాగుపై రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అరిబండి లక్ష్మినారాయణ స్మారకోపన్యాసంలో ప్రభాత్ పట్నాయక్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదులు వ్యవసాయ రంగంలోకి చొచ్చుకొస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుపండిస్తున్న పంటల్లో వాణిజ్యం లేదని, మొఘల్ సామ్రాజ్యంలోనూ ఆ పరిస్థితులు లేవని అన్నారు. పెట్టుబడిదారల మార్కెట్‌కు వ్యవసాయ ఉత్పత్తులను సరుకుగా మార్చేందుకు పెట్టుబడిదారులు అన్నిరకాలుగా ప్రయత్నాలు చేసిందని, అందుకు రైతుల భూములను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలనేది వారి కుట్రగా ఉందన్నారు.

సాగు విస్తీర్ణంతో పాటు ఉత్పాదకత పెరిగింది కానీ, పెట్టుబడిదారి విధానానికి అనుకూలంగా మారలేదని, అందుకనే వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యారని అన్నారు. దేశ ప్రజల అవసరాలు తీర్చుకుంటూనే విదేశాలకు వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేసేస్థాయికి చేరుకున్నాయని అన్నారు. ఈ క్రమంలో నయా ఉదారవాద విధానాలు అమల్లోకి వచ్చాయని అన్నారు. భిన్నమైన పద్ధతులతో పేద దేశాలను దోచుకునేందుకు సామ్రాజ్యవాదులు ఉదారవదా విధానాలను ప్రారంభించారని విమర్శించారు. వేతనాలు కత్తిరించడం, వడ్డీరేట్లు పెంచడం, సబ్సిడీలు తగ్గించడం, అంతర్జాతీయ మారకం రేటులో మార్పులు చేయడం వంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. అఃలభారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణణ్ మాట్లాడుతూ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తాయని, వ్యవసాయ ఉత్పత్తులకు 50శాతం కలిపి మద్దతు ధర నిర్ణయిస్తామంటూ మోడీ హామీ ఇచ్చారని అన్నారు. వ్యవసాయరంగం సంక్షోభ ఫలితంగా దేశంలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యవసాయం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్తే వారిచే పెత్తనం అవుతుందన్నారు. వ్యవసాయ రంగ నిపుణులు డాక్టర్ అల్దఫ్ జానయ్య మాట్లాడుతూ ఆహారభద్రత కల్పించడానికి గత ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి, రైతు సంఘం నేతలు బొంతల చంద్రారెడ్డి, పి.జంగారెడ్డి, అరబండి ఫౌండేషన్ డాక్టర్ అరిబండి మనోహర్, డాక్టర్ అరిబండి అనీల్‌కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ రాజిరెడ్డి, ఎఐకెఎస్ జాతతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి.సాగర్, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, ప్రొఫెసర్ జలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఆ నలుగురే కీలకం!




**లండన్:** ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ మరో 24 గంటల్లో ప్రారంభం కానుంది. ఓవల్‌మైదానంలో ఈబ్లాక్‌బస్టర్‌మ్యాచ్‌కు తెరలేస్తోంది. మేటిజట్లు అయిన ఆస్ట్రేలియా, భారత్ అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధం అవుతున్నాయి. పదేళ్లుగా ఐసిసి టైటిల్‌కోసం నిరీక్షిస్తున్న టీమిండియాకు ఇదొక మంచి ఛాన్స్. ఈమెగా ఫైనల్‌లో ఆసీస్‌ను ఓడించడం భారత్‌కు అంత సులువేమీ కాదని క్రికెట్ పండితుల అంచనా. భీకరమైన పేస్‌దళం, అనుకూలించే స్థితులు, ఇవే ఆసీస్‌ను ఫేవరేట్‌గా నిలబెడుతున్నాయి. అందువల్లనే రోహిత్‌కు ఈమ్యాచ్ కఠిన పరీక్షే. ఈమ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించాలంటే నలుగురు ఆటగాళ్ల సత్తాచాటాలి. ఈ నలుగురు చెలరేగితే టీమిండియా విజయం సులువే అవుతుంది. వారిలో మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లి చెలరేగితే ఆసీస్‌కు కష్టాలే. భారత్‌జట్టు బ్యాటింగ్‌కు కోహ్లి బ్యాక్‌బోన్. ఆతడు సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. ఐపిఎల్‌లో రెండుసెంచరీలుచేసాడు. ఆస్ట్రేలియాతోజరిగిన బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలోను విరాట్‌ప్రదర్శన మెరుగుపడింది. నాలుగు మ్యాచ్‌ల్లో 297 పరుగులుచేసాడు. ఆసీస్‌పై కోహ్లికి మంచి రికార్డు ఉంది. ఇంగ్లండ్ గడ్డపై ఆడిన అనుభవం కూడా ఉంది. ఈ మ్యాచ్‌లోకోహ్లి మూడంకెల స్కోరు అందుకుంటే టీమిండియా విజేత అవుతుంది. ఇక కెప్టెన్ రోహిత్‌శర్మ మరింతగా రాణించాలి. కొత్తబంతిని ఎదుర్కొనకే రోహిత్‌క్రీజులో నిలిచి శుభారంభం ఇస్తే ఇతర బ్యాటర్లకు సులువవుతుంది. ఐపిఎల్‌లో రాణింపులేని రోహిత్ గవాస్కర్‌ట్రోఫీలో 242 పరుగులుచేసాడు. ఓవల్‌మైదానంలో ఆతడికి ఒక సెంచరీకూడా ఉంది. అదేజోరు కొనసాగించాలి. ఇక టీమిండియా ప్రధానపేసర్ మహ్మద్‌షమీ సత్తాచూపించాలి. ఓవల్‌పిచ్ పేస్‌కు అనుకూలంగా ఉంటుంది. షమీ చెలరేగితే ఆసీస్‌కు కష్టాలు తప్పవు. ఇంగ్లండ్‌లో షమీకి మంచి రికార్డు ఉంది. 13 మ్యాచ్లల్లో ఆతడు 38 వికెట్లుతీసాడు. ఇక రవీంద్రజడేజా రాణించడంపై టీమిండియా ఛాన్స్‌లు ఆధారపడి ఉన్నాయి. ఐపిఎల్‌లో సంచలనప్రదర్శనతో చెన్నై ఛాంపియన్‌గా నిలవడంలో కీలకపాత్రపోషించిన జడేజా అదేజోరు డబ్ల్యుటిసి ఫైనల్‌లో కొనసాగించాలి. లోయరార్డర్ బ్యాట్‌తో, ఇటు బౌలింగ్‌లోనూ సత్తాచాటాలి. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో జడేజా 22 వికెట్లతో సత్తాచూపించాడు.



## ఫైనల్‌కోసం కెప్టెన్ల ఫొటోషూట్


**లండన్:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిఫ్ ఫైనల్‌కు అంతా సిద్ధం అయింది. బుధవారం ఓవల్ వేదికగా టీమిండియా ఆస్ట్రేలియాలు ఫైనల్ ఆడుతున్నాయి. ఇరుజట్లకు చెందిన కెప్టెన్లు ఫోటో సెషన్‌లో పాల్గొన్న ఫోటోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. కెప్టెన్స్ ఫోటో ఈవెంట్‌లో పాల్గొన్న టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ ప్యాట్‌కమిన్స్‌లు తమతమ అభిప్రాయాలు వెల్లడించారు. ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ సూచించే గద (మేస్)తో ఆ ఇద్దరూ ఫోటోలు దిగారు. ఫైనల్ వరకూ చేరేందుకు ఎంతోశ్రమించామని ఇక మేస్‌ను అందుకోవడమే తమ లక్ష్యమని ఆసీస్‌కెప్టెన్ కమిన్స్ అన్నాడు. ఇక్కడకు రావడం సంతోషంగా ఉందని ఎన్నో విజయాలను దక్కించుకోవాల్సి వచ్చిందని, దేశీయంగానే కాకుండా విదేశీ టూర్లలోను సక్సెస్‌సాధించామని కమ్మిన్స్ అన్నాడు. గత కొన్నాళ్లనుంచి తమ బృందం అద్భుతప్రదర్శనతో ఉందని అన్నారు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ ఫైనల్‌పై మాట్లాడుతూ గడచిన కొన్నేళ్లనుంచి తమజట్టు నిలకడగా క్రికెట్ ఆడుతున్నట్లు చెప్పాడు. టోర్నమెంట్ చాలా టఫ్‌గా సాగిందని, రెండేళ్లనుంచి నిలకడగా ఆడటంవల్లనే ఈదశకు చేరుకున్నట్లు రోహిత్ అన్నాడు. అన్నిరంగాల్లో రాణించాలన్నారు. మూడుశాఖల్లోను బలంగా ఉన్నట్లు రోహిత్‌చెప్పాడు. ఫైనల్‌కోసం రోహిత్‌సేన కఠోరంగా శ్రమిస్తోంది. ఇరుజట్లకు ఓవల్ తటస్థ వేదిక అవుతోంది. రెండు జట్లకు సొంత అభిమానులు మద్దతులేదు. అయినా ఎక్కడ ఆడినా తమకు కొంత మద్దతుంటుందని రోమిత్ అన్నాడు. న్యూట్రల్ వేదికలపై ఆడటం తమకు అలవాటే అని అన్నాడు. ఆస్ట్రేలియా ఇప్పటివరకూ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గెలవలేదని ట్రోఫీ సొంతంచేసుకుంటామన్న నమ్మకం ఉందని కెప్టెన్ కమిన్స్ తెలిపాడు.

## ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌కు ఐసిసి నామినీలు



**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్ మండలి మేనెలకుగాను ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు నామినీల వివరాలను ప్రకటించింది. గడచిన నెలలో వన్డేల్లోప్రదర్శన ఆధారంగానామినీస్ ఎంపిక జరిగి నట్లు ఐసిసి వెల్లడించింది. పురుషులతోపాటు మహిళల క్రికెట్‌నుంచి చెరోముగ్గురిపేర్లను ఐసిసి ప్రకటించింది. పురుషుల విభాగంలో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్, బంగ్లాదేశ్ క్రికెటర్ నజ్ముల్ హోస్సేన్‌షాంటో, ఐర్లాండ్ ప్లేయర్ హ్యారీ టెక్టార్ రేసులో ఉన్నారు. మహిలల కేటగిరీనుంచి శ్రీలంక ప్లేయర్స్ చమారి ఆటపట్టు, హర్షిత మాధవి, థాయిలాండ్‌క్రికెటర్ థిపోట్చా పుత్తవాంగ్‌నామినీస్‌గా ఉన్నారు. స్వతంత్ర ఐసిసి అకాడమీతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఓట్లువేసి విజేతలనునిర్ణయిస్తారు. వచ్చేవారం విజేతలను ఐసిసి ప్రకటిస్తుంది. బాబర్ ఆజమ్ న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 3,4,5,వన్డేల్లో వరుసగా 54,107, 117 పరుగులుచేసాడు. నజ్ముల్ షాంటో ఐర్లాండక్షతో మూడు మ్యాచ్‌ల వన్డేల సిరీస్‌లో 44,117, 35 పరుగులుచొప్పున చేసాడు. హ్యారీ టెక్టార్ బంగ్లాదేశ్‌లోమూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 21,140, 45పరుగుల రికార్డుసాధించాడు.

## ఫ్రెంచ్‌ఓపెన్‌లో సెమీస్‌కు సబలెంక



**ప్యారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ 2023 టోర్నీలో బెలారస్ టెన్నిస్ స్టార్‌ప్రపంచ రెండో ర్యాంకర్ ఎరీనా సబలెంక జోరుతో ఉంది. అద్భుత ప్రదర్శనతో సబలెంక సెమీఫైనల్‌కు వెళ్లింది. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో రెండోసీడ్ సబలెంక 6:4, 6:4 తేడాతో ఉక్రెయిన్‌స్టార్ స్విటోలినాను ఓడించింది. మెరుగైన ఆటతీరుతో చెలరేగిన సబలెంక వరుస సెట్లలో విజయం సాధించి స్విటోలినాను మట్టికరిపించింది. సబలెంక పూర్తి ఆధిపత్యం చెలాయించడంతో స్విటోలినా కనీస పోటీ ఇవ్వలేకపోయింది. ముందురోజు అర్ధరాత్రి జరిగిన ప్రీక్వార్టర్స్‌లో రెండోసీడ్ ఎరీనా సబలెంక 7:6, 7:5, 6:4తో అమెరికా సీడెడ్‌క్రీడాకారిణిస్లోణ్ స్టీఫెన్స్‌ను ఓడించింది. అలాగే మహిళల సింగిల్స్ నాలుగో రౌండ్‌లో ఆమె 6:3, 6:1తో అమెరికాకు చెందిన పెరాను చిత్తుచేసింది. ఆరోసీడ్ కోకోగాఫ్ అమెరికా క్రీడాకారిణి కూడా క్వార్టర్స్‌లో చోటుసాధించింది. నాలుగో రౌండ్‌లో ఆమె 7:5, 6:2తో ష్మిడ్లోవా(స్లోవేకియా)పై విజయంసాధించింది. పురుషుల సింగిల్స్‌లో నాలుగోసీడ్ నార్వేకు చెందిన రూడ్ క్వార్టర్స్‌లోకి వచ్చాడు. నాలుగో రౌండ్‌లో ఆతడు 7:6,7:3, 7:5, 7:5తో చిలీకి చెందిన జారీని ఓడించాడు. మ్యాచ్‌లో పది ఏస్‌లు సంధించిన రూడ్ 30 విన్నర్లుకొట్టాడు. జారీ గట్టిపోటీ ఇచ్చినా 678 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. ఆరోసీడ్ డెన్మార్క్ ఆటగాడు సీడ్‌రూన్‌కూడా తది ఎనిమిదిలో చోటు దక్కించుకున్నాడు. హోరాహోరీ మ్యాచ్‌లో ఆతడు 7:6, 7:3, 3:6, 6:4, 7:6, 10:6తో అర్జెంటీనాకు చెందిన సెరుండోలోను ఓడించాడు. మరోప్రీక్వార్టర్స్‌లో ఐదో సీడ్ గ్రీస్ కు చెందిన సీడ్ సిట్సిపాస్ 7:5, 6:3, 6:0తో ఆస్ట్రియాకు చెందిన ఆఫ్నర్‌ను మట్టికరిపించాడు.

## రోహిత్‌శర్మ కుడివేలికి గాయం

### అయినా మ్యాచ్‌కు వస్తాడని అంచనా

**లండన్:** డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్‌కు ముందే టీమిండియాకు షాక్ తగిలింది. టీమ్‌కెప్టెన్ రోహిత్‌శర్మ వేలికి గాయం అయింది. నెట్స్‌లో రోహిత్ బ్యాటింగ్‌ప్రాక్టీస్‌చేస్తుండగా ఆతని ఎడమచేతి బొటనవేలికి గాయమైనట్లు సమాచారం. బౌలర్‌వేసిన బంతి బలంగా తాకడంతో రోహిత్ నొప్పితో విలవిల్లాడినట్లు తెలుస్తోంది. రోహిత్ తన బొటనవేలికి టేపు చుట్టుకుంటున్న ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. గాయం వార్తలకు ఇవి బలంచేకూరుస్తున్నాయి. ఈ గాయంతో హిట్‌మ్యాన్ ప్రాక్టీస్‌నుంచి తప్పుకుని విశ్రాంతి తీసకున్నట్లు తెలుస్తోంది. చకీలకఫైనల్‌మ్యాచ్‌కు ముందు రోహిత్‌శర్మ గాయపడినట్లు వస్తున్న వార్తలపై అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే రోహిత్ గాయం అంత పెద్దదేమీ కాదని మ్యాచ్‌లో పాల్గొంటాడని సిబ్బంది చెప్పారు. బ్యాటర్‌గానే కాకుండా కెప్టెన్‌గా రోహిత్ అవసరం జట్టుకు ఎంతో ఉంది. ఈ ఫైనల్‌కు ఆతడుదూరం అయితే టీమ్ మొత్తం బలహీనంగా మారుతుందని అంచనా. అయితే తుది జట్టు ఎంపికపై బుధవారమే నిర్ణయం తీసుకుంటామని, ఆటగాళ్లందరినీ సిద్ధంగా ఉండాలని చెప్పామని కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. తన సారథ్యంలో టీమిండియాకు రెండుమూడు ఐసిసి ట్రోఫీలు అందించాలని ఉందని రోహిత్‌శర్మ తెలిపాడు. ఆదిశగానే తాను జట్టును నడిపించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పాడు.

## ఫుట్‌బాలర్ వినియస్‌పై జాతివివక్ష ప్రదర్శనలు

### ఏడుగురు నిరసనకారులకు భారీ జరిమానా



**రియోడిజెనీరో:** బ్రెజిల్‌స్టార్ రియల్‌మాడ్రిడ్ ఫుట్‌బాలర్ వినియస్ జూనియర్‌కు ఫ్యాన్స్‌నుంచి చేదు అనుభవం ఎదురైంది. స్పానిష్ లీగ్‌లోభాగంగా గతనెల 21న జరిగిన మ్యాచ్‌లో వినిషియస్‌కు వ్యతిరేకంగా కొందరు దిష్టిబొమ్మను దగ్ధంచేయడంతోపాటు గోబాక్‌టు యువర్ కంట్రీ అంటూ నినాదాలుచేసారు. ఈసంఘటనపై స్పెయిన్ యాంటి వయలెన్స్ కమిషన్ సీరియస్ అయింది. లైవ్‌మ్యాచ్‌సమయంలో ఒక సాకర్‌ప్లేయర్‌పై జాతివిక్ష వ్యాఖ్యలుచేయడంతోపాటు దిష్టిబొమ్మ దహనంచేసినందుకు 60,001 యూరోలు అంటే భారత కరెన్సీలో సుమారు ఐదు లక్షలజరిమానా, రెండేళ్ల నిషేధం విధించింది. నల్లజాతీయుడైన జూనియర్‌కు ఈ వివక్ష కొత్తేమీకాదు. ఐదేళ్లక్రితం బ్రెజిల్‌నుంచి స్పెయిన్‌కు వచ్చినప్పటినుంచి జాతివిక్షను ఎదుర్కొంటున్నాడు. జనవరిలో రియల్‌మాడ్రిడ్, అట్లెటికో మాడ్రిడ్‌మధ్య మ్యాచ్లఓనూ జూనియర్ వివక్షకు గురయ్యాడు. స్పానిష్ క్లబ్ వెలెన్సియా నినాదాలుచేసిన ముగ్గురు అభిమానులకు జరిమానా విధించారు. ఒకేడాదిస్టేడియంలోకి అడుగుపెట్టకుండా నిషేధించింది.

## లక్ష కోట్ల డాలర్లకు ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ


**న్యూఢిల్లీ, జూన్ 6:** భారత ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ ఆరు రెట్ల వృద్ధితో 2023 నాటికి ఒక లక్ష కోట్ల డాలర్లకు చేరుకుంటుందని గూగుల్, టెమాసెక్, బైన్ అండ్ కంపెనీ సంయుక్త నివేదిక మంగళవారం ప్రకటనలో తెలిపింది. ప్రధానంగా ఇ-కామర్స్ రంగం మద్దతుతో ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధిని సాధిస్తుందని నివేదిక అభిప్రాయపడింది. 2022 నాటికి దేశ ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ 155-175 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇంటర్నెట్ వృద్ధి హై-స్పీడ్ ఇంటర్నెట్ యాక్సెస్, పెరిగిన ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ కంటెంట్ వినియోగం ద్వారా వేగవంతం అయ్యేందుకు అవకాశం ఉందని నివేదిక అంచనా వేస్తున్నట్లు గూగుల్ ఇండియా కంట్రీ మేనేజర్, వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా అన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా చాలా వరకు కొనుగోళ్లు డిజిటల్‌గానే జరుగుతాయి. స్టార్టప్‌లు డిజిటల్ వినియోగాన్ని మరింత పెంచనున్నాయి. కరోనా మహమ్మారి తర్వాత చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, పెద్ద సంస్థలు పోటీ పడి మరీ డిజిటల్ టెక్నాలజీని వినియోగించడం ప్రారంభించాయని సంజయ్ గుప్తా తెలిపారు.



నివేదిక ప్రకారం 2022 నాటికి రిటైల్ ఇ-కామర్స్ వ్యాపారం రూ.5.37 లక్షల కోట్ల నుంచి 2030 నాటికి రూ.31.4 లక్షల కోట్లతో 5-6 రెట్లు పెరగనుంది. బి2బి ఇ-కామర్స్ 14 రెట్ల వృద్ధితో రూ.8.8 లక్షల కోట్లకు, సాఫ్ట్‌వేర్ సేవల విభాగం 5-6 రెట్లు పెరిగి రూ.5.37 లక్షల కోట్లకు చేరుకుంటాయని పేర్కొంది.

## న్యూయార్క్ కోర్టుకు స్టార్టప్ బైజూస్

**వాషింగ్టన్, జూన్ 6:** దేశంలోనే అతిపెద్ద ఎడ్‌టెక్ స్టార్టప్ బైజూస్ చట్టపరమైన చిక్కుల్లో చిక్కుకుంది. 1.2 బిలియన్ డాలర్ల టర్మ్ లోన్ బి విషయంలో అమెరికాలోని న్యూయార్క్ కోర్టును ఆశ్రయించింది. రేకిస్తూ బైజూస్ తాజా చర్యలకు ఉపక్రమించినట్లు బైజూస్ వెల్లడించింది. రుణదాతలు చట్ట విరుద్ధంగా తమ ఖాతాను వేగవంతం చేసినట్లు స్టార్టప్ ఆరోపిస్తోంది. ఈ చర్యల ద్వారా బైజూస్ యాజమాన్యంలోని బైజూస్ ఆల్ఫాను స్వాధీనపరచుకుని తమ సొంత వ్యక్తులను నియమించుకోవాలని కుట్ర చేసినట్లు బైజూస్ పేర్కొంది. ఈ క్రమంలో డెలావేర్‌లో బైజూస్‌కి వ్యతిరేకంగా టిఎల్‌బి రుణదాతలు వ్యాజ్యాన్ని ప్రారంభించారు. అయితే డెలావేర్ ప్రొసీడింగ్స్‌లో రుణదాతలు విజయవంతం కాలేకపోయారు. బైజూస్ ఒప్పంద హక్కులను హరించడానికి ప్రయత్నించారు. టిఎల్‌బి రుణదాతలతో పాటు రెడ్‌వుడ్‌పై బైజూస్ తన మనోవేదనలను కలిగి ఉంది. టిఎల్‌బిలో తన వాటాను స్థిరంగా పెంచుకుంటూ వచ్చిన రెడ్‌వుడ్ పరిస్థితి నుంచి లాభం పొందాలనే లక్ష్యంతో ఉందని స్టార్టప్ చెబుతోంది. రెడ్‌వుడ్ ఎంటిటిలను అనర్హులుగా ప్రకటిస్తూ నోటీసు జారీ చేసినట్లు బైజూస్ పేర్కొంది. ఇది టిఎల్‌బి కింద వారికి ఇష్టమైన హక్కులను వినియోగించడాన్ని పరిమితం చేస్తుంది. ఇదే క్రమంలో బైజూస్ తన టర్మ్ లోన్ బికి వడ్డీ మొత్తంతో సహా తదుపరి చెల్లింపులను నిలిపివేసింది. కొనసాగుతున్న చట్టపరమైన చర్యలు రెడ్‌వుడ్ నేతృత్వంలోని రుణదాతలు ఉపయోగించిన దోపిడీ వ్యూహాలను వ్యతిరేకిస్తూ... రుణం వివాదాస్పదంగా మారిందని పేర్కొంది.




## ఆర్‌బిఐ ద్రవ్యపరపతి సమీక్ష షురూ

**న్యూఢిల్లీ, జూన్ 6:** రిజర్వ్ బ్యాంకు ప్రతి రెండు నెలలకు ఒకసారి ద్రవ్యపరపతి సమావేశాన్ని నిర్వహిస్తుంది. ఈ క్రమంలో జూన్ 6 నుంచి మూడు రోజుల పాటు సమావేశం జరుగుతోంది. అయితే రేట్లపై కీలక ప్రకటన మాత్రం చివరి రోజున ఉంటుంది. నిపుణుల అంచనా ప్రకారం రేట్లపై రిజర్వ్ బ్యాంకు ఈ సారి యథాతథ స్థితిని కొనసాగించవచ్చని తెలుస్తోంది. ఇలాంటి నిర్ణయం ద్వారా ఆర్‌బిఐ ద్రవ్యోల్బణంపై ప్రధానంగా దృష్టి కొనసాగుతున్నట్లు చెప్పుకోవచ్చు. రేట్ల తగ్గింపుకు మరింత కాలం ప్రజలు వేచి ఉండాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఒకవేళ రిజర్వ్ బ్యాంకు తన ఎంపిసి సమావేశంలో వడ్డీరేట్లను పెంచకుండా ఇప్పుడు ఉన్న స్థితిని కొనసాగిస్తే హోమ్ లోన్స్, కార్ లోన్స్, పర్సనల్ లోన్స్ వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చని తెలుస్తోంది. ఇప్పటికే పెరిగిన ఇఎంఐల భారంతో సతమతమవుతున్న అనేక మంది రుణగ్రహీతలకు ఇది కచ్చితంగా పెద్ద ఉపశమనాన్ని అందించే అంశంగా చెప్పుకోవచ్చు. దేశ జిడిపి గణాంకాలు, జిఎస్‌టి వసూళ్లు, తయారీ రంగం పుంజుకోవడం, ద్రవ్యోల్బణం తరుగుదల వంటి కీలక అంశాలను రిజర్వ్‌బ్యాంకు సభ్యులు మంగళవారం నుంచి ప్రారంభయ్యే సమావేశాల్లో ఎంత మేరకు పరిగణనలోకి తీసుకుంటారనే దానిపై మార్కెట్లుఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.



## డిజిసిఎ అనుమతి కోరిన గోఫస్ట్ ఎయిర్‌వేస్

**న్యూఢిల్లీ, జూన్ 6:** ఆర్థిక ఇబ్బందులతో సేవలను అకస్మాత్తుగా నిలిపివేసిన గోఫస్ట్ తన కార్యకలాపాలను తిరిగి ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఇప్పటికే కంపెనీకి ఎన్‌సిఎల్‌టిలో సానుకూలంగా తీర్పు వచ్చింది. రానున్న ఐదు నెలల పాటు అంటే నవంబరు వరకు కార్యకలాపాలను పునరుద్ధరించడానికి వాడియా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్‌లైన్ గో ఫస్ట్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌కు వెల్లడించింది. 22 విమానాలతో సేవలను పునఃప్రారంభించేందుకు తమను అనుమతించాలని కోరింది. మిలిటరీ చార్టర్ విమానాలు, వాణిజ్య విమానాలతో కార్యకలాపాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం కంపెనీ వద్ద 340 మంది పైలట్లు, 680 మంది క్యాబిన్ సిబ్బంది, 530 మంది ఇంజినీర్లు ఉన్నట్లు డిజిసిఎకి తెలిపింది. కంపెనీ రోజువారీ కార్యకలాపాలను నిర్వహించడానికి రూ.12 కోట్లు అవసరమని, ఏప్రిల్ చివరి వారంలో ఎయిర్‌లైన్‌లో రూ.250 కోట్లు పెట్టుబడి పెట్టామని ఎయిర్‌లైన్ తన వ్యాపార ప్రణాళికలో పేర్కొంది. గత నెలలో దివాలా కోసం దాఖలు చేసిన సంస్థ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించేందుకు రూ.200 కోట్లు అవసరమని పేర్కొంది. కేంద్రం అందించే ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ కింద రూ.400 కోట్ల నిధులు, అన్‌డ్రాడ్ క్రెడిట్‌కు యాక్సెస్ ఉందని గో ఫస్ట్ తెలిపింది. గోఫస్ట్ కూడా 200 కోట్ల రూపాయలు మధ్యంతర నిధులను ఏర్పాటు చేసేందుకు రుణదాతలతో చర్చలు జరుపుతోంది. తాజాగా సమీకరిస్తున్న నిధులను కంపెనీ ఏప్రిల్, మే నెల జీతాల చెల్లింపులకు, వెండార్ పేమెంట్స్ చేసేందుకు ఉపయోగించాలని చూస్తోంది. ఫ్లయింగ్ కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత స్థిరమైన నగదు ప్రవాహం ఉంటుందని సీనియర్ గోఫస్ట్ ఎగ్జిక్యూటివ్ వెల్లడించింది.




# వాణిజ్యం


## ఆదిత్య బిర్లా నుంచి 'నవల జ్యుయెల్స్'!

**న్యూఢిల్లీ, జూన్ 6:** ఇండియాలో బంగారం అంటే ఇష్టం లేనివారు ఉండరు. అందుకే గోల్డ్ వ్యాపారంలోకి చిన్న వ్యాపారుల నుంచి పెద్ద వ్యాపార దిగ్గజాల వరకు అనేక సంస్థలు అడుగు పెట్టాయి. ఈ క్రమంలో తాజాగా ఆదిత్య బిర్లా గ్రూప్ కూడా బ్రాండెడ్ జ్యుయెల్లరీ రిటైల్ వ్యాపారంలోకి ప్రవేశిస్తోంది. ఇందుకోసం బిర్లాలు దాదాపు రూ.5వేల కోట్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ఇందుకోసం ప్రత్యేక రిటైల్ స్టోర్లను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఇప్పటికే టాటాలు, అంబానీలు పసిడి వ్యాపారంలోకి ప్రవేశించిన సంగతి విదితమే. ఇందుకోసం కంపెనీ 'నవల జ్యుయెల్స్' పేరుతో కొత్త వ్యాపారాన్ని ప్రారంభిస్తోంది. ప్రత్యేకమైన డిజైన్-లీడ్, బెస్పోక్, అధిక-నాణ్యత ఆభరణాలు, బలమైన ప్రాంతీయ టచ్ ద్వారా కస్టమర్ అనుభవాన్ని మార్చడమే ఈ వెంచర్ లక్ష్యమని కంపెనీ స్పష్టం చేసింది. తాము చేస్తున్న ఈ ప్రయత్నం వ్యూహాత్మక పోర్ట్‌ఫోలియో ఎంపికలో భాగమని ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా వెల్లడించారు. ఇది కొత్త గ్రోత్ ఇంజిన్‌లలోకి ప్రవేశించడానికి, తమ ఉనికిని విస్తరించడానికి దోహద పడుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ వ్యాపార విభాగంలో టాటా గ్రూప్ తనిష్క్, అంబానీలు రిలయన్స్ జ్యుయెల్లర్స్ పేరుతో తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. భారతదేశంలో ఆభరణాల మార్కెట్ 2025నాటికి సుమారు 90 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. అలాగే రత్నాలు, ఆభరణాల మార్కెట్‌దేశ జిడిపికి దాదాపు 7శాతం కాంట్రిబ్యూచ్‌చేస్తోంది. ప్రస్తుతం బిర్లా గ్రూప్ లోహాల నుంచి ఫ్యాషన్ రిటైల్ వరకు అనేక రంగాల్లో వ్యాపారాలను నిర్వహిస్తోంది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం స్తబ్దుగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు ఇంట్రాడేలో భారీనష్టాలతో కనిష్టాలను నమోదు చేశాయి. చివరి అరగంటలో కొనుగోళ్ల అండ లభించినప్పటికీ, బలమైన లాభాలను మాత్రం నమోదుచేయలేకపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 5.41 పాయింట్ల పెరిగి 62,792.88 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 5.15 పాయింట్ల లాభపడి 18,599.00పాయింట్ల వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రాఅండ్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టిసిఎస్, భారతీఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇకియో లైటింగ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. ఇష్యూలో ఉన్న షేర్లన్నీ తొలిరోజే పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యాయి. మధ్యాహ్నం 3గంటల సమయానికి రిటైల్ పోర్షన్‌లో 1.2రెట్లస్పందన లభించింది. శ్యామ్ మెటాలిక్స్ మేనెల విక్రయాలు 45 శాతం పుంజుకున్నాయి. దీంతో కంపెనీ షేరు ధర 5.89 శాతం పెరిగింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14